



జ్ఞాన యోగం


విచారణ

మహర్షి దేవేంద్రనాథ్ ఠాగోర్ గారి ధర్మోపదేశములు








సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

The Theistic Mission Series. No. 2

"Brahma Krupahi Kevalam"

Maharshi Devendranath Tagore's

SERMONS.

IN TELUGU

BY

SANKARA VENKATA RAMAYYA.

Author of "The Essays & Tracts"
"Our Present Situation" &
representative of "Desabhimani"
a Telugu daily of Guntur.

BEZWADA.

DURGA PRESS,
BEZWADA.

1909.

 Price 0-8-0



Printed by K. Veeramalliah Pantulu,
Manager.

శ్రీ

మహర్షి దేవేంద్రనాథఠాకురుగారి

ధర్మోపదేశములు.

—— :o: ——

"సమస్తమునకంటెను తెలిసికొనను పూజింపను అర్హమైన యీశాశ్వతపురుషుని తెలిసికొనుము. మరణము నిన్ను బాధింపకుండు నట్లు ఆయనను శరణుజొచ్చుము"

ఈ ప్రపంచములో సమస్త ఆపదలలోను మరణము మిక్కిలి భీకరమైనది. మరణముయొక్క భయంకరరూపము యెదుట యెప్పుడు ప్రత్యక్షముగానున్నది. లోకము మరణముయొక్క ప్రతిబింబమాత్రమే యైయున్నది. ఇచ్చటపుట్టునదంతయు మరణమునకు లోబడినది. పెరుగునదంతయు క్షీణించునది. అనిశ్చయమైనట్టియు క్షణభంగురమైనట్టియు యీప్రపంచవాఘటనములును, జీవితముయొక్క యెప్పుడును మారుచున్న స్థితులును, మరణమునుమాత్రమే మనకు జ్ఞాపకముచేయును మరణముయొక్క యీభయమునుండియు బాధనుండియు మనమెట్లుతప్పింపబడుదుము? మరణముయొక్క ఆకారము ప్రతిచోటను చూడబడును. అయితే మరణభయమునుండి శాశ్వతత్వమే తానుగాగల పర

యుదేషఆకాశ ఆనందోనస్యాత్" ఆనందస్వరూపుడైన పరమేశ్వరుడు మనబాహ్యాంతరములయందు లేకున్న యెవడు చలించియుండును, యెవడుజీవించియుండును ఆయనయందరికినిసంతోషమునుకలిగించును మనజన్మముయొక్క మొదటిక్షణమునుండియు యెవనియొక్క ప్రేమవలన పెంచబడితిమో, శాశ్వతకాలము యెవనియొక్క రక్షణమున జీవించుటకు ఆశించుచుంటిమో, అట్టిపరమేశ్వరుని మనము విడుతుమా? మనల నాయన యేమరి యుండలేడు; మనమాయనను మరచిపోకుండ నుండవలదా! మనవలన ఆయనయెప్పటికిని విడచిపెట్టబడకుండుగాక విరామములేక ధర్మమును, భాగ్యమును, సౌఖ్యమును కలిగించెడి ఆయనను మనము విడుతుమా? అది మనుష్యునకు అర్హమైనపనియా? మరియుయేల మనమాయనను విడువవలయును? అది మనకు మేలుచేయునా? ఆయనరక్షణములేక మనము జీవింపగలుగుటకు, యీజన్మములో మనము బాధపడననవసరములేదా, యీలోకములో మనకే యుపాయమును యేకష్టమునులేదా, మనశరీరము వ్యాధిబాధితముకాదా. మన మానసము నిస్పృహత జెందలేదా? భయమునుండి మనల తొలగించెడి పాదముల శరణమును చొరకుండుటకు యిక్కడ భీతియేమియులేదా? నిరాధారుల రక్షకుని శరణముచొరకుండుటకు యిచ్చట పాపమును దుఃఖము లేవా? మనమానసములు బాధవలన కలవరపడునపుడు మనల నెవరు శాంతిపరుతురు? అనేక భయకారణములతోకూడిన యీలోకములో మనము భీతినొందినపుడు యెవరు మనకు ధైర్యము కలిగింతురు? ఆయననుండి మనల వేరుపరచునది ఐహికగర్వముమాత్రమే అయియున్నది.

ఆయనను మనము విడుచుటవలన మంచికలుగునా? ఆయనలేక

మన సత్కార్యములు స్వార్థపరత్వముయొక్క కనులై యుండును మ
రియు మనసౌఖ్యములు కృతఘ్నతను కనుపరచును ఈ ధర్మోపదేశము
ను ఆలకించుటకు వచ్చినవారు దానిని వినిమాత్రము వెళ్ళినచో యిచ్చ
టికి వ్యర్థముగా వచ్చియుందురు. గృహమునకు తిరిగి వెళ్ళినమీదట
వారు భగవంతుని మరచినచో యిది వారికి యేమి ప్రయోజనము? ఇ
క్కడకు వచ్చుటవలన వారిహృదయములు పున్నఃస్థితిని పొందకుండిన
పరమేశ్వరునియందుగల వారిప్రీతి ప్రకాశించకుండిన మరియు ఐహిక
విషయములయందుప్రవర్తించుచున్నప్పుడునారాయణుని జ్ఞాపకముంచు
కొనకుండిన వారిక్కడకు వచ్చుటవలన ప్రయోజనమేమి? కలసి భగవ
త్కీర్తనలను పాడుటకును ధర్మోపదేశముల వినుటకునుమాత్రమే వా
రిక్కడకువచ్చినారా? భగవంతునితో యెక్కువ దృఢమైన సంబంధము
ను యేర్పరచుకొనుటకు వారిక్కడకు వచ్చియుండలేదా? సౌభాగ్యస్థితి
యందు ఆయన కరుణను జ్ఞాపకముంచుకొనకుండిన ఆహారపానీయము
లవలన పోషింపబడునప్పుడు దాని దాతను గుర్తింపకుండిన వారేమి
చేసిరి? పరిశుద్ధతయొక్క తరగని ఆశయమును విడచి నీవెచ్చటపరిశుద్ధ
త పొందగలవు? నీతికి పూర్ణాశ్రయుడైన ఆయనను విడిచి నీయంతట
నీవెట్లు నీతిమంతుడవుగా నటింపగలవు. సమస్త సుగుణములకును అర్హు
డైన ఆయనను విడిచి నీవెట్లు మంచివాడుగానుండుటకు అర్హుడవై
యుందువు? నీయంతటనీవు యీదినమునుండియే ఆయనకు దాసుడవు
కమ్ము. ఈదినముననే నూతనజీవమును పొందుదువు.

దేవుడెట్లు పూజింపబడవలెనో ఆ మార్గమునుగూర్చి యేమై

శ సలహా యవసరమైయుండునా? జీవమును, భాగ్యమును, జ్ఞానమును బుద్ధిని ప్రసాదించిన ఆయనకు కృతజ్ఞులమైయుండుటకు బోధయవసరమా మనజన్మయొక్క మొదటిదినమునుండియు నెవని కరుణను మనమను భవించుచున్నామో యెవనియొక్క రక్షణమువలన మనమెల్లకాలము ను జీవింపగలమో అట్టి ఆయనయొక్క పూజ బోధింపబడవలెనా? పాపమువలన బాధనొందునపుడు నీవాయన శరణము జొచ్చుటవలన నీమనస్సునందలి అపరిశుద్ధతను తొలగించుకొనుటకు నీవు ప్రయత్నము చేయువా? గురువులకు గురువును తండ్రులకు తండ్రియునైన ఆయనను నీవు ప్రార్థించవా? ఆత్మాభివృద్ధికై ఆయనను నీవు ప్రార్థించవా? ఒకని స్వభావము చెడిపోయిన గాని ఆయనను పూజించుటకే అయిష్టమును వుండను నీ యాత్మను దాని సన్నిధికి తీసికొనిరమ్ము. ఈరాత్రినుండియే ఆయనను పూజించుటకు ప్రారంభింపుము. వినుటలో మాత్రము ప్రయోజనమేమియు లేదు ఆయనయందు మనము శరణుజొరకుండిన మనదేశముయొక్క క్షేమమెచ్చటనున్నది పరమేశ్వరుడు పూజింపబడని దేశమును ఆయనపరిశుద్ధనామ ముచ్చటింపబడని కుటుంబమును, ఆయన అధిష్టించనిహృదయమును యెడారులైయున్నవి అవి విశేషమైన దుఃఖముయొక్కయు బాధయొక్కయు నివాసస్థలములై యున్నవి ఈదినమునుండియే ఆయనను నీశరణముగా నేర్పఱచుకొని పూజింపుము. ఆయననుగూర్చి వినుటకు నీకవకాశములేకపో లేదు- నీజ్ఞాన సహాయమువలన ఆయననుగూర్చి విశేషముగా తెలిసికొనియుంటివి అటుమీద జ్ఞానమునకు క్రియను, విశ్వాసమునకు అనుభవమును చేలసమకూర్పవు? ఈదినమునుండియే ఆయనను పూజించు.

టకు ప్రారంభింపుము. మరియు నీకార్యముయొక్క ఫలితమును తక్షణ
మే పొందగలవు. ఆయనకరుణవలన జీవితముయొక్క సమస్తసౌఖ్యము
లను అనుభవించుచున్నావు కృతజ్ఞతతో ఆయనను వందింపుము. భ
యాపాయములయొక్క కాలములలో ఆయనను నీ రక్షణస్థానముగా
చేసికొనుము; తల్లితొడమీదనున్న బిడ్డవలె నీవు అంత నిర్భయుడవై
యుండుము. నీవు పాపమువలన బాధింపబడినప్పుడు పశ్చాత్తాపపడుదు
వు; మరియు కన్నీళ్లతో ఆయన శరణుజొచ్చుము. తన శరణుజొచ్చిన
వారిని ఆయన ప్రేమించును; మరియు ఆయన పాపమునుండి నిన్ను ర
క్షించును. ఈసృష్టికి ప్రభువును, రాజులకురాజును, దైవములకు దైవ
మును అయిన ఆయనను పూజింపుము దీనినంతయు యెఱిగి ఆయనను
పూజించుటకు యిచ్ఛగింపని వారిని తమ స్వభావమును పరిశుద్ధపఱు
చుకొననిమ్ము; పూర్ణహృదయముతో వారు దేవుని ప్రార్థింపనిమ్ము
వారంతట వారిని ఆత్మాభివృద్ధికై ప్రయత్నపడనిమ్ము; అప్పుడు నా
రాయణునికరుణను నిశ్చయముగా ననుభవింతురు. "ప్రభువునన్ను విడు
వలేదు, నేనాయనను విడువఁగుదునుగా?" యనెడు వాక్యముయొక్క
అభిప్రాయమును వారు స్పష్టముగా గ్రహింతురు.

2 వ ధర్మోపదేశము:

"ఆనన్దరూప మమృతం యద్విభాతి"

అది ఆనంద స్వరూపముగను శాశ్వతత్వముగను ప్రకాశించు చున్నది.

అట్టి అద్వితీయునియందు గౌరవమును భక్తినికలిగిన జ్ఞానులు, యిహలోకమునందును పరలోకమునందును ఆకసమునందును అంతరాళమునకు సూర్యోదయసూర్యాస్తమయములందునుఅంతటను ఆనందమును శాశ్వతత్వమును తన స్వరూపముగాగలఆపరమేశ్వరుని దర్శించెదరు తెల్లవారినపుడు సూర్యుడుదయించి జీవకోటిని నిద్రనుండి మేల్కొలిపినప్పుడును, పదార్థముల రూపములను కనుపఱుచునప్పుడును, వారు అంతటను ప్రకాశించెడి ఆస్తోత్రార్హుడయిన పురుషుని ఆప్రకాశించెడు జ్యోతియందు దర్శించెదరు. ఉదయము సమీపించుటతోడనే ఆయనతేజము మన హృదయాకాశములయందు ప్రసరించును సూర్యునకు ఆత్మయు, మన ఆత్మలకు ఆత్మయు, సమస్త జీవులకును అంతరాత్మయునైన ఆయన. చీకటినుండి విడబడినప్పుడు ప్రపంచము మనకు గోచరించుటతోడ, తనంతట తాను గోచరించును బాలసూర్యుని ప్రకాశమునందు జ్యోతులకు జ్యోతియైన ఆతేజమును మనము దర్శింతుము. ఉదయకాలమందలి సౌందర్యమునందు సౌందర్యమునకు సౌందర్యమైన ఆయన మనయెదుటకనుపడును మన కనులు తెఱచిన తక్షణమే ఆయన మనలను జూచుచున్నట్లు మనము కనుగొందుము అంతటను ఆయన మహిమ అయియున్నది మనము ఆయనకొరకు ఆశగలవా

ర్థమైన నిశ్చలమైన హృదయముతో మనము ఆయనను ప్రార్థించిన లేక మన ఆకలి దపనలు తీరకుండిన సమస్తప్రదేశములందును, లోపలను వెలుపలను, దూరమునను దవ్వునను, మనము ఆయనను చూడగలము. మన మకార్యకరణమునకై ప్రయత్నించుచుండిన మన ఆత్మలను జీవచ్ఛవములుగను వుత్సాహహీనములుగను మనముచేసిన ప్రభువుప్రవేశించుటకు మన మానసికద్వారములను తెఱచియుంచకుండిన మనము మెచ్చుటకి వెళ్ళినప్పటికిని నిర్మానుష్యమయిన అటవికయినను జనసమ్మర్థణముగల పట్టణమునకైనను యాత్రాస్థానమునకైనను పూజించెడి దేవాలయమునకయినను మఱియుంకెచ్చటికివెళ్లినను మనమాయనను చూడజాలము మనలను మనము పరిశుద్ధపరుచుకొని నప్పుడును, ప్రభువునకు మన హృదయగహ్వారములను తెఱచియుంచునప్పుడును, మనమత్యాతురతతో ఆయనను వెదకినప్పుడును యెల్లప్రదేశములను, పర్వతగుహాలయందును, వనములోను, అరణ్యమందును, యేకాంతమునందును సమ్మర్థణముగల ప్రదేశములయందును ఆయన ఆవిర్భవించినట్లు అప్పుడుమనము చూతుము. అంతట మనము సూర్యుని భగవంతుడెక్కడనని యడుగుదుము సూర్యుడు మనకాయనను చూపించును. అడవిలోని యేకాంతముగానున్న వృక్షమును దేవుడెక్కడనని యడుగుదుము దానినుండికూడా మనకు ప్రత్యుత్తరము వచ్చును అప్పుడు మనము "సగమేవాధస్తాత్ స ఉపరిష్టాత్ స పశ్చాత్ స పురస్తాత్ స దక్షిణతః స ఉత్తరతః" యని ఆయన యిచటనున్నాడు ఆయనపైనున్నాడు ఆయన వెనుకనున్నాడు ఆయన ముందున్నాడు ఆయన కుడివై

వునవున్నాడు ఆయన యెడమ ప్రక్కనువున్నాడు ఆ నడివాక్యార్థమునుమ
నముగమనింతుము భూమియందును ఆకాశమునందును ఆయనమహిమనిం
డియున్నది ఆయన తనంతట తాను అంతటను ఆనంద స్వరూపముగను
శాశ్వతత్వముగను ఆవిర్భవించును. మనకఠినహృదయాదుల మార్గముల
ను మనము మూసియుంచుదుము గనుక జ్యోతులకు జ్యోతియైన ఆ
యనను మనము చూడజాలము. సూర్యుడుదయించునప్పుడు ఆయనఅ
క్కడ వున్నాడు. అస్తమయ మహిమయందుకూడా ఆయనవున్నాడు
ఉదయమందువలెనె సాయంసమయమందును ఆయన కరుణాస్వరూప
ము కనుబడుచున్నది రాత్రి చీకటిలోకమును నెమ్మదిని విశ్రాంతినిపొం
దించునప్పుడును నక్షత్రగణములో చంద్రుడుదయించి స్వచ్ఛకాంతిని ప
ఱపునప్పుడును నిద్రించెడి లోకమునకు రక్షకభటులవలె నక్షత్రములు
కనుపడునప్పుడును అవిమనకు యెవనిగూర్చి తెలియజేయుచున్నట్లు కను
గొందుము? “యశ్చంద్రతారకే తిష్ఠన్ చంద్రతారకాదన్తరోయం
చంద్రతారకః నవేదయస్య చంద్రతారకశరీరం యశ్చంద్రతారక మ
న్తరోయమయతి” యెవడు చంద్రనక్షత్రములయందు నివసించునో
యెవాడు చంద్రనక్షత్రములయొక్క అంతర్జీవనములయందు నివసించునో
యెవనిని చంద్రనక్షత్రములు యెరుగవో యెవనియొక్క దేహమే యీచం
ద్రనక్షత్రములైయున్నదో అట్టివానిని తెలుపుచున్నట్లు కనుగొందుము.

ఆనందమును శాశ్వతత్వమును స్వరూపముగాగల ఆయనవుద
యించుటలో నున్నాము. ఆనందమును శాశ్వతత్వమును స్వరూపము
గాగల ఆయన అస్తమయములో నున్నాము ఆనందమును శాశ్వతత్వ

మును స్వరూపముగాగల ఆయన రాత్రిలోనున్నాడు ఈవిషయములో మాత్రమే ఆయనవున్నాడా? ఆసచ్చిదానందస్వరూపుని యొక్క విభవమును వుదయాస్తమయముల సౌందర్యమునందును, చంద్రనక్షత్రములయొక్క వైభవమునందును మనము చూచినయెడల అంతట మానవముఖ సౌందర్యమునందు ఆయనయొక్కవ స్పష్టముగా కనుపడుటలేదా? ఇచ్చట ఆయన ఆస్తికతను చూడకుండిన నీవు దానిని మరెక్కడ చూతువు? మరణరూపమైననిర్జీవపదార్థములయందు మాత్రమే ఆయనను నీవు దర్శింతువా? ఆయపరూపము చతుష్పాత్తులయందు మాత్రమే కనుపడునా? ఆయన ప్రభావమును దైవప్రేమచే ప్రకాశించెడి పరిశుద్ధుల ముఖవర్చస్సునందు చూడవా? పరమేశ్వరుని ఆస్తికతను ప్రభావమును ఉత్సాహజనకమయిన పరిశుద్ధభక్తుని ఆకారమునందు సర్వమునకంటె నధికముగా ప్రేమించుదానికై ఆనందబాష్పముల విడుచునప్పుడు నీవు గమనింపవా? ఇంకనెచ్చటను యింతయధికముగా ఆయన తనను తెలుపుకొనుచుండలేదు. ఉన్నతపర్వతమునందుగాని మహాసముద్రమునందుగాని నక్షత్రమండలములోగాని సూర్యునియందుగానిలేదు. ఆసత్పురుషుల బాహ్యప్రవర్తనము యెంత ఆశ్చర్యమైనదిగా నున్నది! వారిమతాచరణమెంత దృఢమయినదిగా నున్నది! వారిహృదయములెంత కోమలముగను పరిశుద్ధముగనువున్నవి! ఆశాశ్వతునిప్రియవాసస్థానమయిన పరిశుద్ధుని హృదయమెంత శాంతముగను నిర్మలముగనువున్నది! అచ్చట ఆయన స్వరూపమెంత స్పష్టముగా గోచరించుచున్నది! ఆకసమునందుగాని భూమిమీదగాని, సముద్రములోగా

ఇంక మరెచ్చటను జేర్చుకొన్న తెలుసుకొనుచుండలేదు భగవద్భక్తులకు సత్పురుషుల ముఖసౌందర్యమునందు భగవంతుడు ఆనంద స్వరూపుడుగను శాశ్వత స్వరూపుడుగను కనుపడుచున్నాడు అటువంటి సత్పురుషులు ఆయనను ఉపాసించుటకు చేరునట్టి అట్టి పరిశుద్ధస్థలముయిదే ఇచ్చట ప్రభువు ప్రత్యేకముగా ఆనందస్వరూపుడుగను శాశ్వత స్వరూపుడుగను ఆవిర్భవించును ఈపరిశుద్ధబ్రహ్మసమాజమునందు మన ప్రియతమమయిన దేవుడు ముఖ్యముగా నిండియున్నాడు. ఈస్థలమునందలి వెలుతురులో ఆయన పరిశుద్ధ కాంతి వెలుగుచున్నది అంతకంటె యెక్కువ ప్రకాశమానముగను ప్రియకరముగను యిచ్చట ప్రతివానిహృదయమందును ఆయన ఆవిర్భవించియున్నాడు ఇచ్చటనుండగా ఆయన ఆస్తికతను యెక్కువస్పష్టముగా యీదినమున భావించుచున్నాము ఆయన అనుగ్రహమును యెక్కువపూర్ణముగా అనుభవించుచున్నాము, సులభముగా పొందజాలని యీమానవజన్మమునకు అనిర్వచనీయమయిన ధన్యతను గలిగించుటకు ఆయన పరిశుద్ధ పాదములయందు మనఐక్యమయిన నిశ్చలభక్తియనెడి పుష్పమును మనమందర మర్పింతము గాక.

౩ వ ధర్మోపదేశము,

“తమాత్మస్థం యేనుపశ్యన్తి ధీరాః తేషాం శాంతి శ్శాశ్వతీ నేతరేషాం” విజ్ఞానులు పరమేశ్వరుని తమ ఆత్మలయందు దర్శించెదరో వారలకు శాశ్వతమయిన శాంతి యితరులకు లేదు.

మన అంతర్యామునందున్నట్టియు ప్రియతమమయినట్టియు పరమేశ్వరుడు మననుండియు మనము ఆయననుండియు యెన్నడయినను వేరైయుండవలయునని యెప్పుడయినను కోరతగినదా! ఆయన మనకు జీవము జ్ఞానప్రసాది వుత్తమమయిన రక్షకుడు ఆయనదయను మనము విరామము లేకుండ అనుభవించుచున్నాము అంతట దేవుడు వానినుండియు వాడు దేవునినుండియు వేరైయుండవలయుననెడి కోరికను యెవడయినను కలిగియుండుట సాధ్యమగునా; అట్టిప్రార్థన నిజమయిన మానవుని హృదయమునుండి యెప్పుడయినను బయలువెడలునా? మనుష్యుడు పాపమువలన చెడియుండవచ్చును; కాని భగవంతుడు తననుండియు తాను భగవంతునినుండియు వేరైయుండవలయునని కోరునంత హైన్యతను వానియాత్మ యెప్పుడయినను పొందునా? భగవంతునికొరకు వుండెడిఆశ తనలో యెల్లప్పటికిని లేకుండునటుల మానవుడెన్నడయినను అంత అధోగతిని చెందునా? ఆయన భీకరస్వరూపమును చూచినవాడు భయంకరమయిన వురుములను పిడుగులను సృజించుటను ఆలోచించునప్పుడు భయపడి ఒకకాలమందు దేవుడు తననుండియు తా

నుదేవునినుండియు వేరై యుండవలయుననవచ్చును కాని తన ఆత్మలో
"నీవెప్పటికి పారిపోగలవు; ఆయనరక్షణము లేక మరింకెవనినుండి మో-
క్షమును పొందగలవు యెవనిని నీవు శరణముకోరగలవు? అనాది ఘ-
నమయిన వాక్యము వినబడుటను వాడెప్పుడును గమనింపడా? పాప-
మువలన భీతి నొందినప్పటికిని ఆయన యందు శరణుజొచ్చును;
ఆయనవలన మోక్షమును పొందుటకు యిచ్చగింపును, ఆయనసన్ని-
ధియందు దుఃఖింపును. పాపముగల హృదయము సహితము ఆయన
నుండి వేరై యుండజాలదు కొండ గుహలలో నయినను, అడవియంద
యినను, సముద్రములోనయినను, పాపి దాచుట నుండినప్పటికి దేవుని
రాజ్యమునుండి వాడు పారిపోజాలడు, ఆయనయందు శరణుజొచ్చిననే
తప్ప తన హృదయమందలి భీతినుండి విడబడజాలడు. కావున, నీవుపా-
పము చేసినప్పటికి ఆయననుండి పారిపోవద్దు ఆశతోడను అనుతాపము
తోడను నిండినహృదయముతో ఆయనయొద్దకు వెళ్ళి ప్రార్థింపుము;
నిన్ను నీవు అధోగతిని పొందించుకొంటివని ఆయనతో చెప్పుము; ని-
న్ను చేర్చుకొనుటకు ఆయనను అడుగుము నీహృదయము అంధకారము
లో మునిగియున్నదని ఆయనతో చెప్పుము జ్యోతులకు జ్యోతియైన ఆ-
యనను నిన్ను అంధకారమునుండి తేజఃప్రదేశములోనికి తీసికొనివచ్చుట-
కు అడుగుము అగమ్యమయిన పాపమునుండి నిన్ను ఆయన తప్పించుట-
కు మాత్రమే ఆయనవలన వెయ్యిశిక్షలను పొందుటకు సిద్ధముగను యి-
ష్టముగను వున్నాననియు ఆయన అనుగ్రహముతో కూడిన ముఖము
తనకు చూపబడవలెననియు ఆయనతో చెప్పుము అంత అనుతాపము,

తోడను ఆశతోడను కూడిన హృదయముతో ఆయన దయకొరకు నీవు ప్రార్థించిన యెడల నిశ్చయముగా ఆయన కరుణాదృష్టి నీమీద వర్షించును నీ సంతాపహృదయము నిశ్చయముగా శాంతిని పొందింపబడును. పాపముచేయువారును, అదేసమయమున దేవునియందు శరణమునకై వెదుకకుండువారును, దేవుడులేకుండిన పరలోకము లేకుండిన బాగుగనుండునని భ్రమింపవచ్చును; అట్టి అపనమ్మకమును కలిగించుకొనుటకు వారు తప్పుసిద్ధాంతముల నేర్పుచుందురు. అట్టి ఆత్మహంతకులుమాత్రమే భగవంతుడు తమనుండియు తాము భగవంతునినుండియు వేరైయుండవలయునని యిచ్ఛగింతురు భీతితోడను పాపముతోడను పూరింపబడినవారయి వారిహృదయములయందు యెటువంటి వ్యర్థసందేహములను కలిగింతురు. అయ్యో! వారిహీనత్వమునకు! ఓవ్యర్థజన్ములారా! వారిహృదయము భగవంతుడులేడని నమ్ముటకు యెట్లును సిద్ధపడియుండలేదు; అయితే వారు అంధులయ్యయుందురు ధర్మమునకును అధర్మమునకును సాక్షీభూతుడయిన పరమేశ్వరుడు జీవముగలదేవుడైయున్నాడు; అయితే న్యాయధారణమును గమనించుటకు వారు జాగరూకులైయుండలేరు వారిహృదయములలో భయము పుట్టుచున్నది. అయితే పాపములను శిక్షించువానికివారు భయపడుటలేదు మనతండ్రియైన దేవుడు తనశరణమును పొందుటకు పిలుచుచున్నాడు అయితే ఆయనపిలుపును వారు వినుటలేదు ఆయన శిక్షలయొక్క భయమువలన నీవు మరలుదువా? లేదు, యెప్పుడును అట్లు చేయవద్దు ఆయనశిక్షయొక్కటియే తగిన ఔషధమైయున్నది. ఇప్పు

టినుండియు ఆయనశరణుజొచ్చుము; సమస్తబాధలనుండియు సమస్త భయములనుండియు నీవు విముక్తిజెందుదువు నీయాత్మ తిరిగి ధర్మము నాడు కిరణములచే ప్రకాశించుచుండును; నీమనస్సు భగవత్కథలకై ఆకర్షింపబడును; నీవు అపరిశుద్ధ ఆత్మయొక్క సహవాసమునకు తగి యుందువు. మరణము నిన్ను సమీపించుచున్నప్పుడు, ఆ ఆసన్నకాల మందు దేవుడు నీయెదుట నిలచినప్పుడు మీహృదయములలో యేమి భావించుకొందురు ఒకడు దుష్టమార్గములలో దేవునినుండి వేరై కొంతకాలమువరకు తిరుగుచుంటిననియు, అంతట తనకు మోక్షము లభించు ఆశలేదనియు తలంచును. అయితే దేవుడు తనకరుణను చూపించెను ఆయన అనుగ్రహమువలన దేవునివైపు వాడుతిరిగెను లేనియెడల వాడెంత వ్యర్థుడై యుండెడివాడు. తిరిగి మరియొకడు నాగతి ఇప్పుడు యేమగును? ఈదుఃఖముయొక్కయు బాధయొక్కయు భారమును నేను సహించజాలను నే నెచ్చటకు వెళ్ళుచుంటిని నేనేమైపోదును? అయ్యో! నాఆత్మనుగూర్చి నేను ఆలోచించలేదు నాకిష్టముండిన ధర్మమార్గమందే నే నెన్నిపర్యాయములు ప్రవేశించవలసి యుండెను; అయితే నేను వాటిని నిరాకరించితిని, యెంతెంతయుమగా దేవుడు నన్ను హెచ్చరించెను అయితే నేను వాటిని లక్ష్యపెట్టలేదు నాగతియిప్పుడేమగును? మరణకాలము దూరముగానున్నదని భ్రమపడవద్దు లేదు, దానికి పూచియేమియు లేదు. ఇప్పుడు నీవు విషయ సుఖములను ఆనందింపవచ్చుననియు వృద్ధాప్యములో మతమును అవలంబింపవచ్చుననియు, ఆకాలములో భగవంతుని సేవచేయవచ్చుననియు, ఆలోచించ

వద్దు. లేక ఈదినమున చేయగలిగినదేదియు రేపటికి యెప్పుడును వుంచవద్దు పాపము మనము అవకాశములను యిచ్చినప్పుడు బలపడును, ఏశోధనలయినను నీవిప్పుడు జయించగలిగినయెడల యే దుష్టేచ్ఛనయినను నీవిప్పుడు వారింపగలిగినయెడల ప్రస్తుతము దానిని తృప్తిపఱచి తదనంతరము నిగ్రహింతునని తలచవద్దు అట్టివాంఛ వుండుటవలన పాపము నిన్ను విడువలేదనుటను ధృవపరచు చున్నది నీమనస్సు దుష్టతలంపునుండి విడివడలేదని సాక్ష్యమిచ్చుచున్నది ఆపరిశుద్ధతయందు యేమాత్రము అయిష్టముగల మనుజుడయినను దానినుండి విడిబడకుండ తనకు తాను నెమ్మదిని కలిగియుండ గలుగునా తన అపరిశుద్ధతయందు ఒక్కనిమిషమయినను సుఖపడుటకు వానికి సాధ్యమగునా కావున పాపమునుండి విడివడకోరువాడును తనయందలి పరాజయమునొందిన ధర్మము తిరిగి జయమునొందవలయునని యిచ్ఛగించువాడును తక్షణమే దేవునియెదుట ప్రార్థనను మొదలుపెట్టవలయును తాను తాప హృదయముతో ఆయనయెదుట దుఃఖపడనిమ్ము అంతట వానిహృదయము బాధలనుండి తొలగింపబడును పాపము వానియందు ఆకర్షణను పోగొట్టుకొనును పాపబాధ వానికింక నేమాత్రమును వుండదు అంతట దేవుడు తననుండి దూరముగా నుండవలయునని వాడింక నేమాత్రమును కోరడు అంతట వాడు ఒకప్పుడు దేవునికి దూరముగా నుంటిననియు మానవుడు దేవునితో నుంచవలసినంత సమీప బాంధవ్యమును వాడు అప్పుడు వుంచలేదనియు అప్పుడు వాడెంత నిష్ప్రయోజనమయినట్టియు అపరిశుద్ధమయినట్టియు జన్మమును గడపుచుండెననియు వాడుబలమైన దుఃఖమును కలిగియుండును అయితే ఇప్పుడు దేవుని అనుగ్రహమువల

న వాడు ఆయనను చూచెను దేవుడు తన కరుణయందు తనను తాను వానికి తెలుపుకొనెను అంతట ఇతరు లెన్నటికిని అనుభవింప జాలనట్టి శాశ్వతమయిన శాంతిని తమ ఆత్మలయందు స్వయముగా దర్శించెడి యాబూషులు కలిగియుందురని వాడు తన అనుభవములో తెలిసికొనును అంతట వాడు దేవునినుండి తాను వేరై యుండిన కాలములో తన స్థితి యెంత నిశ్చయముగా నుండెనో గమనించును అయితే ఇప్పుడు వాడు దేవునివైపు తిరిగినందున ప్రతివస్తువును చంద్రకాంతివలె ప్రకాశించుచున్నది సమస్తమును సౌఖ్యప్రదముగను ఆనందదాయకముగను వున్నది. ఈ రెండు స్థితులకును యెంత విశేషమయిన భేదముకలదో వాడు చూచుచున్నాడు వాడు దేవునినుండి వేరయియుండినప్పుడు వాడేవిధమయిన సుఖమును అనుభవింపలేదు ఇప్పుడు వాడు తన ఆత్మయందు దేవుని దర్శించుచున్నాడు గావున కష్టములవలన బాధింపబడుటలేదు వెయ్యిమంది శత్రువులు బయటనుండి వానిని బాధింపవచ్చును అయితే యెవరును వాని ఆత్మశాంతిని హరింపజాలరు యేలనన తన ఆత్మయొక్క ఆనంద తమమైన పరమేశ్వరునియందు వాడు శరణముపొందియున్నాడు వానికి దుఃఖముయొక్క బాధ లేదు మరణభయము లేదు పాపబాధలు వానిని వశీకరింపజాలవు వాడు దుఃఖమునుండి విడిచబడుచున్నాడు పాపమునుండి తొలగింపబడి సుఖస్వాదమునకు అనాది కట్టడి యనేక బంధములనుండి విముక్తుడయి వాడు శాశ్వతుడగుచున్నాడు మనకు ఒక్కడే రక్షకుడును సమస్తజీవులకును అంతర్యామియు నేకత్వమువలన పలువిధ సృష్టిచేయువాడును నైన పరమేశ్వరుని తమ ఆత్మలయందు ప్రత్యక్షముగా దర్శించెడి యాజ్ఞానులుమాత్రమే యితరులెవ్వరును పొందజాలని శా

శ్వతానందమును యనుభవింతురు ఎవడుమాత్రము అచంచలుడో సమ
స్తజీవులకును యెవ్వడు ఒక్కడే యైన ప్రాణదాతయో యెల్లకోర్కెలను
తీర్చువాడెవ్వడో అట్టిపరమాత్మను తమఆత్మలయందు ప్రత్యక్షముగాదర్శిం
చు జ్ఞానులుమాత్రమే ఇతరులు భాగించుకొనజాలని శాశ్వతమయినశాం
తిని యనుభవింతురు "తమఆత్మలయందు ప్రత్యక్షముగా దేవుని దర్శిం
చువారు" యనువాక్యము బలముగా చెప్పబడెను మన యెదుటనుండెడి
ప్రకాశముయొక్క కిరణములయందలి దేవునిమహిమ ఒకవిధముగా మన
కు దూరమయినది అయియున్నది మన ఆత్మయందు ఆయనను దర్శించిన
నపుడు మాత్రమె ఆయనను సమీపముగ చూచుచున్నాము యీపుడు
జాగృహమందు ఆయన ఆస్తిక్యమును చూచుచున్నాము అయితే ఆయ
న మనయెదుట యింతికంటెను సమీపమునందున్నాడు మన ఆత్మల మ
ధ్యమున ఆయన నివసించుచున్నాడు మనదేహమే దేవాలయముగాగల
ఆయనే సర్వస్వతంత్రుడగు దేవుడు బాహ్యమున ఆయన స్వరూపమును
సందర్శించుట ఆయనను దూరమునుండిచూచుటమాత్రమే అయివున్న
ది ఆయనను మన హృదయములందు చూచునప్పుడుమాత్రమే ఆయన
ను సమీపముగా చూచుచున్నాము దేవాలయమువంటి యీదేహము
నకు ఆయనే దేవుడు ఆయన మన స్వంత సొత్తు అయివున్నాడు గాలి
వర్షము, అగ్ని' సూర్యుడు యెల్లరకును సామాన్యప్రయోజనమునకు
వలెనే ఆయన సర్వులకును సాధారణసొత్తుమాత్రమేగాక మనలోని ప్ర
తివానియొక్కయు ప్రత్యేకపుసొత్తు అయివున్నాడు ప్రతిఆత్మయు ఆయ
నతో ప్రత్యేకసంబంధమును గలిగియున్నది ఆయన ప్రతివానియొక్కయు
ప్రభువై యున్నాడు ఆయన ప్రతివానియొక్కయు కులదేవతయైయున్నా

డు నాతండ్రి, నాతల్లి, నాసోదరుడు, నాసోదరి వీరందరు నావారు అని నేను పిలచులాగున దేవుడు నాదేవుడై యున్నాడు ఆయనహృదయము నకు ప్రభువై యున్నాడు "యాఉదరమంతరంకృతే అథాతస్యాభయాం భవతి" ఆయనను కొంచెము దూరములో చూచువాడుసహితము భయ మునుండి విడిపింపబడడు అయితే మనము ఆయనను మనఆత్మలయం దు దర్శించునప్పుడు ఆయన సమ్ముఖమునందు సమస్త భయమునుండియు మనము తొలగింప బడుదుము ఆశ్చర్యము ఆయన స్వరూపమును బా హ్యాంతరములయందెల్లచోటులను మనము చూచుచున్నాము మనకన్ను తెఱచినపుడు మనము ఆయనను మనచుట్టును అంతటనుచూతుము మ నకన్నులు మూసికొనినపుడు మన మాయన స్వరూపమును మనలో తన ను తాను తెలుసుకొనుచున్నట్లుచూతుము "ఏకమేవాద్వితీయంబ్రహ్మ" రెండుగాక ఒకటేయైనది బ్రహ్మము.

---

4 వ ధర్మోపదేశము.

"హిరణ్మయే పరేకోశేవిరజం బ్రహ్మనిష్కళం"

పరమేశ్వరుడు ఆత్మయనెడు శ్రేష్టమయిన హేమపంజరమునందు నివసించును

మనదేహమే పట్టణముగాగలిగిన, ఆదేవుడే ప్రభువని మనమిప్పు డు వినియుంటిమి ఆయన మనలో ప్రతివానియొక్కయు కులదైవమని

యు, మనయాత్మల కాయన యంతరాత్మయనియు, ఎవరాయనను తమ యాత్మలయందు దర్శించెదరో వారుమాత్రమే ఆయనను నిశ్చయముగా చూచుచున్నారనియు ఆయనను తమ హృదయములందు వెదకువారు వారి ప్రయత్నములయందెప్పుడును విఫలమనోరథులు కారనియు మన మింతవరకును వినియుంటిమి అయితే యెంతకొద్దిమంది ఈ ప్రకారముగ ఆయనను వెదకుచున్నారు బాహ్యసంతోషములలో మునిగి యనేకులు తమను తాము మఱతురు యింద్రియములతృప్తికై వారు నమస్తమును ధారపోయుదురు మన మాయనను బాహ్యమున నెన్నటికిని చూడలేము ఆయన ఆస్తిత్వము ఆకసమంతటను పూర్ణముగ వ్యాపించియున్నది అయితే ఆయనను అక్కడజూచుట ఆయనను కేవలము సమీపముగా చూచుటకాదు సృష్టియంతటిలోను ఆయనప్రతిమలుమాత్రమే కలవు అయితే ఆత్మయందు ఆయన నిజమయిన ఆత్మను మనముచూడగలము సృష్టియొక్క సౌందర్యమునందును, దైవప్రభావమునుగలిగినమానవ ముఖవర్చస్సునందును, నీతిమంతుల సత్ప్రయత్నములయందును ఆయనస్వభావముయొక్క ప్రతిబింబములను మాత్రమే మనము చూచుచున్నాము కాని ఆత్మయందు ఆయన నిజమయిన ఆత్మవసించుచున్నది అచ్చట ఆయన తనంతటతాను సత్యస్వరూపుడుగాను, జ్ఞానస్వరూపుడుగాను, అనంత స్వరూపుడుగాను, తెలుపుకొనుచున్నాడు “సత్యంజ్ఞానమనంతమ్” అచ్చట ఆయనశాంతస్వరూపుడుగను, మంగళస్వరూపుడుగను, రెండుగాక ఒక్కడేయైన దేవుడుగను, చూపించుకొనును “శాంతంశివమద్వైతమ్” ఆయన ప్రతిబింబము తెచ్చుటనుకలవు మాతృప్రేమ, సోదరప్రేమ, పతివ్రతయైనభార్యయొక్క

పరిశుద్ధమైనప్రేమ, ఇవి ఆయన ప్రతిబింబములుమాత్రమైయై యున్నది
అయితే ఆయన నిజమయిన యాత్మ ఆత్మయందు తెలుపబడును ఆత్మ
యనెడి అతిశ్రేష్ఠమయిన హేమపంజరమునందు ఆయన ప్రత్యక్షముగని
వసించుచున్నాడు. అచ్చటఆయనసత్యస్వరూపుడుగను ప్రేమాస్వరూపు
డుగను. శాశ్వతస్వరూపుడుగను తెలుపుకొనును; సృష్టిఆయనమాటప్ర
తిబింబమైయున్నది ఆత్మయందు మనకెట్టి అంతస్పష్టముగ నెచ్చటను, ఆయ
నపరిశుద్ధమైనట్టియు, నిరాకారమైనట్టియు, సుందరమైనట్టియు స్వరూప
ముకనబడను ఆయననుహృదయమందు వెదకువాడు యెన్నటికినితనప్రయ
త్నమునందు విఫలమనోరథుడు కాడు అయితే ఆత్మయందు ఆయన స్వ
రూపము యెట్టిదిగానుండును? అచ్చట ఆయన యేవిధముగ నున్నాడు
తానున్నాడని భాసించునంత స్పష్టముగ దేవుని తాను చూడలేననియు
తనదేహమందు తానున్నాడని గ్రహించునంతగా ఆయనవునికిని తెల
సికొనజాలననియు నొకడు చెప్పవచ్చును ఏయాత్మ అయితే దేవునివల
నకలిగినదో, ఏఆత్మ దేవునికి గేహముగానున్నదో, ఆఆత్మయం
దు ఆయనను వాడు జూడలేడు అట్టిజనులు మనమాయనను చూడవ
లసినవిధమున ఆయననుజూడరు అంతములయిన వస్తువులకు ఆధారమ
యినది అనంతమయినదొకటియేయని మనజ్ఞానము చూపించును
మానవాత్మ ఆదికారణమునుండియు, ఆధారమునుండియు, భేదింపబడ
జాలదు నాకాధారుడయిన ఆయననుండి నేనెట్లు వేరుగా నుండగలను
మనమాచెట్టును శాఖలతోడను, పుష్పములతోడను, ఫలములతోడను
చూచుచున్నాము భూమిలో లోతుగాకప్పబడి యున్నప్పటికిని దానికి
వేళ్లులేవని మనమనుకొనగలమా? ఇదేవిధమున మనయంతముగల ఆ

త్మ ఆయాదికారణము లేక యుండజాలను నన్ను నేను క్రమముగా తె
లిసికొనినప్పుడు నేను బొంతినుకలవాడననియు, యొకరిమీద యాధార
ముగలవాడననియు, నేను ఆధారముగానున్న యొకగొప్పశక్తి నాకతీత
మైయున్నదనియు, నాకు తెలియును నీజ్ఞానమువంక చూడుము అది
యెంత స్వల్పమయినదయు హద్దుగలదియు అయివున్నది అయితేఅది
కూడా అనంతమైనజ్ఞానమును తెలుపుచున్నది నీయిచ్ఛయొక్క స్వభా
వంక చూడుము యెంతస్వతంత్రమయినదగాను అయితే యెంత హద్దు
గలదిగాను అదవున్నది అది ఆఘనమైన యిచ్ఛయందు ఆధారముకలది
గా తెలిసికొందువు ఆ అనంతమైన శక్తిని ఆధారముగా గలిగినప్పు
డు నీయందు స్వతంత్రముయొక్క చిహ్నములను నీవుకనుగొందువు నీ
యందలి గౌరవించునట్టియు, భక్తి కనుపరచునట్టియు ప్రేమించునట్టి
యు శక్తులనువిమర్శింపుము ఆ యనంతమయిన శక్తియందుమాత్ర
ము పుచబడినవేతప్ప అవి యెన్నటికిని తృప్తిజెందవు అవ్యక్తమైన
పరాత్మయందు నీయాత్మయొక్కయు యాధారమయినట్లుగా నీవు భావిం
పుము. ఆ యాత్మతో దాని యాదికారణమును దాని యాధారమును
నీవు కనుగొందువు సమస్తవస్తువులును యవకాశము యాధారముగాగ
లిగియున్నట్లు సమస్తవస్తువులను సమస్తావకాశమును దేవుని యా
ధారముగా గలిగియున్నవి బండిఆకులు బండియొక్క చక్రమునకున్న
యిరుసునకున్న యాధారమయినట్లు ఆయవినాశియైన పరమాత్మయం
దు మానవాత్మయాధారమును కలిగియున్నది ఇదేవిధమున సమస్త
భూతములును, యెల్లపుతపులును, అన్ని జంతువులును పరమాత్మయం
దు వానివునికి యాధారముగాగలవి మానవాత్మయు పరమాత్మయు

వీని రెంటికిని మధ్య అవకాశము లేనంత ఒకదానికొకటి యంతదగ్గరగా నున్నవి మానవాత్మకును పరమాత్మకును గల సంబంధము అంతముఖ్యమైనదైయున్నది ఆధారము కలగింపబడి ఆధారభూతుని మనము తెలసికొనగూడదా? ఆయనను తన హృదయమందు జూచువాడు సమానాధికాద్వితీయుడయిన పరమేశ్వరుని సమస్తమునకును తనకును ఆధారభూతునిగ చూచును మానవాత్మయు పరమాత్మయు రెండును కలిసియుండును ఆ రెండును యొకదానికొకటి మిత్రులైయున్నవి ఇవియొకటి ఆధేయముగను యొకటి ఆధారముగను, యొకటి సుఖములను యనుభవించునదిగను, యొకటి ఆనందమునిచ్చునదిగను రెండునుకలసి యెల్లప్పుడును నివసించుచున్నవి ఆయనతో మనసంబంధమెంత సామాన్యమయినది! భగవంతునితో సంబంధమెట్లు సాధ్యముగునని యెవరయినను అడగవచ్చును మానవుడు మానవునితో సహవాసమునుమాత్రమే యనుభవించగలడు అయితే అన్యోన్య అవినాశియు శాశ్వతుడునయిన ఆమహానుభావునికిని అల్పజీవులును, అంతేకంటె నెక్కువగా యనేక కొరతల వలనను కష్టములవలనను యిబ్బందిపడుచుండెడి మనకును యెంతగొప్ప భేదముండియున్నది అట్టిజనులు భగవంతుని వుత్కృష్ట స్వరూపమును, తమ అల్పత్వమును జూచునప్పుడు భగవంతుని సన్నిధానమునకు పోవుటకుజంకుదురు అయితే సహవాసమనేమి? కలసియుండుటమాత్రమే దూరముగావస్తువులతో మనముకలిసి యుండజాలము అయితే మనకతిసమీపముననుండువానితో కలసియుండుటకు కష్టమేమి? అంతదగ్గరగానున్నవానితో మనమేల కలసియుండకూడదు? ఆధేయమాధారము నుండి వేరైయుండగలదా? పూర్వకాలమందు ఋషులాయన సహవా

సమునుబొందియుండిరి వారాయనను హస్తమందుండు అమృతఫలమని
వర్ణించియుండిరి నేనీవందును నాచేతితో పట్టుకొనగలిగి నట్లాయనను
నాయాత్మతో గ్రహింతును మన యాత్మలు స్పర్శవలన నాయన వుని
కిని గ్రహించునంత దగ్గరగా మన కాయన వున్నాడు అవి యెల్లప్పుడు
ను ఆయన సాన్నిధ్యమున నివసించుచున్నవి మనకాయన యింత దగ్గర
గానున్నప్పు డాయనతో మనమేల కలసియుండ గూడదు ఇంతకంటె
నేది సహవాసమైయున్నది నిష్కపటములయిన హృదయములతో మ
న మాయనకు ప్రార్థనల నర్పించుచున్నాము ఆయన వాని నాలకించు
చున్నాడు మనకు ఆయన సలహాల నిచ్చుచున్నాడు ఆయన మధురమ
యినవాక్కులను మనము వినుచున్నాము ఇది ఆయనతో నివసించుట
కాదా నేనాయనతో మాట్లాడినపుడెల్ల నాయన వినుచుండును నాకా
యన యిచ్చెడు యాజ్ఞలను నేను వినుచుందును ఆయనతో నివసించు
టంతకంటె నేమైయుండును నేనాయన సుకరమయిన ముఖమును చూ
చుచున్నాను నేనాయన వివేకములయిన సలహాలను వినుచున్నాను నా
ప్రార్థనల కాయననుండి ప్రత్తరవుల పొందుచున్నాను ఆయనతో ని
వసించునంతకంటె నేమైయుండును మన మాయన సహవాసమును పొం
దలేమని చెప్పెడివారు కొంచె మాలోచించినట్టయిన నాయనతోవలెని
ంకెవనితోడ నట్టిసహవాసములను కలిగియుండజాలమని వారు చూ
తురు ఆయన సలహాలు మాటలమూలమున నెప్పుడును చెప్పబడవు అ
యిన వానిని మనము గ్రహింతుము ఆయనతో నివసించుటకు మన బా
హ్యేంద్రియముల సహాయమక్కరలేదు మన నేత్రములును శ్రోత్రములు
ను అపునికి నవసరములేదు నేత్రశ్రోత్రములు లేక ఆయన సమస్తముల

చూచులాగునను వినులాగునను మనముగూడ నదేప్రకారముగా మనసే త్రియములతో కాకున్నను మన మాయనను చూచుచున్నాము మనశ్శ్రో త్రియములతో గాకున్నను మనమాయన మధురవాక్యముల నాలకించుచు న్నాము మనమాయన నెల్లు ప్రత్యక్షముగా దర్శించు నప్పుడును యీా యన వాక్యము లాలకించి యాయనను స్పర్శించునప్పుడును మనమాయ నతో కలసి నివసించుచున్నామని చెప్పుటచేతికంటె మన యభిప్రాయ ముల నెల్లు స్పష్టముగా చెప్పగలము ఆయన మధురరసమువలె నున్నా డు మానవు డాయనను బొందినపుడు మాంసపు నేత్రములు లేక జ్ఞానసహాయమున మన మాయనను చూచులాగునను స్పర్శేంద్రియ స హాయము లేక మన యాత్మలవలన మన మాయనను స్మరించులాగునను మాంసపు రసనేంద్రియ సహాయ మక్కర లేకనే నశ్వరమైన ఆనందరసమును మనము రుచిచూడవచ్చును మనయాత్మల నాయన యనుపమానమయిన ప్రేమయందును ఆనందమునందును మునిగియున్నవి ఆయననిర్మలానం దము మన యాత్మలయందుద్భవించునపుడు ఆయనను మధురరసమని పి లుచుటచేత సహితము మన యభిప్రాయములను తగినంత వివరముగా వెలిబుచ్చజాలము ఏరసమును దానివంటిది కాదు అది నిరుపమానము ఆయన సహవాసము ననుభవించునపుడు మన యింద్రియ సహాయ మ క్కర లేదు ఆయన మన యింద్రియ గ్రాహ్యమున కతీతుడయియున్నా డు అట్లే యాయన సహవాసము ననుభవించుటకూడ నైయున్నది మాం సపాత్మ యాయనను స్పర్శించునప్పుడును ఆయన కరుణా ముఖమును చూచునప్పుడును ఆయన యాజ్ఞలను వినునప్పుడును ఆయన శాశ్వతత్వ మనెడి రసమును గ్రోలునప్పుడును నేత్రములయొక్కయు శ్రోత్రముల

యొక్కయు యితరేంద్రియములయొక్కయు సహాయము మక్కరలేదు ఆయనకును మనకునుగల సంబంధ మెంతసమీపముగా నున్నదో యాయనకును మన యాత్మకును మధ్య [illegible] యేలనన రెండును స్థలాతీతములయి యున్నవి మన యాత్మ [illegible] డును యాయనతో కలిసి యున్నది ఆయన ప్రతిబింబములు [illegible] తటను యెట్లున్నవో యాలోచించుట నిశ్చయముగా [illegible] ప్తిమై యున్నది ఆయన యానందస్వరూపముయొక్క చిహ్నములు సృష్టి యందలి సౌందర్యమునందును మానవుల సత్ప్రవర్తనమునందును [illegible] ప్రేమయందును యెట్లున్నవో కనుగొనుట ఘనమయిన తృప్తిగా యున్నది అయితే మన హృదయములయందాయనను దర్శించుట నానగొప్ప స్వాతంత్రియమయి యున్నది ఆయన ప్రతిబింబములను బాహ్యమున జూచుచున్నాము అయితే ఆయన నిజమయినయాత్మ మన హృదయములయందున్నది మన మాయన నక్కడ చూచునప్పు డాయన నచ్చుట మాధుర రసమే యైనట్లును ఆనందకారణుడయినట్లును భావింతుము ఆరసముయొక్క సారమును మనము గ్రహించునప్పుడు మన మెంత సంతోషము గలిగియుందుము మన మిచ్చట యేమేమి యనుభవించుచున్నామో వాని నాయన దయవల్ల పొందుచున్నాము వాయుప్రవర్తనమును సూర్యుడును చంద్రుడును ఆయన గొప్ప దానములను [illegible] బంచిపెట్టుచున్నారు అయితే ఆయన మనయాత్మలయందు [illegible] నునప్పుడు మతికేవస్తువునందును కనుపరచబడినంత [illegible] యాయన చూపించుచున్నాడు ఆయన శుభకరమగు [illegible] [illegible] తెలుపుచున్నాడు మన కాయన ప్రేమను పొందించుచున్నా[illegible]

న ధర్మమార్గములందు మనల నిలుపుచున్నాడు దీనియందు యాయ నకును మనకునుగల ముఖ్యసంబంధ ముండి యున్నది ఆయన మనకిచ్చి డి యన్నివరముల లోపలను యిది శ్రేష్టమయినది ఆయన మనలను శాశ్వతత్వమునకు వారసులుగాచేసినను నదే మన ఉత్తమమయిన స్వాతంత్రియమయి యున్నది ఆశ్చర్యము ఇచ్చుటసహితము యాయనయే మనఘనమయిన యభివృద్ధియనియు మన యొక్కటియైన మార్గమనియు మన వుత్తముడయిన స్నేహితుడనియు మన శ్రేష్టమయిన యానందమనియు మన మెరుగుదుము

——:○:0:○:——

5 వ ధ ర్మో ప దే శ ము

“నచక్షుషా గృహ్యతేనాపి వాచానాన్యై ర్దేవై స్తపసా కర్మణావా। జ్ఞానప్రసాదేన విశుద్ధ సత్వ స్తతస్తుతః పస్యతే నిష్కళం ధ్యాయమానః॥ పరమేశ్వరుడు నేత్రములచేతగాని వాక్కుచేత గాని యితరేంద్రియముల వలనగాని తపస్సుచేతగాని కర్మచేతగాని గ్రహింపబడనేరడు అయితే నిర్వికారమయిన ధ్యానమూలమున మనశ్శుద్ధికలవాడు ఆయన ప్రసాదించిన జ్ఞానమువలన తెలసికొననగును

మన యాత్మకును పరమాత్మకును గల సంబంధ మెట్టిదో మన మాయన సహవాసము నెట్లనుభవింపగలమో మనమిదివరకు వినియుం

టిమి ఆయన మన బాహ్యేంద్రియమునకు గోచరింపకున్నను ఆయనమ
న యాత్మలయందు తెలుపుకొనునట్లు జ్ఞానస్వరూపముగనే చూచున్నా
మనియు ఆయన మన శ్రోత్రేంద్రియమునకు గ్రాహ్యము కాకున్నను
ఆయన యాజ్ఞలను సలహాలను వినుచున్నా మనియు ఆయన సర్వేంద్రి
య గ్రహణమున కతీతుడయినను ఆయనసత్యజ్ఞానానంద స్వరూపమును
మనము గ్రహింపగలమనియు శాశ్వతత్వముగను ఆనందస్వరూపముగను
అవతరించి యాయన మధురరసమును త్రాగుటవలన మనముతృప్తినొం
దుదుమనియు మఱియు ఆయన బాహ్యేంద్రియములచే గ్రహింపబడకు
న్నను ఆయనకును మనయాత్మలకును సన్నిహిత సంబంధముగలదనియు
మనమింతవరకును తెలిసికొనియుంటిమి మనము ధ్యానమందు నిర్వికల్పు
లమై అట్లు మనలను పరిశుద్ధపరచుకొనినప్పుడు మన ఆత్మలయందాయ
నను ప్రత్యక్షముగాజూతుము ఆ మహోన్నతపురుషుని సహవాసము
ను మనము అనుభవించునప్పుడు మన యల్పజీవములు ధన్యతను పొం
దింపబడును ఆయన జ్ఞాననేత్రము మనమీదను మన నేత్రము వీనిమీదను
ప్రసరించుటను మనము చూచునప్పుడు మనకును ఆయనకును సహవా
స ముండియున్నది ఆయన నొక్కసారి గ్రహించుటకు ప్రయత్నింపుము
జ్ఞానదృష్టివలన నీయాత్మను వున్నతస్థితికి తీసికొనిరమ్ము అంతట నీవు
భగవంతుని చూపును గమనింపగలవు. ఆయనచూపు ప్రియమైన దృ
ష్టియై యున్నది ఆయన స్వభావము ప్రేమయే గనుక నాస్వభావమును
అట్టిదే అయివున్నది ప్రేమయనెడు నేత్రముతో ఆయనవంక చూడుము
అంతట ఆయన పూర్ణమైన ప్రేమను గ్రహింపగలవు అయితే అయి
షముతోడను అశ్రద్ధతోడను నీవాయనను చూచినక్షణమే ఆయన సం

తకంటె నధికునిగా కనుగొనజాలవు ప్రేమతో ఆయనవంక జూడుము.
ఆయన నూతనస్వరూపము తెలుపబడినట్లు నీవు కనుగొందువు ప్రేమా
బంధము నొకవైపున ప్రేమయుంచుటతో తృప్తినొందియుండదు వృథ
యవైపునను ప్రేమ యుండితీరవలయును మనయందుగల దేవుని ప్రే
మయే మనలో ప్రతిగా ప్రేమను వుద్భవింపజేయును ఆయన తన నిరం
తర ప్రేమను మనమీద నర్పించుచుండును ఆయనమీద మన అల్ప
ములగు ప్రేమాబిందువులను పడవేయుటవలన మనము ధన్యులమగుదుము
అశ్రద్ధతో కూడిన దృష్టివలన ఆయన ప్రకాశమానమగు ప్రేమను నీ
వు గమనింపజాలవు ప్రేమాసమన్వితమగు పరిశుద్ధమగు జ్ఞాననే
త్రముతో ఆయనను చూచినప్పుడు మాత్రమే ఆయన ప్రేమదృష్టి గ
మనింపబడగలదు ఆయన దృష్టి మాతృప్రేమవంటిది యీప్రపంచము
నంతను మాతృప్రేమయందువలెనే దానిలో నుంచియున్నాడు ఆయన
ప్రేమారసము సృష్టియందంతటను ప్రతిప్రాణి హృదయమును ముంచివే
యుచున్నది ఆయన ప్రత్యేకముగా ప్రతివాని వంకను చూచు చు
న్నాడు ఆయన ప్రతి యాత్మయందును ప్రేమయొక్క యిచ్ఛను
తీర్చుచున్నాడు ఈ ప్రపంచములో మరెవరును లేకుండిన ఆయన రాజ్య
మునకు నేనొక్కడనే వారసుడనయి యుందును అయితే యితరు డెవ్వ
డును లేనియెడల ఆయన నావంక నెట్లుచూచునో సరిగా అదేవిధము
న అసంఖ్యాకులగు జనులలో నొక్కడనైన నావంక ఆయన యిప్పుడు
చూచుచున్నాడు రాజు తన ప్రజలను ప్రత్యేకముగా ప్రతివానిని స్వ
తహాగా నెరుగజాలడు అయితే యీసృష్టికి సర్వపిత యీ అనంతమై
న సృష్టిలో తన బిడ్డలయందు ప్రతివానికిని ప్రేమాపాశము నందిచ్చుచు

స్నాడు మనము జన్మమెత్తిన దాదిగ మన కాధారమైన వానికిని యీ క్షణమున సహితము మన ప్రేమను మనయెడల చూపుచున్న వానికిని కృతజ్ఞతగల హృదయములతో మనము వందనము లర్పించుచున్నాము మన పూర్ణమయిన మనస్సును పూర్ణమయిన యాత్మను ఆయనక ర్పించుచున్నాము మన పుట్టుకమొదలు మనల రక్షించుచున్న వానికిని మన మాతృగర్భము విడచిన దాదిగ మనల ప్రేమతో పెంచి కాపాడు వానికిని సాగిలపడుము ఆయన యీ ప్రేమ నెట్లు అవిష్కరించుచున్నది మన మీలోకములోనికి పూర్ణమయిన స్వతసిద్ధ జ్ఞానముతో రాలేదు. అంధకారావృతమయి ఖనముగు పట్టిపెడ్డవలెనే మన మొకప్పుడు యేమి యు తెలిసికొనలేకుంటిమి అయితే మనము వెలుగుచూచునప్పుడు మన ల కౌగలించుకొనుటకు ఆయన ప్రేమ యెటునుండివచ్చెనో మన మెరు గము అప్పుడు మనలగూర్చి యెవరయినను జాగ్రత తీసుకొనునట్లు చే యుటకు మన మేమి సుగుణములను యేమి ఆకర్షణలను గలిగియుంటి మి అయితే భగవంతుడు ముందుగా మాతృ హృదయమందు ప్రేమ నుంచి యున్నాడు ఆప్రేమ అన్నికష్టములనుండియు కవచమువలె అ ప్పుడు మనలనురక్షించెను మన ప్రాణసంరక్షణమునకు మాతృస్థనము లయందు పాలను మాతృ హృదయమునందు ప్రేమను వుంచియున్నాడు యీప్రేమవలనను యీపానవలనను మన మొకప్పుడు పెంచబడి కా పాడబడితిమి మన మాయన ప్రేమకొరకు ప్రార్థించలేదు అయితే ఆయనయంతట అయనే తన ప్రేమను దయచేసెను మనకు పళ్లులేనప్పు డు ఆయన పాలనుకల్పించెను మనకాయన పళ్ళను యిప్పుడు దయచే సెను యిదేవిధమున అయన ఆహారమునుకూడ దయచేయుగా మనకు

జ్ఞానములేనప్పుడు ఆయన మనలను కాపాడెను మనకిప్పుడాయన జ్ఞానమును దయచేసెను ఆయన యింక మనకు రక్షణను కలిగింపడా మనము సహాయరహితులముగను దుర్బలులముగను వున్నప్పుడాయన ప్రేమతో పెంచెను మనల నిప్పుడు విడచిపెట్టి యీ ప్రేమ నింక దయచేయడా ఆయన అప్పుడు మన తండ్రియు తల్లియు సమస్తమును ఆగులాగున ఆయన యిప్పుడును మన తండ్రియు తల్లియు అయివున్నాడు ఆదేవిధమున శాశ్వతకాలము ఆయన మన తండ్రియు తల్లియు అయివుండును ఆయన ప్రేమను వదలివేయుము శాశ్వతజీవముతో మన మేమి చేయుదము మన మెల్లప్పుడును అశ్రద్ధగలవారమును అయిష్టము కలవారమును అయినచో యెప్పటికిని మనము తృప్తినొందియుండగలమా ఆయన పూర్ణ ప్రేమను యెంతకెంతకు స్పష్టముగ మనము గమనింపగలిగిన కొలదిన మన మంత యధికముగ మన ప్రేమను ప్రతిగా చూపుచుందుము ఈప్రకారముగా మన జన్మమంతయు గడుపబడును మనకు జ్ఞానమును మతమును నేర్పి ఓర్పు క్షమయనెడి అభేద్యమైన కవచమును కలిగించి యీలోకమందు కఠినమయిన విఘ్నములలో ప్రవర్తించునట్లు చేసియున్నాడు మన మిక్కడనుంచి ఆయన శాశ్వతమయిన సహవాసమును అనుభవించుటకు మనము సిద్ధపరచబడుచున్నాము అందరమును ఆయనయెడల కృతజ్ఞతను కలిగియుందము ఆయన మనయెదుట నున్నట్లుగా భావింతము ఆయనతో సరియైన సహవాసమును కలిగి యుందము యీవిధముగా మన జన్మములను ధన్యములుగ చేయుదము ప్రేమయనెడు నేత్రములతో ఆయన పరిశుద్ధమయిన ప్రేమనుచూడుము అట్టివుపకారియు అట్టి స్నేహితుడును యింకెవరును యెట్లులేడో మనము వా

నికయి ప్రార్థించకపూర్వమే మన కిష్టమగు యెల్ల వస్తువులను యెట్లు
సమకూర్చునో మనము దానిగూర్చి కోరికను కలిగియుండక పూర్వమే
కోరతగిన యెల్లవస్తువులకును యెట్లు యేర్పాటులు చేయబడినవో చూ
చుము ఆయొక్కవైపున ఆయన అమితమయిన ప్రేమకును మరియొ
కవైపున యిచ్చట మానవ అల్పత్వమునకును యెట్టి గొప్ప తారతమ్య
ము ఇతరులవలన నిరీక్షించవలసినదానికి సహితము మనము మోసపు
చ్చబడుదుము బిడ్డవలె పెంచి మన ముసలితనమందు మన కండగా నుం
డునని వీక్షించెడివానివలన సహితము మనకు కష్టములు కలుగును నిజ
మయిన స్నేహముతో మన పూర్ణహృదయమును ఒక స్నేహితున కర్పిం
తుము వాడుదానిని పొందనప్పుడనేక విధముల బాధించును మన మె
క్కడ కృతజ్ఞతను నిరీక్షింతుమో అక్కడ మనము కృతఘ్నతతో నాదు
కొందుము యెచ్చట మిత్రత్వము నెదుగు చూచుచుందుమో యచ్చట శత్రు
త్వమును పొందుదుము ఈపాడులోకములో యిచ్చట మన మెవరి ప్రేమ
ను విశ్వసింపగలము మన మెవనియందు నిస్సందేహమయిన నమ్మకము
నుంచగలము సర్వసమర్థుడయిన పరమేశ్వరుని ప్రేమను యాధార
ముగా గొనినచో యీలోకము యొక్క యెల్ల కృతఘ్నతలను మించియుం
డగలము ఆయన ప్రేమయందే మనము స్థిరముగా తోచగించబడిన యె
డల ఆయొక్క మన మాదృష్టము నుండి తొలగినదై యుండెడిది ఎవరి నాధా
రముగా గలిగి మనము సహాయమును పొందగలము లోకమందలి యీదు
ర్బలులు యీనాస్తికులు వారి స్వవిషయములనుగూర్చి యోచనక
లిగియుండుదురు వారు యితరుల క్షేమముకొరకు కొట్లాడగలరు కాదు దు
ర్బలుల నాధారముచే నమ్ముకొనిన మన క్షేమ మెక్కడ ఈ పరిశుద్ధ స్థల

ముందు దేవుని ప్రేమస్వరూపతను చూతుము. ఆయన ప్రేమను వెదజ
ల్లుటవలన తక్కిన యందరి ప్రేమలయొక్క లోపములను తీర్చుచున్నా
డు. మన కేమికష్టములు కలిగియుండినను మనహృదయమందెట్టి దుఃఖ
ములుండినను మనమాయన సన్నిధానమునకుబోవుచున్నప్పుడన్నియు బాగు
పర్చబడును. మనము దేనినాధారముగాగొనబోయినను తుదకుమనము
దానియందు నిరాశులమైనచ్ఛేదము. అయితే మనజీవితమునకు శాశ్వ
తుడయిన స్నేహితుడు మనతోయెల్లప్పుడు నున్నాడు ఆయన నాధార
ముగాగొని మనము స్వతంత్రులమగుచున్నాము. స్వతంత్రతకి జనియిన
మానుషత్వము; అదియిప్పుడు సహితము మనకు భూషణమైయున్నది.
తదనంతరము దుఃఖమునుండియు, పాపమునుండియు, విడిపింపబడి మ
నము స్వేచ్ఛగలస్థితిని పొందుదుము అప్పుడు హృదయబంధములనుండి
విడిపడుటవలన ధన్యులమగుదుము. సంతోషముల తరువాత సంతోష
ములను, ప్రేమతరువాత ప్రేమను మనము పొందుచుందుము. మనము
శాశ్వతమైన అదృష్టమును పొందుచుందుము. మనయిన్ని ఆశలకు సదా
నమయిన ఆయన స్నేహమును విడచియుండవద్దు. ఆయన ప్రేమ నాధార
ముచేసికొనుము; యీప్రకారముగా అన్నిరోగములనుండియు, అన్ని
బాధలనుండియు స్వతంత్రుడవుకమ్ము. ఆయనపుత్రుడైన స్నేహితుడు
ను, మనము ప్రార్థించుదగిన దేవుడును, మన యిచ్ఛకు ప్రత్యక్షపు విషయ
మును అయియున్నాడు. ఆయనయందున్నపుడు దక్షిణమూచున్నస్లు ఆయనయా
న హృదయములయందు శాశ్వతముగా నుండియుండును మన హృదయ
ములనుండి సర్వదా విశ్వాసప్రేమ పాపాల ప్రవహింపులాగునను వు
దయలయీనసి యుటయే ఆయనకు మనప్రార్థనయైయున్నది. మనమా

కమునకు ఆయనతప్ప వేరుమార్గమేదియు లేదు. ఆయన ప్రేమయే అంతయు అయివున్నది. ఓహో! పరమాత్మా నీశాశ్వతత్వమునగా క్క ఆనందాంబుధి నాయాత్మ నోలలాడించును. నీవుత్కృష్టేచ్ఛతో యెల్లప్పుడును నాయిచ్ఛ యేకీభవించులాగున నీప్రేమాదృష్టియందు నాచూపునెల్లప్పుడును నిలచులాగున అనుగ్రహింపుము. నీకు విరోధముగా నేరముచేసినప్పుడు వెయ్యిశిక్షల పొందింపుము. అయితేయెప్పుడును నన్ను విడువవద్దు. ఓపరమమిత్రుడా! నీవుదప్ప మాకు వేరుగతి లేదు.

6వ ధర్మోపదేశము.

“నతత్రసూర్యోభాతి నచంద్రతారకం। నేమావిద్యుతోభాంతి కుతోయమగ్నిః। తమేవభాంతమనుభాతిసర్వం। తస్య భాసాసర్వమిదంవిభాతి”

పరబ్రహ్మము సూర్యునిచేత ప్రకాశింపచేయబడదు చంద్రనక్షత్రములచేతను విద్యుల్లతలచేతను ప్రకాశింపజేయబడదు. ఈఅగ్ని యేమిజేయగలదు సమస్తమును దాని ప్రకాశము ననుసరించియే ప్రకాశించుచున్నది దాని ప్రకాశముచేతనే ఈసమస్తమును ప్రకాశింపుచున్నది

ఓఋషిశ్రేష్టుడా! ఎవని మానసాగోచరమాయున అనంతస్వభావ

క్షము అనిర్వాచనీయమో ఎవనిని భక్తిగలిగి సత్యులగుజ్ఞానులు ప్రత్యక్షముగ దర్శించెదరో అట్టి ఆనందమే స్వరూపముగాగలిగిన అవినాశయుడగు పరమేశ్వరుని నేనెట్లు తెలుసుకొననగునని, శిష్యుడు తనగురువు నడిగెను. నేనచ్చట ఆయనను వెదకవలెను? ఎవరాయనను తెలుపగలరు? సూర్యుడాయనను తెలుపజాలడు చంద్రనక్షత్రములును విద్యుల్లతను ఆయనను తెలుపజాలవు. అంతనెట్లు యీ భూమియందలి అగ్ని ఆయనను తెలుపగలదు? అని గురువుజవాబుచెప్పెను. అచ్చట సూర్యుడును చంద్రుడును ప్రకాశించవు అచ్చట అవియన్నియు అంధకారమైయున్నవి. ఆత్మయొక్క జ్ఞానప్రకాశము మాత్రమే ఆయనను తెలుపగలదు ఆత్మయొక్క జ్ఞానప్రకాశముచేత మాత్రమే యీసత్యతేజము తెలుపబడగలదు. ఆప్రకాశముముందర సూర్యకాంతియు చంద్రకాంతియు మరుగుపరచబడును ఆత్మయొక్క జ్ఞానప్రకాశమువలన మాత్రమే యీదివ్యతేజస్సుయొక్క ప్రభను కొంచెము కొంచెముగా చూడగలము ఆత్మప్రకాశమననేమి? పూర్ణమయిన అంతర్దృష్టిచే నీహృదయమందు నీచూపు నిశ్చలముగాచేయుము; అంతటనీవు ఆత్మప్రకాశమననేమియో యెరిగెదవు. సూర్యచంద్రులస్తమించి నిప్పుచల్లార్చబడిన తరువాత యింక నేయితర వెలుగు నిలచియున్నది? అదియే ఆత్మయొక్క ప్రకాశమైయున్నది. దానిని ప్రత్యక్షముగ తెలిసికొనుటకు ప్రయత్నింపుము. సూర్యుడస్తమించినందున యిప్పుడు సూర్యప్రకాశమేమియు లేదు. చంద్రకాంతి యిచ్చటలేదు. మనయెదుట అగ్నిప్రకాశమును మాత్రమే కలిగియున్నాము. ఈవెలుగంతయు ఆర్పబడెననియు యిచ్చటంతయు అంధకారమనియు నీమనస్సులో భావింపుము. అట్టి విషయములో యీదీపములచే వెలిగెడి యీప్రార్థనామందిరమునందు

మనమిప్పుడు చూచుచున్న యీయీశ్వరప్రజను సలిపెడి పరిశుద్ధుల ఆకారములను చూచుటకు మనమశక్తులముగాము. ఈమందిరము యి ప్పుడున్నంత నిశ్శబ్దముగనుండి పరమేశ్వరునియందు మన మానసముల నిశ్చలముచేసి ఆయనస్తోత్రములను మనమిప్పుడు వినుచుండినంత నిశ్శబ్ద ముగానుండినట్టియున అంతటయీఅంధకారావృతమై నిశ్శబ్దమయినమం దిరమునందు మనమున్నస్థితికిని మన హృదయములయొక్క ప్రకాశ ము అర్పబడకు అంతట ప్రతివాడును తనను తాను చూచుకొనుటకు శ క్తిగలవాడగును. హృదయప్రకాశము అంధకారమునందు యొక్క వ ప్రకాశముగలదిగా యగును. ఆఆత్మతేజముతో సర్వము యొక్క ప్ర కాశముకూడ తెలుపబడును. ఆత్మయొక్క అజ్ఞానప్రకాశముతో దా నికారణభూతుడును ఆధారభూతుడును సృష్టికర్తయును బ్రహ్మాండస్వామియు(నగు) సర్వ జ్ఞుడును అగు శాశ్వతత్వము స్వరూపముగాగలిగిన యీశ్వరుడు తెలుప బడును. సూర్యుడును చంద్రుడును తెలుపజాలనిఆయనను ఆత్మయొక్క జ్ఞానప్రకాశముమాత్రమె తెలుపును బాహ్యప్రకాశమువలన ఆయన ను చూడగోరువాడుబుద్ధిహీనుడై యున్నాడు. అంతర్యమందలి పరమాత్మ హృదయమందుచూడబడవలెననియు హృదయమందుఆయన వెదుకబడ వలయుననియు యీజ్ఞానము యొవనికిలేదు? సృష్టియందుఆయన జ్ఞానము యొక్క నీడనుమాత్రమె మనము చూచుచున్నాము. అయితే ఆయన జ్ఞానప్రకాశమును హృదయమునందు చూచుచున్నాము.

ఆయన ప్రవర్తించుచున్నవాడగుచుండగా సమస్తమును ప్రవ ర్తించుచున్నది. అన్నివస్తువులును ఆయన ప్రవర్తనము యొక్క నీడ యైయున్నది యీయనతేజము హృదయమందున్నది. హృదయమందు

మున్నది. ఈక్షణమాత్రమైన ఆనందము ననుభవించినందువలన ధన్యుల మని మనమనుకొనుచున్నాము. అయితే మనమా యానందమునధిక కాలము నుభవించుచున్నయెడల మనస్థితి యేమైయుండును; ఆస్థితిని పొందుట కు ప్రతిగా మనమేమి యివ్వజాలము? మనము మిక్కిలి దుర్బలులము; అందువలన ఇప్పుడు గొప్పయానందము మనయాత్మకు ముంచివేయును; ఇప్పుడు అది తొలఁగిపోవును.

అది శాశ్వతమైనచో ప్రపంచము కొఱకు ఆకర్షణ యేమైన యుండునా? ఈక్షణికమైన ఆవిర్భావమును జూచి మనజన్మమంతయు సా ర్థకమగుచున్నది. సూర్యునివలెనే ఆయన శాశ్వతఆవిర్భావమును మన ము గాంచినప్పుడు మన మెట్టి ఆనందమును పొందకూడదు? ఆక్షణికానం దము ననుభవించుటచేత మనబాధలన్నియు తొలగించబడుచున్నవి; శా శ్వతత్వముయొక్క అల్పలేశము ననుభవించుటవలన మనఆత్మలు ప్రపం చమంతయు దుమ్ముధూళిగను లక్ష్యపెట్టనంత బలమును సంపాదించుకొ నును. దైన్యభావము వదులుకొనుటయు ప్రకాశించుటయు మనమిప్పుడు జూచుచున్నాము తెరవెనుకనుండి వెలువడు బాలభానునివలె. అప్పుడు దేవు డు సర్వదా హృదయమునందు ఆవిర్భవించియుండును. సూర్యకిరణ ములు యెల్లప్పుడును మనమీదపడులాగున ఆయన ఆవిర్భావమును స ర్వదా జూచుచుందుము. మనమాబోధ నిష్ఫలము చేయుచున్నాము మన ఆత్మయందు పరమాత్మ ఆవిర్భావమెంతసత్యమైనదో, ఆయనతో మన ఐక్యమెంతకాలమున్నదో ఆయనకొఱకు మనము స్వార్థము నెంతవఱ కు త్యజించితిమో మనముకనిపెట్టుచుండవలెను. మన మెంత ధనమును గౌరవమును జనసమ్మతమును, అధికారమును కలిగియుంటిమో మన

ము విచారింపనవసరములేదు. ఇట్టితలంపులయందు జీవితమును వ్యర్థగా పుచ్చుటవలన ఫలితమేమి? మరణకాలమందు ఇవన్నియు వ్యర్థములును అజ్ఞానాంధకారా వృతములును అయివున్నవి. అయితేయెంత ఆశాశ్వతమైశ్వర్యమైనధనమునుకూడబెట్టి మోహించారింపుము. నీవాద్రవ్యమును సంపాదింపగలిగిన అన్నివస్తువులును నీకులభ్యమగును. కాని యీ లోకమందలి దుస్స్వభావులకుమాత్రమట్లుకాదు. ఎంతచులకనగా మానవులు నీతిని నిరాకరించి యీవ్యర్థవిషయములకై వెదకుచుందురు. కొంచెము జనసమ్మతమును, కొంచెము గౌరవమునుపొందుటకు వారిట్లు యీశ్వరుని విడుచుచున్నారు. ఓహో! ఎంత ఆశ్చర్యము! అయ్యో! వెట్టిభ్రమత! వారు దీనినిగ్రహింపరు. వారొకవేళగ్రహించినను భ్రమత వారినాశ్రయించి సత్యము తెలిసికొనకుండ చేయును ఆశాశ్వతమైన ధనమును, ఆసర్వకాలమందుండెడి అస్పృష్టమును సర్వదా అనుభవింతుమనెడి ఆశయందు నీవేల ఆనందింపకూడదు? దాని కొం.. లోకములోని సంతోషములను; దుఃఖములను, సుఖములను నీవేలనిరాకరింపకూడదు. సూర్యునిగాని చంద్రునిగాని తెలుపజాలని ఆయన ఆవిర్భావమును సూర్యునివలెను చంద్రునివలెను మనము చూడగలిగినప్పుడు యిచ్చటసహితము మన యనుభవమునందొక చిహ్నమును కలిగి యుందుము. ఇట్టి మన స్థితి శాశ్వతమైనచో దుఃఖమేమి వ్యసనమేమి భ్రమతయేమిగణనగలవగును. దుఃఖములన్నియుఅనుభవింపబడగలవగును. దుర్బలదేహము బలముగలదగును. శక్తిహీనమయిన మానసము సామర్థ్యము గలదగును. ఓహో యీ ఆశయందేమి బలము

న్నది ముందు మనకు మార్గదర్శక మిదికాదా మన యనుభవమును ఆశయు ఒకే విధమున చూచుచున్నప్పుడు అంతట సందేహాంధకార మచ్చటనేమయిన నుండగలదా కోటి సూర్యులు తెలుపజాలని ఆయన మన యాత్మయందావిర్భవించు చున్నాడను నిది మన యనుభవమై యున్నది. ఆత్మయందలి ఆయన ఆవిర్భావము శాశ్వతముగా నుండుననునిది మన ఆశయై యున్నది. ఓసత్యుడయిన పరమేశ్వరుడా: నా హృదయమందు నీవు శాశ్వతముగా నుండునట్టి యీ ఆశను నీవే నాకు కలిగించుచున్నావు. గాన యీ యిచ్ఛ తప్పక నెరవేర్చబడును. అయితే నీసన్నిధానమందు ఆనందముతో నిండియుండగలుగునట్టియు శాశ్వతకాలము నీతోకూడ నుండగలుగునట్టియు ఆదినముకొరకు యెంతకాలము నేను వేచియుండవలయును? ఓపరమాత్మా నీయెదుట దీనత్వముతో నిలిచితిని యీ లోకమందలి ధనమునుగాని బిరుదులనుగాని గౌరవమునుగాని సంపాదించుటకు నేనిచ్చటకు వచ్చియుండలేదు. ప్రజలు నన్నెట్లు గౌరవింతురో వారి యధిక గౌరవమునకు నేనెట్లు పాత్రుడనగుదునో కనుగొనుటకు నీయెదుటకు రాలేదు. నా దుర్బలత యంతయు నా పాప సంపర్కములన్నియు నానుండి తొలగింపబడుటకు నీసహాయమును నేను వెదకుచున్నాను. ఓదీనరక్షకా నీశాశ్వతత్వముతో నేనెల్లప్పుడును నివసించులాగున యీ నా ఆశను యీ నా కోరికను అనుగ్రహింపుమా. నీ న్యాయమార్గమును అనుసరించుచూ పూర్ణ హృదయముతో నేను ప్రవర్తించులాగునను నీపరిపూర్ణ కరుణాదృష్టియందు నా ప్రేమాదృష్టి నిలుచులాగునను నీయిచ్ఛకు నాయిచ్ఛలోబడి సమస్త విషయములయందును నేను ప్రవర్తించునట్లును యీ నా ఆశను అనుగ్రహింపుము. ఇదియే నా ప్రార్థన. కోరుటకు నాకు యింక నేమియు లేదు.

7 వ ధర్మోపదేశము.

“ప్రాణోహ్యేషయః సర్వభూతైర్విభాతి” ఆయన సమస్త వస్తువులయందును ప్రాణమై ప్రవర్తించుచున్నాడు.

మన హృదయములయందే దేవుని ప్రకాశమయిన స్వరూపము గలదనియు ఆ ఆత్మ తేజము వలన సత్యప్రకాశము తెలుపబడుననియు చంద్రనక్షత్ర విద్యుల్లతల ప్రకాశము ఆయనను తెలుపజాలదనియు అపరిశుద్ధమై నిరాకారమై పరమాత్మ ప్రకాశమానమైన హృదయపంజరములయందు నివసించుచున్నాడనియు, ఆయన మిక్కిలి అంతరంగ్యుడును, ప్రియతముడును అయిన దేవుడనియు, మన ఆత్మయందీ సత్యము స్థిరపరచబడినది. ఇచ్చట ఆయనను ప్రత్యక్షముగా చూడుము. ఈ పరిశుద్ధమైన దేవాలయమునందు ఆయన ఆవిర్భావమును నీవు చూడకుండిన, నీవు యిచ్చటకు వచ్చినప్పటియంత వ్యర్థహృదయముతో నీవు తిరిగి వెళ్లిన నీవిచ్చటకు వచ్చుటవలన ప్రయోజనమేమి? ఆయన ఆవిర్భావము నిచ్చట చూచుటవలన పరిశుద్ధపరచబడుదుము. ఈ ధర్మోపన్యాస మిచ్చట తరుచుగా చేయబడుచున్నది; ఆ పరమాత్మ మన హృదయమందలి యంతరాత్మయనియు, హృదయమందు ఆయన ప్రకాశమానమయిన స్వరూపము మనము చూడగలమనియు, మనది త్రము వచ్చినంతవరకు స్వాగా బోధింతము; అయినను అది యవసరము కాజాలదు. ఆసత్యము నిచ్చట యనుభవమునకు తెచ్చుకొనుము. “ప్రాణోహ్యేష”

పరమాత్మయనెడు జ్ఞానసూర్యదేవునియందు తనకు తాను ఆవిర్భవించుకో అట్టి పరిశుద్ధునకు ఆయన జీవమై యున్నాడు. తన ఆత్మ

యందు వెలింగెడి సత్య జ్ఞానములయొక్క తేజమును చూచువాడు పరమేశ్వరుడు ప్రాణమనియు, మరణాకృతి కాదనియు, ఆయన శాశ్వతత్వమనియు, జీవమే యనియు తెలిసికొనును. మన దేవుడు నిద్రించెడు దైవము కాదు. ఆయన ఎరుకగల జీవించుచున్న యీశ్వరుడు. ఆయన ప్రాణము. ఆయన సృష్టికి ప్రాణము; అంతేకాదు ఆయన ప్రాణమునకే ప్రాణము. ప్రాణమే స్వరూపముగాగల ఆస్తోత్రార్హుడయిన పరమేశ్వరుని మన హృదయమునందు ప్రత్యక్షముగ చూచునప్పుడు మాత్రమే నిజమయిన ఆరాధన అయివున్నది. ఆ ఆరాధన కాలములో మన మాయనను చూడనట్లయిన నిజమయిన భక్తితో ఆయన నెట్లభినందింపగలము? భాష్పనేత్రులమై ఆయన నెట్లు ప్రార్థింపగలము? మనమెప్పుడయినను శవములతో సంభాషింపపోవుదుమా? శాశ్వతత్వమును ప్రాణమునే స్వరూపముగాగల ఆయన ఆరాధకులము మనమయినచో కొయ్య, రాతి. మట్టి విగ్రహములయందు చూడబడ గలిగిదానికంటె అధికముగ చూచుటకు శక్తివంతులము కాజాలమా? ఆయనప్రకాశమానమయిన స్వరూపమును సర్వదా చూడవలయునను నిదియే మనప్రార్థన; ఆయన నారాధించుటకు పోవున్పుడు ఆయన పరిశుద్ధ పదములయందు భక్తిపుష్పముల సమర్పించునప్పుడును, ఆయన స్తోత్రపాఠముల పాడుటవలన మనజన్మములను ధన్యములుగ చేయ నిచ్ఛగించునప్పుడును, మన మాయనను చూడకుందుమా? మనమా పరిశుద్ధ జ్ఞానతేజస్సును ప్రత్యక్షముగ దర్శింపకుండిన, మన మానసమెట్లు, ఆయన వైపునకు త్రిప్పబడును, ఆయనదృష్టి మనపయి ప్రసరించుటను మనము చూడకున్న మన ప్రేమాప్రవాహము మెవనిమీద ప్రవహించును. కాదు: ఆ

యున స్వరూపమును యిచ్చటచూడుము. ఆత్మ తేజమువలన ఆయనస్వ రూపమునుచూడుము. ఆయన అందరికిని పాత్రుడు ఆ సర్వవ్యాపియైన శాశ్వత పురుషుడు భౌతిక ప్రపంచమునందును, అన్ని ఆత్మల యందును కలిసి మెలసి వున్నాడు ప్రేమాపుష్పములను ఆయన కర్పించుటకును యెప్పుడును మానకుందుముగాక? ఇది మన ఘనమయిన ఆశ్వమైనచో నిశ్చయముగా నెరవేరును. ఇప్పుడేమి సంభవించుచున్నదో చూడుము. ఆయనకొరకు మన ఆశ వృద్ధిపొందించినకొలదిని ఆయన మనయందు తనంతట తాను ఆవిర్భవించుచున్నాడు ఈ తేజో కిరణములలో ఆయన ప్రకాశము వెలుగుచుండుటను మనము చూతుము ఆ అనిం ద్యపురుషుని స్వరూపమును మన హృదయములయందు మనము చూచుచున్నాము. ఆయన మన స్తోత్రార్హుడయిన దేవుడు; ఆయన జాగరూకుడయి జీవించుచున్న దేవుడు; మన దేహము ఆయన ఆలయము. ఆయనఅచ్చట యెల్లప్పుడునునివసించుచున్నాడు. అహో! మనకెట్టి స్వాతంత్ర్యమేమి! మన మాయనను చూచుటకు యెంతటి కష్టముల నకు పోనవసరములేదు? పరిశుద్ధ స్వరూపుడయినను దేవుని అభినందించుటకయి పోవుట కిచ్చగించు నప్పుడు మన ఆత్మయందే ఆయన తన ను తాను తెలుపుకొనుటను మనము చూతుము. సూర్యునికంటెను, చంద్రునికంటెను. అడవియందలి గొప్ప వృక్షముల కంటెను, మన ఆత్మ ఆయనకు ప్రియతమమయిన వాసస్థానమయియున్నది; జ్ఞానము, శాశ్వతత్వము స్వరూపముగాగల ఆపురుషుడు నిశ్చయముగా సర్వదా అంతటను నివసించుచున్నాడు. ఆయననుండి వేరుపడిన సమస్త వస్తువులు

ను మృతతుల్యములుగా జూతుము. ఆయనతో సంబంధింపకున్న అన్ని వస్తువులును మృతమయినట్టుగాను, వునికిలేనివానివలెను కనబడును. ఆజీవముయొక్క ఆ స్తికతవలన సమస్తవస్తువులును జీవించుచున్నవి.

"చేతనం చేతనానాం"

ఆయన ప్రాణులకు ప్రాణః ఆప్రాణముయొక్క అవిర్భావము వలన సమస్తవస్తువులును ప్రాణముగలవి యగుచున్నవి ఆయన జీవ స్వరూపమును గ్రహించుటవలన యీసృష్టి ఆ స్తికతను కలిగి యున్నది. అశాశ్వతత్వము నాధారముగాగొని శాశ్వతత్వమునకు హక్కుదారుల మగుచున్నాము. శాశ్వతత్వమునకు మనము పుత్రులమై యున్నాము. కావున శాశ్వతత్వమునకు వారసులము. ఈ ప్రాపంచక బంధములలో తగులుకొనినంతకాలము మరణమునకయి బంధింపబడుచున్నాము, అం తకాలము. మృత్యుదేవత కౌగలలో మనము ప్రవేశించుచున్నాము. భూ లోకమందన్నియు మరణ స్వరూపములు శాశ్వతత్వముయొక్క జాడ యెచ్చోట నేమియు లేదు. లోకము మరణ స్వరూపము. యీశ్వరుడు శాశ్వతత్వమునకు నివాసము. ఆయనతో మనసంబంధము కలిగిన క్షణ మే లోకమునకంటె అతీతమై వున్నతమయిన పరమాత్ముని నివాసము ను మనముచూతుము.

అంతట మనము తక్షణమే యిట్లుపలుకుదుము "యా యేతత్ వి దురమృతాస్తే భవంతి" యివన్నియు శాశ్వతత్వము గలవి యగునని యి

చ్చుట తెలుసుకొనము. ఆశవముతో తనను చేర్చుకొనినపుడు మరణా మునకు భయపడము. వాడు శాశ్వతత్వమును పొందుటకు నిశ్చయ పర చుకొనును. మన ఆత్మ ఆయనపీఠము; ఆయన మన స్తోత్రపాత్రుడ యిన దేవుడు? మన ఆరాధన బాహ్యమయినది కాదు? కాని, అంతరం గికమయినది ఓహో! మన ఆత్మలయందు యీశ్వరుని ఆవిర్భావము ను మనము జూచునప్పుడు మనమెట్టి యానందము ననుభవింతుము! ఆయనను దర్శించు నిమిత్తము కొందరెంతెంత కష్టముల పొందుచు న్నారు కొందరెట్టి కఠినవ్రతములచే తమశరీరములను శోషిల్లజేయుచు న్నారు? వారు తమయాత్మలతో దేవునికుండు సంబంధమును గుర్తెరు గరు. వారు బాహ్యకర్మలవలన ఆయనను వెదకెదరు కావున వారు ని రాశులయి మరలెదరు. కావుననే బ్రహ్మ మతమందిట్లు చెప్పబడి యున్నది.

“యోవా ఏతదక్షరం గార్గ్యవిదిత్వాఽస్మిన్ లోకే జుహోతి యజతే తపస్తప్యతే బహూనివర్ష సహస్రాణ్యంతవ దేవాస్య తద్భ వతి” ఆయనను తెలియనివాడు వెయ్యిసంవత్సరములు యజ్ఞములను తపస్సును చేసినప్పటికిని దాని కంతమును శాశ్వతమయినప్రతి ఫలమును పొందజాలడు, పాలింపచని విషయములచే వాడు బంధింపబడును.

దేవునిమీద మన హృదయమును శాంతచిత్తముతో నిలిపిన క్షణమున మన యదృష్టమునకు అంతమెక్కడ? మన ఆత్మలయం దావిర్భవించిన పరమేశ్వరుని మనము సులభముగా చూడగలము. ఆ

యొక్క అస్తిత్వమునందలి అవిశ్వాసమునుండి మనలను ఆయన అనుగ్రహామృతములచేత విడిపించుకొని ఆయన సంతతను జూచునప్పుడు మనము పాపములను వదులుదుము, ఆయన అస్తికతయందలి అపనమ్మకమంతటినుండియు తొలగి సత్యజ్ఞానానందస్వరూపుడయి ఆ శాశ్వతుడయిన పరమేశ్వరుని నేను ప్రత్యక్షముగా తెలుసుకొనునప్పుడును ఆయన దృష్టి నా నేత్రములను కలుసుకొనుచున్నట్లు నేను జూచునప్పుడును ఆయనకును నాకును సమీప బాంధవ్యముండినప్పుడును ఆయనకును నాకును మధ్య వేరుపరచునట్టి భేదియు లేనప్పుడును, ఆయన నాతండ్రి, నేనాయన పుత్రుడను, ఆయన నాగురువు, నేనాయన శిష్యుడను, ఆయన నాతల్లి, నేమ ప్రియమైన పదార్థమును, అంతట నేను నాహృదయమందిట్లు చెప్పగలను "త్వంగ్ యప్ పితాయోస్య లోకం అపిదితాయాః పరిజ్ఞానో అస్తి" లోకముయొక్క అంధకారపు హద్దులను మించి నడిపించెడినీవు మాతండ్రివి, అంతట నేను నిష్కపటముగా యిట్లు ప్రార్థింపగలను.

"నా తేనపుత్రాః రచనస్వశ్రీతః పసిరక్షాంచసితే మువాయితిః" తల్లివలె రక్షింపుము. మాకు అభివృద్ధిని జ్ఞానమును దయచేయుము

పరమేశ్వరుని అర్థము గ్రహించెడి తండ్రివలెను జ్ఞానమునుదయచేయు గురువువలెను ప్రేమను కనుపరచెడి తల్లివలెను యివన్నియు చేరినవానిగా మనమాలోచించునప్పుడు ఆయన ప్రేమను పొందుచుండగా ఆయనయందెంతబలమయిన నమ్మకము మనకు కలుగును! ఆయన మనలను చూచుచున్నాడనియు ఆయన మనలను జ్ఞాపకము వుంచుకొనుచున్నాడనియు ఆయన మనలను ప్రేమించుచున్నాడనియు, ప్రేమభావ్య

ములను విడుచుచుందుము. మన యాలోచనలన్నిటితో యాఅన్నితలం పులను యేకమొప్పను మనయందు నూతనజీవము పట్టునుఆయనను పొందినతరువాత అన్ని మహాత్మ్యములును మనకు తెలసినవగును ప్రాపంచికవాయు యింక లేదు. మన నేత్రముల ప్రసరింపజేసినపుడు సమస్తమును ఆయనతో నేకీభవించునపుడు చూతుము. మన స్వదేశములోనయినను లేక పరరాష్ట్రములోనయినను యెల్ల ప్రకాశములను ప్రతిస్థితియందును ఆయన మహిమను మనము కనుగొందుము.

"ప్రాణో మేష యాసర్వ ఉదయర్విభాతి" ఆయన సమస్త వస్తువులయందును ప్రాణము ఆవిర్భవించుచున్నాడు. "విశ్వతశ్చక్షురుత విశ్వతో ముఖో విశ్వతో హస్తయుత విశ్వత తత్పాత్" ఆయన నేత్రములు లోకముమీదను ఆయన ముఖము లోకము వయిపునకును, ఆయన హస్తములు లోకముమీదను ఆయన పాదములు లోకముమీదను వున్నవి.

ఆయన నేత్రములు నామీద నున్నట్లుగానే అవి సృష్టిమీదనున్నవి. వృక్షవర్ణమునందును పక్షిరెక్కలయందును సముద్ర గాంభీర్యమందును పర్వత ఘనమునందును ఆయనహస్త మంతటనున్నది ఆయన శక్తిస్వరూపము ప్రతిభూతమునందును కలదు ఆ ప్రాణముయొక్క అస్తికతవలన లోకము జీవించుచున్నది. సమస్త నిర్మాణములయందును ఆయన జ్ఞానమును, ప్రతికార్యమందును ఆయనమంగళస్వరూపమును సృష్టియందంతటను ఆయన ప్రేమయు గోచరించుచున్నవి. దుఃఖముతోడను రోగముతోడను మనము కూడియున్నప్పుడు ఆమాత్రు ప్రేమయం

దు శాంతమును బొందుదుము. ప్రాపంచిక ప్రేమయందు నిరాశులమయినప్పుడు ఆయన ప్రేమయందు మగ్నులమగుదము. ఆయన జ్ఞానము, ఆయన ప్రేమ, ఆయన శుభమంగళస్వరూపము సృష్టియందంతటను ప్రతిచోటను వున్నవి ఓహో! నేనిప్పుడేమి చూచుచున్నాను? నేనెక్కడవున్నాను? నేను భూభాగములయందు లేను; స్వర్గప్రదేశములయందు లేను; దైవమహిమయొక్క అఘనమయిన స్థానమునందు నివసించుచున్నాను. ఈ యానందము నంతయు నా మానసమిక యేమాత్రమును భరింపజాలదు. నా కార్యము లేమి తెలుపగలవు?

---

8 వ ధర్మోపదేశము.

" ద్వాసుపర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిషస్వజాతే। తయోరన్యః పిప్పలం స్వాద్వత్ త్యనశ్నన్ అన్యో అభిచాకశీతి " ఒకే వృక్షమును నాశ్రయించుకొని కలిసి ఒకదానికొకటి స్నేహితులుగానున్న రెండు చక్కని రెక్కలుగల పక్షులు కలవు; ఒకటి రుచ్యములగు నా ఫలములననుభవించుచున్నది; రెండవది యనుభవించక కేవల సాక్షీభూతమయియున్నది.

మానవాత్మయు పరమాత్మయు ననెడి రెండు చక్కని పక్షులు గలవు. పరమాత్మయొక్క సౌందర్య ప్రతిబింబమువలన మానవాత్మ సౌందర్యము కలదగుచున్నది. జీవాత్మయు పరమాత్మయు దేహమనె

డి యొకేవృక్షము నాశ్రయించుకొని యున్నవి. అవి సర్వదా కలిసియున్నవి. పరమాత్మ ఆధారముగను జీవాత్మ ఆధేయముగా నున్నవి. అవి రెండును ఒకటికొకటి స్నేహితులయి వున్నవి. పరమాత్మ ప్రేమాధారముచేత జీవాత్మను పెంచుచున్నది. జీవాత్మ తిరిగి పరమాత్మ యొక్క మంచికార్యమును భూమియందు చేయుచున్నది. దీనికొరకు అవి ఒకదానికొకటి స్నేహితులయి వున్నవి. వానిలో నొకటి ఫలముల ననుభవించుచున్నది. జీవాత్మ దైవకార్యమును నెరవేర్చునప్పుడు జన్మసౌఖ్యములన్నిటి ననుభవించుచున్నది. రెండవది యనుభవింపక చూచుచు మాత్రమున్నది. పరమాత్మ తన ఆధీనులగు నబిడ్డలు ఆనందాంబుధిలో లలాడుచుండుటను సాక్షిభూతముగా జూచుచు దానివలన తలిదండ్రుల మాదిరి తృప్తినొందుచున్నది. జీవాత్మకును పరమాత్మకును గల యిదియొక విధమయిన సన్నిహిత సంబంధము ఒకటి ఫలములననుభవించుచున్నది రెండవది వానిని సమకూర్చుచున్నది. జీవాత్మ పరమాత్మ కరుణావృష్టిచే కురిపించుచున్న సౌఖ్యములను కృతజ్ఞతతోడను, విధేయతతోడను అనుభవించుచున్నది. జీవాత్మ పరమాత్మనుఆధారముగాగాని స్వేచ్ఛగా ప్రవర్తించుచున్నది. ఆత్మయొక్క స్వాతంత్రియము నుజూతుము. అది యేవిధమునను నొవరికిని లోబడదు. ఆత్మ యొక్క స్వాతంత్రియమందు యెట్టి సౌఖ్యమున్నదో ప్రతివానికి దెలియును. మన మప్పుడప్పుడు ఆత్మను అస్వాతంత్రియమయిన దానిగా కనుగొనుచుండెడి ప్రపంచమాదలియ నేకవిషయములలోను అసంఖ్యాకములయినస్థితులలోను దాని ఆంతర్యస్థితి యింకను స్వాతంత్రియమైనదై యున్నది స్వాతంత్రియ మనెడి అదృష్టమే దాని సౌఖ్యమంతయు అయివున్నది దాని స్వాతంత్రియమే

దానిదుఃఖమాంతయుఅయివున్నదిఅయితే దేవునియందు విధేయతగలజీవాత్మ కెట్టిసౌఖ్యముగలదో జూడుము. దానిసౌఖ్యముఆయనస్నేహితుడునుఆయనకయి వేచియుండువాడును, ఆయనసేవకుడును, ఆయన ఆరాధకుడును అయి వుండుటలో నున్నది. దాని యిచ్ఛను పరమాత్మ యిచ్ఛకు లోబరచి ప్రవర్తింపగలుగుట యనునదే దానిఘనతయైయున్నది. ప్రాపంచిక విషయములనుండియు, యిచ్ఛాకర్షక సుఖములనుండియు స్వతంత్రస్థితిని పొందుట యేల కోరబడదగినది? ప్రాపంచిక బంధములనుండి విడిపించుకొని దేవునికి పూర్ణవిధేయులమయి యుండుటయును మనము సర్వదా ఆయన పాదములవద్ద నివసించుటయును, ఆయన ఆరాధకులవలె మన మాయనను పూజించుటయును, ఆయన సదుద్దేశముల పూర్తిపరుచున దంతయును, మనము సంతోషముగా చేయుటయును యనెడి దీనికొరకు మాత్రమే మోక్షమనగా బాధనుండియు, దుఃఖమునుండియు, ప్రాపంచిక బంధములనుండియు విడిబడుటమాత్రమే యైయునచో, ఆ స్థితియందు దేవుని స్తోత్రము చేయుటకునుపూజించుటకును ఆయన సత్కార్యములను నెరవేర్చుటకును మనకు స్వాతంత్ర్యములేకుండిన ఆజడస్థితియందు మనమేమి చేయుదము? ఆత్మసౌఖ్యము దేవునికి లోబడుటలోనున్నది దాని ఘనత ఆయన ఆరాధకుడగుటలో నున్నది. ఆయనను స్తోత్రించి పూజించుటకును ఆయన సత్కార్యములను నెరవేర్చుటకును, అది హక్కుగలి యున్నదను నదియే అన్నిటికంటెను యెక్కువయినదాని యదృష్టమైయున్నది.

మనకు ప్రభువును, దైవమును, ప్రాణదాతయు అయిన ఆయన

వు మన స్నేహితుడయియున్నాడు. ఆయనయందు మనకుండు వీక్షణముల ప్రేమను, ఆయన ప్రియముఖమును జూడగల్గుటవలనను, మన జన్మ సార్థకమయినది. ఆయన మనలను ప్రేమించుచున్నాడు. మన ప్రేమను ఆయన నిరీక్షించుచున్నాడు. ఆయన ప్రేమనుజూపుటవలన మన ప్రేమను ఆయనవయిప్పుడు ఆపేక్షించుకొనుచున్నాడు. ప్రేమ పూరితమయిన నేత్రములతో ఆయన మనవంక చూచుచున్నాడు. ఆత్మాభివృద్ధిని కలిగించుచున్నాడు. నూతనానందమగ్నునిగ చేసి ఆయన తన యిష్టమున కాపేక్షించుకొనుచున్నాడు. మన ప్రేమను ఆయన కిచ్చుటవలన ధన్యులమగుచున్నాము. కావున జీవాత్మయు పరమాత్మయు రెండును ఒకదానికొకటి మిత్రులయియున్నవి. మన అల్పయింద్రియములవలన పొందెడి సుఖములకు సహితము మనము హద్దు పెట్టలేము. జ్ఞానధర్మ ప్రేమానిధియగుదానినుండి ప్రవహించు నిర్మల సుఖములను మనమెట్లు గణన చేయగలము? యీ ప్రేమ, యీజ్ఞానము, యీ ఆనందము, క్రమాభివృద్ధినొందుచుండుటకు మనము చూచునప్పుడు మనము కృతజ్ఞత నెట్లు కలిగియుండగలము? నా స్వలాభమునకే నాకృతజ్ఞత యభివృద్ధి నొందుచు హద్దుల నన్నిటిమీరి ప్రవహించునపుడు సమస్తమునకును దేవునికి కృతజ్ఞత జూపవలసియున్న యేమాటలు తెలుపగలవు? దేవునికి నాయందుగల ప్రేమనుగూర్చియు, నామీద ఆయనకుగల కరుణాదృష్టిని గూర్చియు, చెప్పుటకు మాటలు అసమర్థమయినవైన దీని నాలోచించునప్పుడు నామానసము నిర్విణ్ణమయినదయిన, యీ అనంత సృష్టియందలి అసంఖ్యాకములగు జీవకోటులపై బరుపుచున్న దేవుని ప్రేమను, కరుణను, నమ మానసమెట్లు గ్రహింప గలదు? అందరును సర్వసోదరి బంధమున

యోగ్యముగ మనమిచ్చుట యనుభవించుచున్న ఆయన నిర్హేతుక జాయమాన కరుణాళుత్వమునకు మన మేమాటలవలన మన మేమానసిక శక్తులవలన, మన మేవిధమున పరమేశ్వరుని అభినందింప గలము? దేవుడింకను మన స్నేహితుడయియున్నాడు మన మిట్టి గొప్ప స్వాతంత్ర్యము కలిగియున్నాము? దేవతలకు దేవుడును, రాజులకు రాజును. అయిన పరమేశ్వరుండు తనదృష్టిని మనమీద నిలిపియున్నాడు. ఆయన తనదృష్టిని మనమీదుంచుటయే గాక ఆయన మన స్నేహితుడుకూడా అయియున్నాడు. ఉన్నతస్థితియందుండు పురుషుని మన స్నేహితుడని పిలుచుటకు మనము సందేహింతుము అయితే ఆఘనుడగు యీశ్వరుని మన స్నేహితుడని పిలుచుటకు మన మెప్పుడును వెనుతీయము. అవును, దేవతలకు దేవుడగు ఆయన ప్రేమయు మన ప్రేమయు నేకీభవించుటవలన మన స్నేహితుడయి యున్నాడు. ఆయనకు విధేయులమై యుండుట మన సంతోషమయి యున్నది. మనలను కాపాడువాడుగా నుండుట ఆయన కోరికయై యున్నది. ఆయనను మనము మన ప్రభువునువలె సేవించుచున్నాము. ఆయన మనలను తన సేవకులనువలె పోషించుచున్నాడు. మన మాయనను "ఓహో! నీవు మా ప్రభువువు మా ఆధారుడవు. మా స్తోత్రార్హుడగు దేవుడవు మా రక్షకుడవు మహా ప్రభువువై పురుషః" నీవు మా గొప్ప ప్రభుడవు" అని ఆయనను పిలుచునప్పుడు మన ప్రాణహృదయము దానికి "తథాస్తు" అని పలుకును మన హృదయములు పరమేశ్వరుని ముందు నిలప కుండిన దేవుని యెడల ఆశనుమన హృదయములు కలిగియుండకుండిన, మనమాటలును మనతలంపులును ఒకదానితో కటి యేకీభవింప జాలవు. సాధింపచక విషయముల

యందహర్నిశము మునిగియుండువాడు సహితము "సర్వేశ్వరశరణం వ్ర జేత్" అను వచనము స్మరించుకొను ఆధారుడవుచు స్వీకరించుడవును ఆయువు న్నావు అనెడి ఘనమగు యీ వాక్యము వినబడినట్టు యీర వారి పాపక ములు తక్షణమే నిర్మూలించును.

జీవాత్మకును పరమాత్మకును నెట్టి ఐక్యము కలదో చూడుము! దట్టమగుయున అజ్ఞానాంధకారముచే ఆవరింపబడియున్నను, ఆయన నామ మును వినినతక్షణమందు ఆగాఢాంధకారములో జ్ఞానతేజస్సు తనకుతా ను మెరయుచుండును. జీవాత్మకును ఆయునకును యెట్టి సన్నిహిత స బంధముకలదో నామము వలన నేను తెలుపజాలను! స సహవాసమునందు జన్మమును గడిపిన వాని కెట్టి యానందము క శ్వరనామము వలన గొప్ప విషయ వాంఛారాయణముల కఠినపా ము సహితము కరుగుచుండగా ఆ శాశ్వతానందు సర్వదా నోం యాత్మకెట్టి ఘనమగున స్థితియందుండవలెను! ఓ స్వామీ! పరికాశమును సర్వదా అనుభవించునట్టియు, ధన్యత్వము యెల్లప్పుడును నివసించునట్టియు, ఆకొండగాలి సన్నికాలము ను ననుభవించునట్టియు, వారిస్థితి యేమైయున్నది? వారికి యీయిహ ము పరసంబంధమైనది. వారిచ్చట సహితము దేవుని యనుభవించుచు న్నారు. ప్రాపంచికసుఖములలో మునిగియున్నవారు యీ మహాత్ముల జీవితముల మాదిరి వలన తమజన్మలను బాగుపరచుకొననిమ్ము. ఆ ప్రా పంచిక బంధములను ప్రాయశ్చిత్తములు దుఃఖములను కష్టములను పొందు టవలన వారిని వెతుకనిమ్ము. దేవుడు మానవులకు కష్టముకలిగించును.

వారికి క్రమమయిన మార్గమును త్రిప్పుటకుగాను ఆయన వారికి శిక్షించును. దేవుని వాక్యము వారలతో "నన్నెప్పుడు మరువవద్దు. నా కొమెడ కొగని వరములను అనుభవింపుము. అయితే నా రక్షణలోను నా ఆదరణలోను వుండుము" అని పలుకును. లోకమంతయు దాని పూర్ణ అభివృద్ధితో, ఆయననుండి మనము నిరాశులమగుదుమనెడి భయము నుండి, మనలను కాపాడజాలదు. మనమాయనయందు నిరాశులమైన పుడు సృష్టియంతయులోను మనదుఃఖమును పోగొట్టగల మట్టి ఆనంద మిచ్చుటలేదు. ప్రాపంచిక సుఖములకు యాశకై తృప్తిపడుచు సమర్థత ఆయన కలిగించియుండలేదు. ప్రాపంచిక సుఖములతో మనము తృప్తినొంది యుండగలిగిన యెడల ఆయన నిర్మలానందమునకై పూర్ణదృష్టి కలిగియుండము. ఈపనికే సుఖముతో దుఃఖముతోడను, అదృష్టమును దురదృష్టముతోడను, యేఅపాయమును లేని ఆ ప్రదేశముందు శరణుజొచ్చుటకు ఆశగలిగి యుండులాగున ఆయన మిళితము జేసియున్నాడు. ప్రాపంచిక విషయ కంటకములవలన పీడింపబడి శాశ్వతుడగు ఆయన శరణమునకయి ఆయనను ప్రార్థింతము. ప్రాపంచిక విషయాగ్నియందు మన దేహములు కమలి ఆయనచల్లని జీవజలమునకయి ఆశింతుము. ఆత్మాభివృద్ధితో పాటు విషయానందములయందలి ప్రీతి తగ్గినకొలదిని దేవునియందలి మనసంతోషము వృద్ధిపొందును. అప్పుడు ప్రపంచము దైవకార్యములు చేయు స్థలమైయున్నది. దేవుడు మన ఆనందమునకై యున్నాడు. మనమిప్పుడా స్నేహితునితో యున్నాము. ఆయనకు ప్రేమ భావముల నర్పింపుము. భక్తియనెడు కానుకను ఆయనకు దర్శించుము. ఆయనవద్దకు కృతజ్ఞతతో నిండిన హృద

యముతో వెళ్ళుము. నీకుగల సమస్తమును ఆయనకు కర్పించుటవలన నీజన్మను ధన్యముగ చేసికొనుము.

9 వ ధర్మోపదేశము.

"ఇహైవసంతో అథవిద్మస్తద్వయమ్। నచేతవేదీర్మహతీవినష్టిః యేతద్విదురమృతాస్తే భవంతి। అథేతరే దుఃఖమేవాపియంతి॥

మన మిచ్చటనుండగానే ఆయనను యెరుంగుదుము; లేనట్లయిన మన మజ్ఞానులము. మన నాశనము గొప్పది. ఆయనను తెలిసినవారు శాశ్వతులగుదురు; యితరులు అనగా ఆయనను యెరుగనివారు దుఃఖులగుదురు.

ఇచ్చటనుండగానే మనమాయన నెరుగుదుము; మన మాయన నెరుగకుండిన గొప్ప నాశనమును పొందెడివారమే. అప్పుడు మన దుర దృష్టమేమైయుండెడిది? లోకమంతా అంధకార బంధురముగ గన్పట్టెడి ది! కష్టములవలనను దుఃఖములవలనను మన మెచ్చటను విశ్రాంతి స్థలమును పొందకుండెడివారము. ఇచ్చట బాహ్యాంతర శత్రుశరములచే గ్రుచ్చుకొనబడి మనమేస్థలమునను నివృత్తిని పొందకుండెడి వారమే ప్రాపంచికాగ్ని మన దేహములనాత్మను సర్వదా కాల్చుచుండెడిదే; దానికి ప్రతిక్రియనేదియు కనుగొనకుండెడి వారము. అది అట్లయినచో బ్రతుకు మన కెట్టి భారమయ్యెడిది! అయితే దేవుని యనుగ్రహమువలన ఆయన

తనను తాను మన సంతోషముకొరకు ధారపోసికొనెను! దుఃఖభారముచే కృశించెడి మన హృదయములను ఆయన మనయందావిర్భవించుటవలన పునర్జీవింపచేయుచున్నాడు. మనమిప్పుడు సహితము దీని ప్రత్యక్షమయిన యనుభవమును కలిగియున్నాము మన దుఃఖము లన్నిటిని మనోబాధలన్నిటిని ఆయన ఆశ్రమమువలన మనమెల్లు మరచుచున్నాము! అట్లు ఆయన శాశ్వతమైన ఆత్మతో మనము కలసియున్నప్పుడు, దాని ఫలితమును అప్పుడక్కడనె యనుభవింతుము ఇది ప్రత్యక్షమయిన పర్యవసానము. దానికొరకు భవిష్యత్కాలమునకై వేచియుండవలసినదిలేదు. సంతోషము లన్నివైపులనుండియు మనమీద ప్రవహించుచున్నవి. ఆయన ఆరాధన ఫలములను సిద్ధముగా అనుభవించుచున్నాము; ముందుకు కనిపెట్టుకొని యుండవలసినదిలేదు. ఆయన ప్రత్యక్షముగా తనకు తాను ఆవిర్భవించుచున్నట్లు ఫలములను ఆయన తక్షణమే దయచేయుచున్నాడు! శాశ్వతకాలమయినను ఆరాధింపవలయుననెడి మన ఆశను ఆయన ప్రతి నిమిషమును తృప్తిపరచుచున్నాడు. ప్రతి నిమిషమును యీ ఆశ యెక్కువ ప్రకాశమాన మగుచున్నది. పాపభూయిష్ఠుల మగు మనమే యీ క్రింది అశాశ్వతలోకమున యిచ్చటనే ఆయన సహవాసము వలన గలిగిన సంతోషముల ననుభవింపుచుండిన అంతకంతకు ఉన్నతలోకములకు వెళ్లినకొలదిని ఆయనతో సర్వదా ఆనందింపగలుగుదుమని యెవడు సందేహింపగలడు. ఆయన ఆవిర్భావమును భవిష్యత్కాలమునందంతకంటె యెక్కువ ప్రకాశమానమైనదానిగా చూతుమనియు, సర్వదా ఆయన సహవాసము ననుభవింపగలమనియు, ఆయననుండి యెన్నడు వేరుచేయబడమనియు, ననెడి న

మ్మకమునందు మనమిచ్చట బలపరచబడుచున్నాము.

మనమాయనను నెరుగకుండిన గొప్ప నాశనమును పొందెదమిది వ్యారమే. ఇచ్చట స్వల్ప విషయములన్నిటితో కలవరపరచబడి మరణకాలమునందు సహితము ఏ యాశయు లేక, వృద్ధాప్యమువరకును మనము కృశించుచుండెడి వారమే. ఇచ్చటి ఖయిదీవలె మన హృదయముల యందు ఆ ప్రకాశకిరణ మొకటియైనను చొరకుండగనే మన దినములు గడపియుందుము అయ్యో! ఆయన నెరుగకుండిన మనము గొప్పనాశనమును బొందియుందుము; అయితే దేవుని కరుణను గుతికొంప్రము; ఇచ్చటనే ఆయనయందు మన సుఖములను పొందునట్లు ఆయన దయ చేసియున్నాడు. శాశ్వతకాలము మన సంతోషము లాయనయందు పొందుదుమనెడి యీ ఆశను ఆయన కలిగించెను. చంద్ర నక్షత్రముల ను మృగవిహగములును యేదియు దీనివంటిది కాదు. చంద్రనక్షత్రములు ఆయన తమ యంతరాత్మయని యెరుగవు క్షుద్రజంతువులు వాని జీవమును ఆయనయందు కలిగియున్నవి; అవి ఆయనవలన కాపాడబడుచున్నవి. అవి ఆయనయందు నివసించుచున్నవి. అయితే సింహ వ్యాఘ్ర భల్లూకములు వాని వాంఛలను తీర్చుకొనుటయందు పని కలిగియున్నవి; తమ కాధారమును దయచేయుచున్నవానిని అవి యెరుగవు ఆయన మానవునియందు మాత్రమే ఆవిర్భవించుచున్నాడు ఆయన విధాయకముగా పరిశుద్ధ హృదయులయినమహాత్ములయందు ఆవిర్భవించుచున్నాడు; అయితే ప్రాపంచిక సుఖములవలన మత్తులయినవారును విషయవాంఛల తృప్తిపరచుటయందు ప్రవర్తించువారును, పాతకులును

యినను యెన్నడును ఆయనను తలచరు; అజ్ఞానాంధకారా వృతులగు మానవాత్మలకు సహితము ఆయన అప్పుడప్పుడు మెరుపువలె ఆవిర్భవించును నిష్కల్మషులును దయాసహితులును నయిన పరిశుద్ధులయం దాయన ఆవిర్భవించుట ఆశ్చర్యముకాదు; అయితే గొప్ప విషయవాంఛాపరాయణుని హృదయములోనికి వజ్రకవచముల భేదించుకొని ఆయన ప్రవేశించునపుడు ఆయన యెట్టి సాటిలేని ప్రేమ కనుపరచుచున్నాడు! పరిశుద్ధహృదయుడు ఆయనతో ఆనందమునందు యేకీభవించియున్నాడు. గొప్పపాపి అనేక కష్టములను బాధలను అనుభవింపుచు చివరకు ఆయన కౌగిటిలోనికి వచ్చుచున్నాడు తనను తలచినవానిని సహితము ఆయన ఆదరించుచున్నాడు. ఏదోనొక పరిశుద్ధ నిమిషమునందు వాడు దేవుని జ్ఞాపకముంచుకొని నంతనే భాష్పనేత్రుడగును. బహుశా దేవుని యాకస్మికావిర్భావము వాని జన్మము నెప్పటికిని మార్చవచ్చును. బహుశా అంతటి మంచి దైవత్వము వానియందు శాశ్వతమైయుండవచ్చును. దేవుడు పాపులను తన సన్నిధానమునకు యీ విధముగా తిరిగి రప్పించుకొనుచున్నాడు. ఆయనకు సమయము దొరుకవలయును. ఆయన తగు సమయమును వెదకు. ఆయన యెప్పుడావిర్భవింపవలయునో తన సన్నిధానమునకు వచ్చుటవలన వారెప్పుడు శాంతచిత్తులగుదురో ఆకాలమునకై ఆయన విచారించును. ఆయనను మనము తలచకపోయినప్పటికిని ఆయన యెప్పుడును వూరుకొనలేదు. అయితే ఆయన మనల నెప్పుడు ఆదరించగలడో దానికై సమయములను సర్వదా వెదకుచుండును. ఆయన ప్రతివానిని అందరిని ఆదరించుటకు సిద్ధముగనున్నాడు.

ఓ కృతఘ్నులగు మానవులారా! రక్షకుడాయనను తెలుసుకొనరా! ఆయన యీ ప్రేమకొరకును, మెడతెగని కరుణకొరకును కీర్తించి స్తోత్రి అయినను అభివందింపరా! ఓ స్వామీ! మనమెంత అజ్ఞానులుగా నుంటిమి! ఆయన సర్వదా తన సన్నిధానమునకు మాలను పిలుచుచున్నాడు. అయితే ఆ సర్వమాత ప్రియమైన పిలుపును మనమెప్పుడును లక్ష్యపెట్టము. శాశ్వతత్వమనెడి జలములో మనలముంచుట ఆయనకోరికై యుంవున్నది అయితే ఆయన నెప్పుడును మనము లక్ష్యపెట్టము. ఆయన ప్రేమ నెప్పుడును మన కందించుచున్నాడు. అయితే మనకోరికలేదు ఆశలేదు. ప్రేమలేదు. కావున ఆయన ప్రేమను మనము సాధింపజాలము. ఎప్పుడు మన ఆత్మను ఆయనకు సమర్పింతుమో అప్పుడు ఆయన దానిని పూర్ణము చేయును. అందముతో పూర్ణమైనదానిగా ఆయన పుష్పమును సృజించెను. కాంతితో పూర్ణమయినదానిగా సూర్యునిచేసెను, మన ఆత్మను తనతో పూర్ణమయినదానిగా ఆయన చేసెను ఈ శాశ్వతమైన ఆధారము యెన్నటికిని చెడదు మన ఆదరణశక్తి అధికమైనకొలదిని అది యెక్కువ యిచ్చును.

అనేకులు ఆయనను యిచ్చుట తలపకున్నను. ఆయన అందరిని బాగుచేయుచున్నాడు; ఆయన యెవరిని యెన్నడును విడువడు. ఆయన కుటుంబమందలి యేబిడ్డయును సర్వకాలము అధోగతిని చెంది యుండదు; ఆయన సన్నిధానమునకు పాపులను పరిశుద్ధులను కూడ ఆకర్షించుకొనును. ఆయన ఆలింగనబంధముతో అందరిని బంధించును. ఆయన ఆనందస్వరూపమునందిది మన నమ్మకము. ఈ లోకమునందిచ్చుటనే

ప్రేమయందును నీతియందును అందరును అభివృద్ధిపొందుదురు. పరమే
శ్వరుడందరిని హృదయములను ఆక్రమించుకొనును. లోకముయొక్క క
ల్మషము క్రమముగ నశించిపోవును; ఆయన మతము ఆయన రాజ్యము
లో వ్యాపించును. సోదరులవలె అందరును కలసి పరమేశ్వరుని పాదము
లను పూజింతురు. తమ అదృష్టమును తాము తెలిసికొని వారు పూ
ర్ణస్వరముతో "నాయనను నెఱుగకుండిన మనము గొప్పభాగ్యము
ను పొందెడివారమే" యని పలుకుదురు. ఎట్లు యీ సుఖకరమయిన
రాజ్యమును కలిగింపవచ్చునో మనబుద్ధితో మనము తీర్మానించలేనం
త దుష్టస్వభావులమై యున్నాము; అయితే యీశ్వరుని ఆనందస్వరూ
పము మన హృదయములయందు ప్రకాశించునప్పుడును, సత్యముయొ
క్క బలము మన మానసములకు గోచరించునప్పుడును, ఏకమానస్కు
లగు మానవులందరును దేవుని ఆరాధకు లగుదురనియు. యేక హృద
యులై ఆరాధింతురనియు, నీతియందును, ప్రేమయందును. అభివృద్ధి
పొంది ఆ ఒక్కడేయైన పరమపితను విధేయతతో ఆధేయులై యుందు
రనియు మనము నమ్ముదుము. దేవుడందరిని ఆశీర్వదించును. ఆయన
కై ఆశకలిగి యుండువానిని ఆయన తృప్తిపఱచును. ఓహో! ఆయన
ను యిచ్చటనే మనము తెలిసికొనుట ఆశ్చర్యము. హద్దుగలిగి అల్ప
జీవులమగు మనము ఆ శాశ్వతుడయి అనంతుడయినవాని తెలిసికొనె
డి యదృష్టమును మనమింకను కలిగియున్నాము. ఆయనను మనము తె
లిసికొనినట్టయిన యింక తెలిసికొనవలసిన దేమి కొఱత యున్నది?

"తస్మిన్ భగవో విజ్ఞాతే సర్వమిదం విజ్ఞాతం భవతీతి" ఓ! ను

షి, దేనిని తెలిసికొనిన సమస్తమును తెలిసిన దగుచున్నది? ఆసత్యము ను మనము తెలిసికొనవలసియున్న సమస్తమును సామాన్యముగా నెరుగుదుము. సత్యము జ్ఞానముచేత పొందదగునట్టిది, దేవుడయిన వాడు పరిపూర్ణుడయియున్నాడు. ఆయన సర్వదా తృప్తుడుగ యున్నాడు; జ్ఞానముయొక్క తృప్తికి ఆయనే నిధియును పరిశుద్ధులయిన ఋషులు పూర్ణకాములయిన శాంతస్వాంతులయియుండి, నిష్కాములయి ఆయనను పొందినప్పుడు జ్ఞానమువలన తృప్తినొందిరి. ఈలోకమందుగల యెల్ల విషయములను ముంచి ఆయనయందు విశ్రాంతి పొందినవేగాని యెన్నడును జ్ఞానము తృప్తిపడదు. అజ్ఞానము అన్ని చపలత్వములకును. ఆశలయందున చలింపక వృద్ధిపొందును; అదసత్యమునుకనుగొనుటకయి వెదకును; అయితే అది యెచ్చటను యేసత్యమును కనుగొనదు; తక్కిన అన్ని సత్యములును యీసత్యముయొక్క నీడలయి వున్నవి. యీసత్యమును పొందియే, జ్ఞానమందు మనము తృప్తిపడుచున్నాము; అంతట మన అన్ని వాంఛలును తీర్చబడుచున్నవి. పూర్వకాలపు ఋషులు యీ సత్యమునకు పరమాశ్రయమయిన పరమేశ్వరుని పొందినప్పుడు, సత్యము జ్ఞానమనంతం బ్రహ్మ పరమేశ్వరుడు సత్యస్వరూపుడు, జ్ఞానస్వరూపుడు, అనంతస్వరూపుడు, “సత్యమేవాయతనం” ఆయన సత్యమే దేహముగాగలవాడు. “సత్యస్యసత్యం” ఆయన సత్యమునకు సత్యము అనిపలికిరి. యీమహావాక్యములకు మన పూర్ణహృదయములతో “తథాస్తు” అనిపలుకుదుము; యీ వాక్యములు సర్వదా పఠింపబడి యెల్ల హృదయములయందును ప్రకాశింపజేయబడును. సత్యముయొక్క శక్తియు, ఈశ్వరమతముయొక్క శక్తియు, పూర్వకాలమునందున్నట్లె యిప్పుడు వున్న

ది. మెల్ల కాలమును అట్లే యుండును. లోపములన్నిటిలోను అజ్ఞానాంధకారములోను, మానవాత్మయందిది ధృవపరచబడును. సత్యమైన తే మయిన శక్తి అసలు కలిగియున్నట్లయిన యిది ప్రపంచమంతయును క్రమముగా తేజోవంతమగునట్లు చేయును, ఆయన సత్యమైన మతము అన్నియుగములను యదార్థముగు వెదజల్లుచు కాలక్రమమున లేక ప్రపంచము సమాధానము నొందును. ఆనందమునొందును మించి వేయి వలయునని దేవుఁడంగీకరించుము గాక:

---

10 వ ధర్మోపదేశము.

మహాన్ ప్రభుర్వై పురుషః సత్వస్యైషః ప్రవర్తకః. ఆయన మన గొప్ప ప్రభువు, శాశ్వత పురుషుడు, ధర్మమునందు ప్రవర్తింప జే

ఓ! మన ప్రియతముడైన దేవుడు ధర్మమునందు ప్రవర్తింప చేయువాడనుట మన కెంత గొప్ప అదృష్టము. ఆయన సత్యమునకును ధర్మమునకును ప్రాణమును ఆధారమై యున్నాడు; ఆయనే సత్యస్వరూపుడుగను సత్యమునకు సత్యముగను ఉన్నాడు. ఆయన సత్యప్రకాశమును అంతటను పంపుచున్నాడు ఎవరి సత్యమే యుద్దేశ్యముగా గలవారో. ఎవరు సత్యమును ప్రత్యేకముగా గ్రహించినవారై లోకమున కంతకును శోభింతురో, యెవరు తమ జీవితమును. మానసమును, ఆత్మ

రు. తనకుగల సర్వమును ఆయనకు ధారపోయుదురో, ఎవరు దైవప్ర
తినిధునే చలింపక యీశ్వరుని కొరకు సత్కార్యముల చేయుచుందురో,
అట్టి మహాత్ములను ఆయన అప్పుడప్పుడు పంపుచుండును. ఆయన ధ
ర్మమును ప్రవర్తింప చేయువాడై యున్నాడు. వాడు ఆయన శిష్యుడై
యున్నాడు. వాడు ఆయనను అనుసరించువాడు గావున మతబోధకుడై
యున్నాడు. ఆయనవలన పంపబడి అజేయమైన హృదయముతో వాడు
కష్టములయందును ఆపదలయందు సహితము ఆయనపని నెరవేర్చును
ఇంక దేనియందును వారిట్టి యానందమును కనుగొనరు. దేవుడు తనప్రి
యమైన బిడ్డకు అనేక శోధనలను ఆపదలను కలిగించుటవలన బో
ధించును. అయితే తనను దానికి ప్రతిఫలముగా సమర్పించుకొనుట వలన
వాని యాత్మానందమును వృద్ధిపరచును. ఆనందపూర్ణుడైన ఆయన
తనయందు భక్తివిశ్వాసములు గలవారిని సుఖమునందు కొరతపడనీవ్వ
డు. ఆయనశక్తివలన బలపరచబడిన ఆత్మ సమస్తకష్టములను అటం
కములను జయించి ఆయన పాదమువద్ద ఆనందస్వరూపమును చెందును
ఆయన వానికి బలమును ఆహారమును అయ్యున్నాడు. ఆయన వానికిసత్ప
దార్థమును ప్రతిఫలమును అయ్యున్నాడు. పరమేశ్వరుడే ధర్మమా
ర్గమును ప్రదర్శింప జేయువాడైనప్పుడు యథార్థమైనమతము అంత
టను బోధింపబడునని యు, లోకములోని జనులందరును సత్యము నంగీ
కరించి అవలంబింతురనియు ఎవడు సందేహింపగలడు. ఇదంతయు కా
లమునకు సమకూడును. ఐతే ప్రతివాదను దీనియందు సహాయపడవల
సియున్నది. ఇట్టి ఘనమైన కార్యమును ఎవరు అశ్రద్ధ చేయకూడదు.
ఆయన ఘనమైన యుద్దేశ్యమును ఎవరును నిరాకరింప జాలకున్నను ఆయ

నవ్యన్యగమైన యిచ్ఛతో మన యిచ్ఛను ఐక్యముచేయుట మన ఘనత
మైయున్నది. ఈశ్వరుని అనుగ్రహములేనిది నేదియు జరుపబడదు.
అయితే ఆత్మబలమునందును, హృదయ పూర్వకములైన ప్రయత్నము
లయందును, మనము కొంతపడి యుండకూడదు; పూర్ణమైన ఆత్మ
తో ఆయన కార్యముల మనము నెరవేర్చవలయుననియు, ఆయన అను
గ్రహమునకై ప్రార్థింపవలయుననియు ప్రార్థనమూలమున మనవా
క్యములు నాలుకించునట్టి ఆయన యిచ్ఛ కాదా! ఆయన మన యెదుట
ఆపేక్ష జేసి యున్న ఆ జ్ఞానతేజస్సును సర్వదా అంగీకరితుము కాక! మ
న పూర్ణ ప్రయత్నములతో హృదయములోనికి ఆ అనుగ్రహ జలము
ను గ్రహింతుము గాక! ఆయన అనుగ్రహము మనమీదికి సర్వదాది
గుచున్నది; ఐతే అదే సమయమున మనము శ్రద్ధ ప్రార్థన ప్రేమా వి
శ్వాసము, ఆశ కలిగియుండవలయును; అప్పుడు మనము దానిని గ్ర
హించు శక్తిగలిగి యుందుము. జ్ఞానహృదయమును తెరచుటవలన ఆయ
న సత్స్వభావమును గ్రహింపుము. ఆయన నెవరుచూడగలరు; యెవడు
తన ఆత్మను పరిశుద్ధపరచుకొని తన యీశ్వరేచ్ఛకు విధేయుడు గలవా
డిగా చేయువాడే సత్యమును గ్రహించుటకు మనజ్ఞానము నభివృద్ధి పొం
దింపవలయును; మనజ్ఞానము ప్రకాశించిన కొలదిని ఆయన సత్స్వభావ
ముతో మనయాత్మ ఐక్యమునం దధికమగుచున్నది. జ్ఞానము సత్యము నె
క్కువగా కలిగియుండినకొలదిని ప్రేమ యంత అధికముగా వ్యాపింపబ
డుచున్నది; మన యిచ్ఛ ఆయన యిచ్ఛకు విధేయత కలిగినదైనకొలది
ని మన మాయన వలెనె యెక్కువగా సమీపింతుము. మనము సత్యము
యందును ప్రేమయందును వృద్ధినొందిన కొలదిని మనమాయనయందం

త యధికముగా నానందింతుము. మనమానసముల నిశ్చలముచేసి పరమేశ్వరుని సత్యస్వరూపునిగా నిరీక్షింతుము గాక. ఇది తగినకాలము, ఈ పరిశుద్ధమైన సమయమును యెప్పుడును నిరాకరింపకుము. అసత్యము నొక్కసారి నీహృదయములో భావింపుము. బహుశా మనలో నెవరో యొకరు రేపు చనిపోవచ్చును. అసత్యమునే మన మొక్కసారి చూడగలిగినయెడల మనకేమిభయమును లేదు. ఆయన నొక్కసారి మనము చూచిన తదనంతరము మనము చనిపోయినట్టయిన అక్కడ నేమిభయమున్నది; ఎందుచేతనంటే మానుజన్మ ఘనమయినదిగా చేయబడినది. అయితే ఆయనను తెలిసికొనకుండ యిచ్చటనుండి మనము తరలిపోయినచో మనము నిశ్చయముగా దీనులము. మనమీ సమయమును యింతమాత్రమును నిర్లక్ష్యము చేయకుందుము గాక! ఆయనను గ్రహించుట కనుకూలమైన కాలము ప్రాప్తించునప్పుడు నిర్లక్ష్యము చేయకుందుము గాక. ఆ సత్యస్వరూపుని ఆవిర్భావమును యిప్పుడిచ్చటనే చూడుము. నీ జ్ఞానమును ప్రజ్వలింపచేసి నీ హృదయమునం దొకసారి గ్రహింపుము. ఆయన సత్పదార్థమును పరవస్తువును అయియున్నాడు. గ్రహించెడివానికైనను ఆయన ఆదిగ్రహీత గావునవలన సమస్తవస్తువులును కలుగుచున్నవో, ఆయనే సత్పదార్థముగ పక్షిలతావృక్ష శిలాలోహాది సమస్తపదార్థములలోను ఆయనే సత్పదార్థమై యున్నాడు. ఆయన ఆధారములన్నిటికిని ఆధారుడు. సత్యముల కెల్లను సత్యమైనవాడు. ఇవన్నియు ఆయననుండి కలిగినవగుటవలన జీవము కలుగుచున్నవి. ఈ చంచలమైన లోకము ఆయన సత్స్వభావమును గ్రహించిన దగుటవలన ఆ స్థిరత కలిగియున్నవి. ఆయన లోకమునకు గ్రహీత యెట్లో గ్రహీ

తలకును మూలము. పరమేశ్వరుడు, సత్యమే ఆయన స్వరూపము నీ జ్ఞానమును ప్రజ్వలింప జేయుటవలన ఆసత్యము నొక్కసారి గ్రహింపుము. ఆయన యెట్టి అద్భుతమైన జ్ఞానవిషయమో యొక్కసారియాలోచింపుము. ఆయన శ్రేష్ఠమగు జ్ఞానమైయున్నాడు. జీవమే ఆయన అయియున్నాడు ఆయన అంతటను జీవమునకెను, సమస్తమునకును యంతరాత్మనలెను నిండియున్నాడు.

ఆయన సత్యమునకు సత్యము; దేనికంటె సాధుతరమయిన మాటలేదో, దేనికొరకు అంతమంది జనులు తమ ప్రాణముల నర్పింతురో, సత్యము; ఆయన సత్యమునకు సత్యము; ఆయన పరమసత్యము "మహాన్ ప్రభుర్వై పురుషః" ఆయన గొప్ప ప్రభువు శాశ్వతపురుషుడు మన మీ మాటలను పలికిన క్షణమే ఎంత మనము దాయన స్వరూపమెల్లు గ్రహింపబడినది? యీమాటలయందెంత సులభముగ ఆయన జ్ఞానము, ఆయన ఘనమైన యిచ్ఛ, ఆయన పరిశుద్ధమైన స్వతంత్రస్వభావము, అన్నియు అవిర్భవించుచున్నవి. మన మాయనను "మహాన్ ప్రభుర్వై పురుషః" యని పిలిచినప్పుడెల్లను జీవించుచున్న దేవునిగా మన మాయనను జూతుము. ఆయన పరవస్తువయి యున్నాడు; అంతేకాదు వ్యక్తికూడా అయియున్నాడు. ఆయన పరమాత్మ అయి యున్నాడు; అజీవించుచున్న చేతనస్వరూపుడున్ను. స్వాతంత్ర్యస్వభావుడును అయిన ఆయన కేవల వస్తువులయందావిర్భవింపడు. ఆయన ప్రాణపురుషుడు "చేతనానాం" జీవులకు జీవము "ప్రాణశ్చప్రాణినాం" ప్రాణులకు ప్రాణము. ఆయన స్వభావము పరిశుద్ధమాయినది జ్ఞానముక

లది స్వాతంత్ర్యమయినది మానవులయినను బాహ్యములైన మూలకప్రవా ల్లను ఆత్మలో ఆయన ప్రత్యేక ఐశ్వర్యమును మరొకరును. అపరిపూర్ణపు రుషునియిచ్ఛ వరములను దయచేయుచున్నది ఆయన నుండి కేవల మను నియమింపబడలేదు. ఆయనకు నిశ్చయము లేదు. ప్రయత్నములేదు. ఏదైన తెకలదో అది ఆయన యిచ్ఛ అయివున్నది. అది ఆయన ఘనమైన యిచ్ఛ. అదియే నెరవేర్చబడును గ్రహించెడి సత్యము ఆయన ఆయనని శ్చయమే సత్యము. ఆయన మన హృదయమందలి యాంతర్యాత్మ. ఆయ నను సర్వస్తువులను మన సుఖముకొరకు యేర్పరిచెను. ఏది ఆయన యి చ్ఛయో అది యీలోకములో నెరవేర్చబడుచున్నది. అదియే ఆయన, ఘనమయిన యిచ్ఛ. ఆయన ఉత్కృష్టమైన పూర్ణమై ఘనమైనయిచ్ఛ. ను యెవరును అటంకపరుపజాలరు. ఆయన నిశ్చయమే ఆనందము. ఆ యన సర్వజ్ఞుడు. ఆయన స్వభావము పరిశుద్ధమైనది సర్వజ్ఞమైనది. స్వ తంత్రమైనది యెవరును ఆయనయిచ్ఛను అడ్డగింపజాలరు ఆయన యి చ్ఛచేతను, స్వేచ్ఛచేతను, సమస్తమును శుభముగా సమకూర్చును

ఆ దేవుడు మన ప్రభువు. ఆయన మన స్తోత్రార్హుడై స్తుతియు పూజార్హుడయినట్టియు దేవుడు. ఆయన ధర్మప్రవర్తకుడు; ఆ యన ఘనమయిన యిచ్ఛ అన్నిచోట్లను సిద్ధముగ ప్రవర్తించుచున్న ది ఆయన వస్తుప్రపంచమునకు రాజుగా మాత్రమేగాక ఆయన నీతిరాజ్య మునకుగూడ రాజయియున్నాడు; ఆయన జడప్రపంచమునకు ప్రభువ గుటయేగాక ఆత్మలకును ఆయన ప్రభువైయున్నాడు, పాపమునుండి త ప్పించువాడును, ధర్మమునకు ఫలములనిచ్చువాడును, శాశ్వతికమునకు

తో మన కొరకైయున్నాడు. తల్లియు, తండ్రియు ఆయనే. యేమాటలును ఆయన సంబంధములను తెలుపజాలవు. ఆయన మనతండ్రి, తల్లి, గురువు, సోదరుడు, మిత్రుడు మనకు సమస్తమును ఆయనే అయివున్నాడు. ఆయన మన అంతర్హృదయము, మన ఆత్మలకు ఆత్మ, ఆయన మన అంతర్యామి. ప్రియతముడును అయిన దేవుడయినందున ఆత్మతో ఆయన సంబంధము సహజమైయున్నది; ఆత్మను స్వతంత్రమయినదానిగా సృజించి తన సహవాసమునకు అర్హమయిన దానిగా చేసియున్నాడు.

ఆయన పూర్ణపురుషుడు. మనమందరమును చేతనుల మయినందున నే ఆ చేతనసృష్టికి అధికులముయున్నారము. తండ్రికి కుమారునికిగల సంబంధ స్వభావమువంటిదే ఆయనకును మనకును గల సంబంధము వున్నది. ఆయన పరిపూర్ణానందమును మనమును ఆనందస్వభావమును కలిగియున్నాము; ఆయన పరిశుద్ధుడు, పాపసంబంధము లేనివాడు, మనము పరిశుద్ధతను నీతిని కలిగియున్నాము ఆయన స్వతంత్రుడు స్వేచ్ఛగలవాడు మనమును యితరుల నాజ్ఞాపింపగలము ఆయనకును మనకును గల సంబంధము నిశ్చయముగా సన్నిహితమయినది; అయితే యీసంబంధము ఆత్మ పూర్ణశుద్ధికి వచ్చినప్పుడు మాత్రమే అనుభవింపగలము.

మనమెంత యధికముగ పరిశుద్ధ నీతిస్వభావమును ధర్మమునందు బలమును కలిగియుందుమో అంత యెక్కువగ పాపసంపర్కములేని ఆయన [illegible]దాని మనము గ్రహింపగలము. మనముజంతువులవలె జీవించుచుం

డినట్లయిన. జంతువున కేమి తెలియునో దానికి నాగ్రహము తెలిసికొనగలుం దుము. వినుడు, నిరూపించుట కింక నేమియు లేదు. మన ఆత్మలను జ్ఞానమునందును, ప్రేమయందును, పరిశుద్ధతయందును, అభివృద్ధి పొందించినకొలదిని అంత అధికముగా దేవుని నవిరూపించును. మనలను మానుషచైతన్యులముగనున్నట్లుగా తెలిసికొనకుండిన ఆయన చేతనులకు చేతనుడని మనమెట్లు గ్రహింపగలము; మనము స్వభావముగా పరిశుద్ధతను కలిగియుండకుండిన ఆఘనుడగు పరిశుద్ధస్వభావుని మన మెట్లు గ్రహింపగలము. మనము దేవుని తెలిసికొనలేమనియు ఆయనను ప్రేమింపజాలమనియు, ఆయనలో వసింపలేమనియు, వాగెడి వానితో నసేమి చెప్పగలను. పరిశుద్ధులుగానుండి మీ జ్ఞానమును ప్రజ్వరిల్ల జేయుడి. సర్వదా దేవుని ప్రార్థించుడి. రక్షణము కలిగించెడి ఆయన పాదములయందు మీరు నిశ్చయముగా చలనమును పొందగలరు. ఆయన ఆనందము ననుభవించుటకు మీరు సమర్థులగుదురని మాత్రమే కాను చెప్పగలను ఆయన ప్రేమను మీరు గ్రహించినవారగు ప్రేమాతిశయములతో ఆయనను పూజించుటకిప్పుడు మీరు శక్తిగలిగి యుండుదురు ఆయనను గ్రహించుటకు ప్రయత్నించక పూర్వము ఆయనను మేము జ్ఞాపకముంచుకోలేమనియు, ఆయనను మేము తలచలేమనియు ఆయనను మేము ప్రేమింపలేమనియు పూర్వము చిరకాలమునుండి భక్తులందరును చెప్పినదంతయు అసత్యమనియు భ్రమయుక్తమైనదనియు నెవరును పలుకకుందురుగాక. కాను, అట్టి తలంపులనన్నిటిని విడచిపెట్టిముందు పరిశుద్ధులుగానుండుడి. అన్నిటికంటెను ఉత్తమమయిన మార్గమును అవలంబించుడి. ఆయనను ప్రార్థించుడి, అప్పుడు మీరు నిశ్చయ

ముగా అసహ్యముచే చూచును. ఆయనను వెదకువారు ఎన్నడును ని రాశచెందరు. పిశాచి మనోరథము లను గాదు.

11 వ ఉపదేశము.

"విశ్వతశ్చక్షురుత విశ్వతో ముఖో విశ్వతో బాహురుత విశ్వతస్పాత్" ఆయన నేత్రములు సృష్టిమీదను, ఆయనముఖము సృష్టిపైనను, ఆయన హస్తము సృష్టిమీదను, ఆయనపాదములు సృష్టియందును ఉన్నవి. ఎవని నేత్రము యీసృష్టిమీద ప్రసరించుచున్నదో, ఆపురాణపురుషుని దృష్టి అంతటను కలదు. సృష్టియందలి వెలుగంతయు ఆయన వెలుగై యున్నది. సూర్యచంద్రులనుండి తన ప్రకాశమును ఏ దగు? జీవమెక్కడను సుఖమెక్కడను పూర్ణమైన యీసృష్టి యెచ్చటనుండి కలుగుచున్నది? వీని కన్నిటికిని కారణము ఆదికారణుడైనట్టియు, సమస్తమునకును ఆది గ్రహీత అయినట్టియు, అపరిమేయుడై యున్నాడు. బాహ్య తత్వములయందును, యేకాంత స్థానస్థలములందును, పర్వత సముద్రములమీదను, ఆయన ఆవిర్భావము కలదు. చీకటి ఆయన ఆవిర్భావమును మరుగుపరచజాలదు. మనము జ్ఞాననేత్రమును తెరచిన క్షణమే మనమాయనను చూడగలము; మన ఆత్మను పరిశుద్ధపరచిన క్షణమే ఆయన ఉపదేశవాక్యములను వినగలము. మనమాయనను శ్రద్ధమయిన దానిగా నెంచిన క్షణమే ఆయన మధురరసమును మనము రుచిచూడగలము. మనము పాపసంస్కారము

ను కలిగించుకొందుము; ఆప్రకారము ఆయననుండి అధోగతులమగుదుము; మనము మనలను అంధులనుగా చేసికొందుము; అప్పుడు మన మాయనను చూడజాలము. కోట్లకొలది జనుల నేత్రములు నాపై నిలిచియుండవచ్చును. నేనే అంధుడనైన ఆకోట్లకొలది జనులయొక్క నాపైదృష్టిని నేను భావింపజాలను. కాని నేను యొంటరిగా నున్నట్లు భావింతును. అయితే భగవంతుని దృష్టితో పోల్చినప్పుడు వేలకొలది మానవుల దృష్టియెంత? సృష్టియందంతటను ప్రతిచోటను వున్నట్టియు, మన ఆత్మల వుత్కృష్టభావములమీద ప్రసరించునట్టియు. ఆదృష్టి యీశ్వరునిదై యున్నది; ఆసర్వ వ్యాపకమై పోల్పతగని తేజోవంతమగు దృష్టిని మనము భావింపజాలము. దానిని మనమెట్లు భావింపగలము? అచేతన మెవ్వడైనను చేతనమును భావింపగలడా? చేతనము మాత్రమే చేతనమును భావింపగలదు. అచేతనమువలె జడులమై జ్ఞానపరిపూర్ణుడును, సృష్టికంతకును సాక్షీభూతుడును, జీవమును అయిన అశాశ్వితపురుషుని చూచుటకు అంధులమై యున్నారము; ఆయన తేజము అంతటను ప్రకాశించుచున్నది. అయితే మనము దానిని జూడము. ఆయన ఘనమైన వాక్యము ప్రతిచోటనుండియు బయలువెడలుచున్నది. అయితే మనము దానిని ఆలకింపము. ఆసర్వజ్ఞుడగు పురుషుని యెదుట పాపములను చేయుచు ఒక అల్పమానవునికి భయపడునట్లుగానైనను ఆయనకు భయపడనంత మందబుద్ధులము మనమెట్లగుచున్నాము? ఇది యేమి మన దురదృష్టము. పాపకర్మము. ఓ ఘనమయిన ఆత్మా! యీ దురదృష్టమునుండియు, పాపకర్మమునుండియు నన్ను తొలగింపుము. సౌందర్యకారణుడవును, ఆనంద స్వరూపుడవును అయిన నీలో

మా జన్మమును ఐక్యమునొందునట్లు చేయుము, మా మానసము లెట్లు
నుపోవక నీవైపునకే తిరుగునుగాక. నీ మూలమునగాక మాకు వేరు
మార్గము లేదు. మాకు నీవు దయచేసిన అఘనమైన వరములను అ
జ్ఞానముచే నిరాకరించునంత అంధులము మన మెప్పుడును కాకుండునట్లు
చంచలము లేని హృదయములతో నిన్ను ప్రార్థింతుము; నీవు మాకు
ఉదారముగా దయచేసిన యామంచిశక్తులు యెప్పుడును వ్యర్థము కా
కుండుగాక; వానిమూలమున మేము నిన్ను మహిమ పరుతుముగాక;
మా దేహము మా మానసము మా శక్తులన్నియు నీవియే కావున నీసేవ
కు వినియోగింపబడుగాక! అందువలన శాశ్వతత్వమునకు మధురరసము
నుమనము త్రాగుదుముగాక! నీ అనుగ్రహ ముఖమును అంతకాలమును
మా నేత్రములతో వీక్షించుచుండగా మన జన్మము అంతము
నొందుగాక. నిన్ను ఆరాధించుటకీ దినమున మేమందరమును కలసి
యున్నాము. సూర్యుడు త్వరగా అస్తమించవలెననియు నీ కాంతిగల
కరుణాముఖమును జూచుటవలన ధన్యత్వము నొందవలెననియు, దిన
మంతయు ఆశగలిగి యుంటిమి. ఆకాలము యిప్పుడు వచ్చినది. ఒకసా
రి మాహృదయములయం దదృష్టించుటవలన మా ఆశను పూర్తిపరుపు
ము. నీవు మా తండ్రివి, తల్లివి, హితుడవు, స్నేహితుడవు. చెలికాడ
వు, రక్షకుడవు, ఆనందకారణుడవు, మోక్షదాతవు మేమందరమును
నీయందు శరణుజొత్తుము; మేము సమస్తమును నీహస్తమునం దర్పింతు
ము; నీవు మమ్ము కాపాడుము. ప్రాపంచిక విషయములలో దినమం
తయు ఉదయము మొదలు సాయంత్రము వరకును ప్రవర్తించుచుండిన
ప్పటికిని మా మానస మిప్పుడెట్లు వున్నతస్థితికి వచ్చినది? నీశాశ్వ

తత్వస్వభావము మామీదికెట్లుగా వచ్చుచున్నది: అది యెచ్చటనుం
డి యెట్లుగా మమ్ము తెలిసికొందజేయుచున్నదో మేమెఱుగము. ఓ, ఐ
శ్వర్యము! ఎట్టిఅద్భుతము! నీసమావాసానందము ననుభవించినవాడు యె
చ్చటను దాని సామ్యమును కనుగొనడు; వారినేత్రములు నీమీదమా
త్రమే నిలచియున్నవి. వాని నాలుక నీ స్తోత్రమును పాడుటకు ఆశకలి
గియున్నది. మేము నీతో నివసించునప్పుడు క్షుద్రమైన ధనము మర్యా
ద కీర్తియందలి యిచ్ఛ మామానసము నాక్రమింపగలదా? సూర్యకి
రణముల మధ్యమున నివసించుచు యెవడయినను మెఱుగుడు పురుగు
కాంతిని ఆశించునా? అట్లే నిన్ను పొందుటకై వున్నతస్థితికివచ్చి నీయం
దానందించునప్పుడు ప్రాపంచిక వాంఛలును అల్పతలంపులును యింక
నుండవు. ఎల్లకాలమును పరిశుద్ధమతానందము నెట్లు సంభవింపవచ్చున
నియు, నీశాశ్వతత్వముతో సర్వదా యెట్లు నివసింపవచ్చునను నియు
అప్పుడు ఆత్మకు బలమయిన ఆశయగును. అప్పుడు దేవతలవలె నిన్ను
ఆరాధించుటకు స్వతంత్రము గలవారమని మేము తెలసికొనినప్పుడు మే
మెట్టి ఘనతను పొందుదుము! ఓ పరమాత్మా మా హృదయములో
యీ పవిత్రతన్న భావమును ప్రవేశపెట్టుము. నీవద్దకు వచ్చునప్పుడెన్న
డును రిక్తహస్తములతో వెడలి పోకుందుముగాక! మాయందు కరుణ
యుంచుము. యీప్రార్థనామందిరమున యిచ్చట మేము దేనికైతే
చేరియున్నామో అట్టి నీపరిశుద్ధ ఆస్తికత్వమును మేము అనుభవించు
లాగున దయచేయుమా, ఈపరిశుద్ధమయిన ప్రార్థనామందిరమున ఆ
యన తేజోవంతమయిన స్వభావమును ఒక్కసారి జూచినవారు ఆఘన
మయిన పండుగదినము యెప్పుడువచ్చునాయని వారమంతయు నిరీక్షిం

ధర్మలక్షణము; ఒక నియమితోద్దేశ్యమునకు ప్రయోగించుట పురుషలక్షణము. యీశ్వరుని పరమాత్మయని గమనింపజాలనివారు సృష్టినిగూర్చి ఆలోచించునప్పుడు అనేక లోపములలో చిక్కుపడెదరు. సృష్టికి అతీతమగు శక్తిని గమనింపజాలక వారి వూహాలన్నియు సృష్టినుండియే గ్రహింతురు విత్తనములనుండి వృక్షములు పెరుగులాగున ఈశ్వరుని నుండి ప్రపంచము వ్యాప్తమయినదని వారు చెప్పుదురు. అయిన సృష్టిని విధిలేక చేసెనని కొందరందురు; కొద్ది సంఖ్యాకులుకాని వారు ఈశ్వరుని సృష్టితో ఐక్యము చేయుదురు అనేకులు ఈసృష్టి కారణము జడశక్తియేయని తలంతురు. అయితే బౌద్ధమతము (పరిశుద్ధాస్తికమతము) కేవలము వేరువిధముగా బోధింపుచున్నది. ఒక జడశక్తి సృష్టికి ఆదికారణమని అది చెప్పదు; అయితే ఒకే పుత్కృష్టపురుషునియిచ్ఛ దీనికి మూలాధారమయినట్లు అది గమనించును. జ్ఞానము, నియమించునట్టియు ఆనందస్వరూపమయినట్టియు స్వభావము అన్నియు ఆయన యిచ్ఛతో సంబంధించియున్నవి. ఆస్వతంత్రశక్తి, ఆ వుత్కృష్టపురుషుడు, ఆజీవముగల జీవుడు వృత్కృష్టకారణమయి యున్నాడు. ఆయిన తన కరుణావలన స్వతంత్రముగా యీసృష్టిని కలిగించెనేగాని విధిలేక ఆయన దీనిని కలిగించి యుండలేదు; ఆయనయిచ్ఛచేసమస్తమునుసృజించెను. ఆయన యింక మరియొకనివలనను ప్రేరేపింపబడలేదు; అయితే ఆయన తనజ్ఞానశక్తుల వయిజప్రవర్తనమువలన సమస్తమును సృజించెను. ఆయన కరుణాపూరితములయిన యిన్నిమార్గములను ఆయన ఆలోచించి యేర్పరచెను; అన్నియు ఆయన క్రియాశాసనములవలన నియమిం

పలుకుచున్నవి; ఆయన ప్రియరాజ్యమును అగ్నియు వెళ్ళడింపుచున్నవి
కరుణాపూర్ణుడును, ఆనందపరిపూర్ణుడును ఆయన అయినట్లుగానే
లోకమును ఆయన కారుణ్యముచేతను ఆనందామృతముచేతను పూరించెను.
ఈ అద్భుతమైన లోకమును కేవల అద్భుతుడయిన ఈశ్వరునివలననయి
నది. అభివృద్ధి దాని జీవము. భూమి ఆకారమునందు సౌందర్యముగలదు.
అభివృద్ధి గలదు; జ్ఞానమునందును మతమునందును అభివృద్ధి గలదు;
కరుణచే వెదజల్లబడినది. ఆశాశ్వతుడయిన పురాణపురుషుడు సర్వదా
రెయికేపథమున నున్నాడు. తక్కినవాటినన్నిటిని అభివృద్ధినందునట్లు ఆ
యన నియమించినాడు. ఆయనసృష్టిలో ప్రాతదేదియు నిలువజాలదు;
ప్రతిది నూతనత్వమును లావణ్యమును పొందును మనము దేనినయిన
ను శ్రద్ధతో నిర్మించినప్పుడు దానిని విడుటకు మనమెంత యిష్టములేని
వారుగానుందుము; అయితే యింత సౌందర్యప్రదమైన ఆయన రాజ్య
ములో వృక్షములు ప్రతివత్సరమును ప్రాతయాకులను రాల్చి నూతన ప
ర్ణములను దాల్చును; నెమళ్లు అంతప్రకాశమానమైనట్టియు సౌంద
ర్యమును కలిగినట్టియు తమ పింఛములను విడచును. మరియు నూతన
పింఛము లమర్చబడును. ఆ ఆనందస్వరూపుని లోకములో ప్రతిదియు
నూతనముగాను, సౌందర్యముగాను పెరిగి వృద్ధినొందుచుండును. భౌతిక
ప్రపంచముకంటెను ఆత్మను యెక్కువ అభివృద్ధికలదానిగా ఆయన చేసె
ను. ఆయన దానిని ప్రాపంచిక విషయములతోడను ప్రాపంచిక సౌఖ్య
ములతోడను తృప్తినొందకుండునదానిగా చేసెను. ఆయన దానిని నిరం
తరము తనకై ఆకర్షించుకొనుచున్నాడు.

ఆయన తనజ్ఞానమును, ధర్మమును అంతకంత కధికముగా బయల్పర్చుచున్నాడు. వృద్ధి ఆత్మస్వభావమయి యున్నది; వృద్ధి ఆత్మోజ్జీవమయి యున్నది. ఆత్మలయందాయన యుంచిన ఆమొగ్గలు యిచ్చట పూర్ణముగా వికసించవు లేక వాడియుపోవు. ఆమొగ్గలు ఒకదాని తర్వాతనొకటిగాస్వర్గప్రదేశములలోనివసింపుచు వికసింపుచుండును. దానిజ్ఞానమును, ప్రేమయు, ఆనందమును అంత్యమునుయిచ్చటకలిగియుండవు. యీశ్వరుని ఉత్కృష్టమయిన పరిశుద్ధానందమునుఅనుభవించుటవలనమనము తృప్తినొందినప్పటికిని ఆయన మనకిచ్చెడి వరప్రసాదమునందు ఆయన యెప్పుడును తృప్తినొందడు. ఆనందము తర్వాత మరియొక ఆనందములో మనము ముంపబడి అంతకంతకు వృద్ధినొందుచుండగా, నీవింకను వృద్ధినొందవలసియున్నదని ఆయన చెప్పుచున్నాడు. యిట్లు వృద్ధినొందెడి ఆత్మను ఆయనకై సర్వదా ఆకర్షించుకొను చున్నాడు. శాశ్వతత్వమునకు వారసులమగులాగున బలముతోడను శక్తులతోడను ఆయన ఆత్మను సృజించెను ఆయన స్వతంత్రుడయినట్లు ఆత్మకు వివక్షతా స్వాతంత్రియమును యిచ్ఛా స్వాతంత్రియమును దయచేసెను; సృష్టినంతను ఆయన అచలచలమగు శాసనముచే బంధించెను; మానవస్వభావమునకు మాత్రమే దానిని మీరుటకు శక్తినిచ్చెను. హిమశీతలమున వుదకము ఘనీభవించులాగున సృష్టియంతయు శాసనబద్ధమయి యున్నది; అయితే మంచుచలిచే గడ్డకట్టిన నీరు సూర్యకిరణప్రసారము వలన ప్రవాహముగా వెలువడి భూమిని పదునుచేసి సారవంతమును ఫలవంతమునయినదానిగా చేయును. అది యేవిధమున ఆత్మ ఆయన శాశ్వతత్వ తేజస్సంపర్కమువలన ఆయన కారుణ్యమును విచ్చల విడిగా అంతట

ను ప్రకాశింపజేయుచున్నది. ఆసదివలెనే అదిఆటంకములనులక్ష్యపెట్టదు కాని యెల్ల ప్రదేశములను దాని పరిశుద్ధోదకముచే నింపుచు యెప్పుడును యిచ్ఛా స్వాతంత్రియమును పోగొట్టుకొనక చివరకు శాశ్వ తత్వ మహాసముద్రమున నిర్గమించును. ఈశ్వరుడు సృష్టినంతను స్వాభావిక శాసనములకు లోబడునట్లుచేసి ఆత్మయందు తన స్వరూపమును యేర్పర్చెను. ఆయన ఆత్మకు మతనీమములను దయచేసెను. ఈశాసనమునందు విధిలేదు. కాని సమస్తమును స్వేచ్ఛయయి యున్నది. మానవుడు జంతుతత్వము కలిగియున్నంతవరకును విషయాశక్తిలేని జంతుస్వభావమునకును లోబడునంతవరకును, బహులిక ప్రపంచమునకు లోబడి యున్నాడు. బహులిక ప్రపంచము నాధారముగా కలిగియున్నమట్టుకు వాడు బహులికమయి యున్నాడు. తన స్వస్వాతంత్రియమును నాధారపరచుకొని ప్రవర్తింప గలిగినంతవరకును వాడు పురుషుడయి యున్నాడు. యీదేహము నాది, కాని నేను కాదు. నేను ఆత్మజ్ఞానముగల పురుషుడను, యితరేంద్రియములు నాసేవను జేయుచున్నవి. పురుషస్వభావము యేస్వభావముచేత ధరింపబడి వ్యాప్తమయినదో అట్టిదాని నియమింపగలిగినట్టి నా స్వతంత్ర శక్తియై యున్నది. బంధము సృష్టియందు మాత్రమే కనుగొనబడుచున్నది. ఆద్యంతమును లేనట్టి అనుల్లఘ్యమగు కార్యకారణ బంధము నేను చూచుచున్నాను; అయితే సృష్టియందు స్వేచ్ఛ స్వతంత్రమువంటి దేదియు కనుగొనబడదు. సృష్టి అంధమయినట్లు ప్రవర్తించును. మరియు యీశ్వరుని ఘనోద్యమములను జ్ఞానహీనముగా నిర్వహించును; సృష్టి మరణ చిహ్నమేయయి యున్నది. శాశ్వతమయినట్టియు జ్ఞానప్రద మయినట్టియు స్వతంత్ర మయినట్టి

రయు సోదియు దానికిలేదు. సృష్టి యతీతమగు శక్తులను వశముచేయు టవలన ఆయన దానిని తన సన్నిధానమున కాంక్షించుకొను చున్నాడు. మానవుడు ప్రకృతి శాస్త్రమువలన సృష్టి నతిక్రమించుచున్నాడు. అనన్యాంశ్యమయిన కార్యకారణ బంధముచే తాను ఒక్కడుమాత్రమె బంధింపబడలేదని తనలో తాను తెలిసికొనును; వాడు తన స్వశక్తులవలన దాని నతిక్రమించును; తాను విధిగా అవలంబింపవలసిన మతసూను ములను తనలో తాను చూచును; ఆవేశము యిచ్చు వివర్యాకపణనముల నేటుంచి ధర్మశాసనముల విధిగా ననుభవించలయునని స్వాతంత్రియమును తనలో తాను చూచును. యీశ్వరుడు యీ స్వాతంత్రియ భూషణమును మానవునకు దయచేసెను ఆయన వానికి శక్తిసామర్థ్యముల నేర్పరచెను వానిని బలపరచుటకే ఆయన ఆశీస్సుల నేర్పరచెను ఆయన ఆత్మను అపాయములను కష్టములను దాటుకొని తుదకాయన పాదములవద్ద వాలునట్లు అంత బలమయినదానిగా చేసెను. కావున యీశ్వరునితో యెట్టిజీవముగల సంబంధమును గలిగియున్నామో గుర్తింపుము.

ఆయన "మహాన్ ప్రభుర్వై పురుషః" అయివున్నాడు.

గొప్పప్రభువును మహాత్తయిన పురుషుడును నయిన ఆయన తన స్వభావము ననుసరించి మానవుని చేసెను. ఒకపురుషునికిని మరియొకనికిని, కుమారునకును తండ్రికిని గల సంబంధమువంటి సంబంధమే మానవుడు యీశ్వరుని యెడల కలిగియున్నాడు. ఆయన ప్రేమాదృష్టి మనమీదనున్నది. మనము ప్రేమతోడను కృతజ్ఞతతోడను ఆయన వం

క చూచుచున్నాము. మనము ధర్మస్వరూప రాజ్యమునొక్క ఆ రాజు నకు ప్రజలము. ఆయన పరిశుద్ధ న్యాయ శాసనములు మన యెదుట నున్నవి. మన యిష్టానుసారము వాని ననుసరించుటకు స్వతంత్రుల మయియున్నాము; కావున యీశ్వరునకును మనకునుగల సంబంధము ఒకపురుషునకును మరియొకనికినిగల సంబంధమువంటిది. ఈసత్యము క్రైస్తమత (పరిశుద్ధాస్తికమత) సారమయి యున్నది మన దినదినపా నీయముల నిమిత్తమును మన కష్టముల విముక్తికొరకును, మన పావిమోచనకొరకును ఆశాశ్వత పురుషునివంక చూతుము. ఆయన మన తండ్రివంటివాడు, మన మాయన బిడ్డలము. ఓ శాశ్వత పుత్రులారా ఆయనను పూజింపుడి అందరును కలసి ఆయన ఆశ్రయమునకోరి పరిశుద్ధమయిన నిష్కల్మష హృదయములతో ఆయన అనుగ్రహమునకయి అడుగుడి.

ఈశ్వరుడు ఆత్మలన్నిటిని తనవయిపున కాకర్షించుకొనుచున్నాడు ప్రీతి హృదయమునందును దివ్యస్వభావపు మొగ్గలను ఆయనపుంచియున్నాడు; కావున అవి వికసించుకొరకు మహాత్ముల నప్పుడప్పుడు పంపుచుండును. ఆయన ఆనందస్వరూపమును అనుసరించు ఆయన ప్రియపుత్రులు ప్రకాశించునంతటను ప్రేమను బోధింతురు. దివ్య పుష్పముల విత్తనములు ఆత్మలన్నిటియందును కలవు. కాని అవి ఆయన ప్రియభక్తుల బోధలవలనను ప్రవర్తనమువలనను వికసించును. ఈవిధముగా నభివృద్ధిచెందినవారు తనకంటె తక్కువగువారిని తన సామ్రాజ్యమునకాకర్షించుకొనుచున్నారు ఈపరిశుద్ధ పురుషులెట్టి ఆశ్చర్యకరమైనస్వభావము! యీశ్వరుని ప్రియభక్తులు మనకు ప్రియతములై ఘనమై ఆ

కపర్ణీయమయిన ఆనందస్వరూపము ననుసరించి సమస్త కష్టములను ఆపదలను తా ననుభవించి యీశ్వరుని ఆనంద స్వరూపమును బోధించుచుండెను. వారి యీలోకమునకు బంధువులవలన ఆయన వేలకోటిజనుల తనకొరకయి ఆకర్షించుకొనును; అనేకుల క్షేమము కొరకు ఆయన తన ప్రియపుత్రుల విదితకష్టముల పాల్పర్చును. వారు వాటిని యిష్ట పూర్వకముగా గ్రహింతురు; వాటిమూలమున వారు అభివృద్ధినొందుచున్నారు. ఆయనకు మనయందుగల అనుగ్రహ మెంత అప్రతిహతమయినది.

ఓపరమాత్మా, మా దేశమును నీవభివృద్ధి పొందించెదవా, నీకారుణ్య నేత్రములతో నీ దుర్బల పుత్రుల చూడుము. ఈ దౌర్భాగ్యమైనట్టియు, అణగద్రొక్కబడినట్టియు దేశమునకు నీకంటె హితుడెవడును లేడు. ప్రతిదినమును అంతకంతకు వివిధ ఆపదలలోను దుఃఖములలోను తగులుకొనుచున్నది. దివారాత్రములు దాని దుఃఖస్వరము వినబడుచున్నది. ఓపరమాత్మా, ధర్మమును ప్రసాదించుటవలన నీవీ దేశమునురక్షించెదవా; దాని దుఃఖములను తీర్చెదవా? ప్రతి హృదయ మందును నీ ప్రేమా బిందువులను వర్షింపుము. మా తండ్రివలెను మా తల్లివలెను నిన్ను నీవుబయల్పర్చుకొనుమా, మేమందరమును నిన్ను పూజించులాగున అనుగ్రహింపుమా. ఓ హో! మా దేశపుత్రులందరును యేకహృదయముతో నిన్ను ఆరాధించునట్టి కాలమెప్పుడువచ్చును. మా క్షుద్ర ప్రయత్నములేమియు ప్రయోజనములేదు. కావున సమస్తమును నిర్వహించిన నీవు నీ అనుగ్రహమును ప్రసాదింపుము.

13 వ ధర్మోపదేశము.

"ఇదంవా అగ్రేనైవ కించదాసీత్। సదేవ సౌమ్యేద మగ్రాసీత్
ఏకమేవాద్వితీయం సదా ఏనమహానజఆత్మా"

ఆదియందు యీసృష్టి యేర్పడి యుండలేదు. ఆరంభమున రెండుగాక యొక్కటేఅయి జనన రహితమయిన పరమాత్మ యుండెను.

ఈసుందరమయినసృష్టి ఆదియందు వుండియుండలేదు. అవకాశమునంతను నొక్కొక్కటిగా చీకటికమ్మివేసెను "తమఆసీత్ తమసా గూఢమగ్రే" అంధకారము క్రమ్మెను ఆచీకటికి ప్రకాశము రెండుగాక ఒకటేఅయి సత్తామాత్రుడుగానున్న పరమాత్మయే. అంధకారము తప్ప వెలుతురు లేనప్పుడు అజ్ఞానజ్యోతియైన పరమాత్మ ఆనందమగ్నుడయియుండెను, సర్వతేజములును ఆరిపోయినను, సూర్యుడు యెప్పటికిని అస్తమించినను నక్షత్రములు యెప్పటికిని ఒక్కమాటుగా మరుగయిపోయినను ఆతేజస్వియయిన పరమాత్మ అప్పుడు సహితము వుండును. సృష్టికిపూర్వము సహితము ఆయన తనయందు తాను ఆవిర్భవించెను. ఆయన యిప్పుడు సర్వసృష్టికిని కారణమాత్రుడయి యున్నాడు; కాలక్రమమయిన యీసమస్త సృష్టియు నశించిపోయినను ఆయన యింకను శాశ్వతకాలమునకు వుండును. "ఈశానో భూతభవిష్యన ఎవాత్ యతః ఉశ్వ." గత ప్రస్తుతకాలముల కాయన నాయకుడు. భవిష్యత్ కాలమునకువలెనే ఆయన యిప్పుడును సముడయి యున్నాడు. ఆయన ఒక్కటే ఉనికిని కలిగియున్నాడు. ఆయన రెండు భుజములమీదను భూతభవిష్యత్ కార్యములు నియమింపబడుచున్నవి. ఆయన స్థలకాలాతీతుడు

స్థల మాయనను అతిక్రమింపజాలరు. కాలమును ఆయనను నిరూపింపలే దు. సమస్త సృష్టిని ఆయన స్థలకాల పాశములచే బంధించియున్నాడు సమస్త సృష్టియు స్థలకాలసంబంధము కలిగి వర్తించుచున్నది. స్థలకాల పరిమితిగల సమస్త సృష్టియు అనవాతమహుడయిన యీశ్వరునియందు లీనమయి యున్నది. సమస్తమును సృజింపబడకపూర్వము, అంతటను అంతములేని కటిక చీకటియొక్కటి వ్యాపించియున్నప్పుడు శ్రీశాశ్వతుడయిన పురాణపురుషుడు తన జ్ఞానతేజస్సునందు సత్తామాత్రుడయి యుండెను. ఓహో! వసంతకాలమున రాత్రియందు ఉన్నతస్థానమునుండి మిన్నును చూచునప్పుడు నక్షత్రమండలములు నొక్కనక్షత్రమును నేత్రగోచరములుగాక. ఆకసమంతయు కారుమేఘ పరివృతమయి అంతటను ప్రసవప్రవృత్తి నిశ్శబ్దముగను అంధకారమునయి కేవల భీతావహమయిన యంధకారమునందు. ఆసమయమునందలి గాఢమహాత్మ్యమేమి: సృష్టికి పూర్వము అది అంధకారమునందు తన ఆత్మజ్ఞాన తేజములో సత్తామాత్రుడయి యొక్కడేయయి ఆయాకాశమునందు లీనమయి స్వయంభువయిన పురుషుని సాన్నిధ్యమును నేను గమనించుచున్నాను! “ శ్రుతి సోఽతప్యత తపస్తప్త్వా। ఇదం సర్వమసృజత యదిదంకించః ” “ ఆయన సృష్టినిగూర్చి ఆలోచించెను ఆలోచించి వునికిని గలిగినదానినంతయు సృజించెను” పూర్వము యేదియు లేదు..ఆయన యిచ్ఛయుండెను. సమస్తమును ఆ స్థితిని బొందెను ఆయన తేజస్వియయిన సూర్యుని సృజించెను. అంధకారమింక లేకుండెను ఆదీర్ఘ రాత్రమునకు పిమ్మట ఆప్రథమ పురుషుని మొట్టమొదటి సృష్టియయిన సౌందర్య స్వరూపము ప్రకాశించియుండును! ఆదీర్ఘ రాత్రమును బుద్ధునకు అనూహ్యన తేజము

గల సూర్య కేంద్రమునుండి వచ్చెనో? చుట్టును పరిభ్రమణము చేయుటకు ఆ
ది అసంఖ్యాకములగు కిరణములనెందుండి గ్రహించినది! యిది ఆయా
దికారణుడయిన పరమాత్మ యిచ్ఛనుండి కలిగినది. ఆయన యిచ్ఛచే
యీ మన సుందరమయిన పరిశోభితములగు భూమి సూర్యుని చుట్టును ఆ
కాశము లోదిరుగుట కారంభించెను. ఆహా! ఆలోకము అప్పుడు దే
నినిమిత్తము నివసింపలన కలిగింపబడినదో తెలియగదు తగులబడుచున్న క
ర్రవలె వేడిగలదియు కరుగుచున్న లోహములతో నిండినదియు, ఆవిరి
తోడను మేఘములతోడను ఆవరించుకొనినదియు నయిన ఆభూమి సౌం
దర్యమునకును కాంతియందును అద్భుతముగా నలంకరింపబడి అసం
ఖ్యాకములగు వృక్ష జంతుజాలములతో నిండుకొనిన అప్పుడు యెవరు
భావించియుండును? దానియందు సృష్టి పొత్తనముల నెవరు వెదజల్లిరి?
ధనధాన్యములకును ఫలపుష్పములకును ఆకరముగా నట్లు చేసి దీని నెవ
రుత్పాదించిరి? సూర్య కేంద్రమునుండి భూలోకమెక్కడనుండి యీజంతు
వులును వృక్షములును వచ్చుటనున్నె? నేడును సూర్యునినుండి బయ
లుదేరి భూమిని ప్రకాశింపజేయుచున్నది! దానితో జీవ సహాయముపా
రుచున్నది. మన అంతర్వాణి తోడంగబడు చున్నది యీ విధముగా
సంబంధము నెవరు యేర్పరచిరి? యిది జడత్వమునకా? యీజీవ
మును యీ ద్రవ్యమును, యీ నిరుపమాన సౌఖ్యమును, యివన్నియు
నొక జడత్వము నుండియా ప్రవహించినవా? లేక జ్ఞానమునందును ధర్మ
మునందును పూర్ణుడయిన యొక పురుషునినుండి యివన్నియు యిట్లయి
నవా? యీలోకము నొక్క కరుగుచున్న లోహముల ముద్ద యయిన
ప్పుడు, పొగచేసిండి ఆవిరిచేతను మేఘములచేతను కప్పబడిన ఆభాగము

వంశ నెపరయిన చూచి యిట్టి సౌఖ్యప్రదమైన రాజ్యమగునని భ్రమిం
చి యుందురా? అయితే యీశ్వరుడు తన భవిష్యత్ చింతనమువందు
ఆ అనావృతమై యుండుచున్న భూమి యిట్లు నివాసయోగ్యమై వుద్యాన
వనములగునట్లు దాని యందట్టి అద్భుతశక్తులనుంచెను; అది కాలక్ర
మమున చల్లార్పబడి అసంఖ్యాకములగు జీవులయొక్కయు, అంతములే
ని సౌఖ్యముయొక్కయు గృహమయ్యెను. ఆవిరి ఘనీభవించి జల్లని
జల్లువానలను కురిసెను; అసంఖ్యాకములగు చేపలను, మొసళ్ళను కో
ట్లకొలది జలచరములను నీటియందు యీదనారంభించెను. కాలక్రమ
మున నీటియడుగునుండి సూర్యునివైపు పర్వతములు బయలుదేరి యీ
శ్వరుని మహిమపరచుట కారంభించెను. భూమి స్థల ప్రదేశముగను
జలప్రదేశముగను విభాగమయ్యెను. వృక్షములును, అన్నివిధములగు
జంతువులు వానిలో వృద్ధినొందెను. యివియంతయు దానియంతట నది
యే కలిగినదా? యిది జడశక్తి పనియా? కాదు; యిది జ్ఞాన స్వరూ
పుడయిన పరమపురుషుని మహిమగనుపరచుచున్నది. యింత అద్భుతమైన
విధముగా యీసృష్టి రచనచేసిన దాయనయే. ఆహారమును నమలుట
కు మనకాయన దంతములను దయచేసెను, దంతములను దయచేయక
పూర్వము మాతృస్తనములయందాయన పాలనువుంచెను; ఓహో!
యెంత అద్భుతమయిన యేర్పాటు! ఆయన నిరీక్షణశక్తి యెంత అద్భు
తమయినది! యివన్నియు జడశక్తిపనియా? అదియొక పురుషుని జ్ఞాన
మును సూచింపదా? అది ఒక్క ఆత్మయొక్క ప్రీతిని కనుపరుపదా?
అది యొకపురుషుని యిచ్ఛను ఆలోచనను చూపింపదా? యీ శ్రద్ధ
యంతటితో మనల కాపాడునారెవరు? మన వ్యాధులకుదురుటకు యే

దయామయుడు అన్ని విధములయిన మందులను సృజించెను. మన దే
హమందలి యే అవయవమయినను బాధనొందునప్పుడు మొనని శాసనము
ననుసరించి పూర్వమువలె నది నెమ్మదియు బలమును గలదగును. ఆత్మ
అంధకారావృతము పాపపరివృతమయినప్పుడు యెవరు పరితాపమును
కలిగించి దానిత్రిప్పుచున్నారు? శాశ్వతకాలము మనమే తల్లియు దండ్రి
యునయియున్నాడో యెవనియెడ తెగనిప్రేమ మనల ధర్మమార్గము
నందు కాపాడుచున్నదో ఆయనయే యిదియంతయు చేయుచున్నాడు.
మనకు భయమేమి; మనకు కొరతయేమి! భవుతిక ప్రపంచమునకాయ
న ప్రభువయినట్లు ఆత్మకును ఆయన అయియున్నాడు. సృష్టికి ఆయనదే
వుడయినట్లు నాకు దేవుడయియున్నాడు. ఆయన అనుగ్రహమును పొంది
మన దినములు గడుపుచున్నాము. జీవితము సుఖసంతోషములన్నియు
ఆయనవలన కలిగినవే; దానికొరకు మన కృతజ్ఞతాహృదయము నాయ
న కర్పించునప్పుడు ఆసౌఖ్యమెంతపరిశుద్ధమును ఆనందదాయకమునునై
యున్నది. వృద్ధి ఆయన ప్రియముఖమును మనకు కనబరచును. క్షీణము
వుపాధ్యాయునివలె బోధించి ఆయనవయిపునకు మనల నాకర్షించును
అంతట అక్షీణతే మనమే పరమఅభివృద్ధి సృష్టియంతటను ఆయనప్రేమ
కలదు. సర్వదా మనమాయన కరుణ నాశ్రయించి యున్నాము. మన
మీలోకములో నుండెడి కొలదిరోజులకు ఆ ఆనందస్వభావము సాధార
పరుచుకొనుట కంటెబలము మనయొద్ద లేదా? శాశ్వతకాల మనవితో
కలిగియుండవలసిన ఆయన ప్రేమాశ్రయమున యీకొలదికాలము కష్ట
ములలోను ఆపదలలోను నిరాశజెందని హృదయముతో జీవించుటకును
నకంతె యాధారము లేదా! యీస్వల్పకాలమునకు పూర్ణ విశ్వాసము

తో ఆయన ప్రేమను నమ్ముకొనియుండజాలనిచో శాశ్వత కాలమునకు మనకేమి యాశకలదు? ప్రపంచకసౌఖ్యలేశమునకయి మనము గర్వించవలయునా, దుఃఖలేశమునకయి మనము నిరాశజెందవలయునా? క్షణికసుఖములకయి మనము మనోవికలులమగుట యీశ్వర యిచ్ఛకాదు ధర్మబలమున బలపర్చబడుటకును కష్టసుఖములయందు నిశ్చలులమయి యుండుటకును ఆయన యిచ్ఛయించును. భవుతిక ప్రపంచము నాయన స్వభావిక శాసనబద్ధముచేసినట్లు ఆత్మను మతనీమమునిచ్చుటవలన ఆయన బంధించెను. మనము బోధింపబడవలయుననియు బలపర్చబడ వలయుననియు, నీతి జ్ఞానాభివృద్ధి నొందవలయుననియు, ఆయనయుద్దేశము దాని పరిసమాప్తికొరకు అనేకమార్గముల నాయన యేర్పర్చెను. దానికి ఆయనయే సహాయముచేయుచున్నాడు. వృద్ధిక్షయములు వర్ష శీతకాలములవలె మారిపోవును. అయితే నీతి స్వరూపుని స్నేహితునిగా చేసికొనిన యీశ్వరుని మన మాధార పర్చుకొనిన ఆత్మశక్తి యెప్పుడును తగ్గిపోదు. దాని సంతుష్టియెప్పుడును నాశనము చేయబడదు. ఓపరమాత్మా, ఆత్మశాంతిని కాపాడుము; అంతటను నీ అనుగ్రహమును వ్యాపింపచేయుమా! నీమార్గమున బ్రాహ్మసోదర సంఘమును (పరిశుద్ధాస్తిక సోదరసంఘమును) వృద్ధినొందింపుమా! విశా జ్ఞానముచేత యీ దేశమును ప్రకాశింపజేయుమా; శాంతోదకంబులనీప్రపంచమును ముంపుమా; అందరను నీసేవయందు వినియోగింపుమా;

14 వ ధర్మోపదేశము.

"యదాతద్యతోర్థానవ్యతదాశ్శాశ్వతీభ్యస్సమాభ్యః"

"లోకములలో నివసించు శాశ్వతజీవుల కర్మఫలములను ఆయన స్థిరపరచెను".

ఈ సృష్టిసారమును ప్రేమయు స్వరూపముగాగల ఆ దేవునిది. అది ధర్మపరిపూర్ణుడయిన ఆయన ధర్మముతో నిండి యున్నది. ఆనంద పూర్ణుడయిన ఆఒక్కని ఆనందకిరణములచే అది చుట్టును ప్రకాశించు చున్నది సుందరమయినట్టియు సౌభాగ్యమయినట్టియు వస్తువులన్నియు ఆయనవలన కలిగినవి. దానిసమస్తమును ప్రతివస్తువయు ఆయనవలన కలిగినది. యీలోకమునింత సౌందర్య తేజ పరిపూర్ణముగను. సౌఖ్య ప్రాణసమన్వితముగను చేసిన దాయనయే. మానవుని సృజించి సృష్టిను నతను పూర్తిపరచెను. ప్రేమను, సౌఖ్యమును, ఆనందమును ప్రసాదించుటయే ఆయన సృష్టిపుద్దేశ్యము. ఆయన ఆనంద స్వభావమును అనుసరించి హృదయగర్భితముచేసికొని అంతటను వ్యాప్తముచేయు కొరకు ఆయన మహాత్ములను సృజించెను. మన పరిశుద్ధతయంతయు ఆయన ధర్మస్వరూప ప్రతిబింబముమాత్రమై అయివున్నది. మహాత్ముల లక్షణ మేమి? యిది వారంతట వారనుభవించెడి ఆనందమును యితరులనుభవించునట్లు చేయునంతవరకును వారెప్పుడును తృప్తి నొందరు. బీదలకును అనాథలకును, తమ ఆహారపానీయముల పంచియిచ్చినట్లున్న వారిమ్మా ననమెప్పుడును సుఖపడదు; వారివారిహృదయమును తన సత్యము నేదయిన

ను వారు కనుగొనిన తక్షణమే లోకమునకు బోధింపుచుండును. తాము మాత్రమే బ్రహ్మానందము ననుభవించుచుండిన వారుతృప్తినొందియుం దగలరా? వారాటంకమును లక్ష్యపెట్టరు, యెప్పుడును మనుష్యులకు భయపడరు. సాత్వికానందమును బ్రహ్మానందమును వేలకొలది జనుల పై వశీకరింపజేయునిమిత్తము తమ క్షుద్రశరీరముల అర్పించుట కెప్పుడు ను వెనుదీయరు. యేల మహాత్ముని లక్షణమీవిధముగా నున్నది? వాని మహాత్యము ఆ ఆనందస్వరూపుడయిన దేవునివలన కావుననే యీ పరిశుద్ధత తర్వాత యీశ్వరుని వద్దు లేసి కారుణ్యమునుగూర్చి యోచింపుము. తనంతట తాననుభవించుచుండిన ఆ ఆనందమును వ్యాపింప జేయుటయే సృష్టియుద్దేశ్యమనియు, యీ జంతుజాలమునంతయు సృజించుట వానిలో ప్రేమను వెదజల్లుట కనియు, కనుపడుటలేదా? అసంఖ్యాకములగు ఆత్మలను దయాధర్మములవలన గలుగు ఆనందముచే సిండింపదా? పుత్రమజీవులు నీతియందభివృద్ధినొందుటయు, అంత కంతకు శ్రీమమూలమున పరిశుద్ధములగుటయు అట్లు తన సింహాసనమును సమీపించుటయు ఆయన సృష్టియొక్క ముఖ్యోద్దేశమయి యున్నది. దీని కొరకే ఆయన ఆత్మను సృజించెను. దీనికొరకే ఆయన దేహమును దాని నివాసస్థలముగా నేర్పరిచెను. దీనికొరకుమాత్రమే సృష్టినంతయు ఆయనచేసెను. ఒకదానికొకటి అతిదూరముననున్న యీ అనంతగోళములు ఆయన పుత్రజీవుల సాధనా స్థలములను ఆయన శాశ్వత పుత్రుల నివాసస్థానములును అయివున్నది యీఘనమయిన అనుగ్రహమునుపరిపొదింపని ఆజీవులను సమస్త సౌఖ్యములనుండియు ఆయన పూర్ణముగా తొలగించివేసెనా; లేదు; వానికిసహా సౌఖ్యమును ఆనందమును వి

చ్చలవిడిగా వెదజల్లెను వృద్ధినొందుచున్న ఆయన ఆనందపుప్రవాహము లు అంతటను పారుచున్నవి. ఒకనీటిబిందువును పరీక్షింపుము? అదియెట్లు అసంఖ్యాకములగు జీవులతో నిండినదియు, మితిలేని సౌఖ్యముతో పూర్ణమయినదియు నయియున్నది. అడవిలో ప్రవేశింపుము యెట్లు జంతువుల మందలు చెట్లనీడను పండుకొనుచున్నవో యెట్లు పూర్ణమయిన తృప్తితో నెమరువేయుచున్నవో పక్షులెట్లు తమ మనోహర స్వరముల చేతను ఆనందములను తెలుపుచున్నవో యెట్లు వర్షకాలపు ఆరంభ జల్లులచే జంతువుల వలె వృక్షములు సంతసమును కనుపర్చుచున్నవో చూడుము. అయితే యీ అద్భుతసృష్టి వెలువడినది యానోగులేని జంతువులకొరకును చలనము లేనివృక్షములకును కాదు; జ్ఞానసౌందర్యముల కాకరమగు యీనిరుపమానసృష్టి యీ నోరులేని జంతువులయొక్క సొత్తు కాదు. అవియీశ్వరుని మహోద్దేశ్యమును గ్రహింపజాలవు. ఉత్కృష్టమయినట్టియు అద్భుతమయినట్టియు సౌందర్యముతో నలంకరింపబడిన యీలోకమును చూచుటవలన అవి ఆయానఘనతను గ్రహింపజాలవు. ఆత్మనుసృజించుటవలన సృష్టిఘనతను ఆయనపూర్తిపరచెను, ఆయన ఆనందస్వరూపమును ప్రత్యక్షముచేసెను. భవుతిక ప్రపంచము యంత్రముమాత్రమేఅయివున్నది, పక్షులను మృగములును వాని వాని సహజగుణములకు దాసులయియున్నవి; శాశ్వతత్వస్వభావమును, పరమపురుషస్వభావమును పొందినమానవుడుమాత్రమె ఆయన అనుగ్రహమువలన ఆయన కుమారుడనెడి పేరునకు అర్హుడు జంతువర్గమునకు ఆయన కలుగజేసిన ఆసౌఖ్యముతో మానవునితృప్తినొందునట్లు చేయలేదు. అవి ఆసౌఖ్యమునుమాత్రమే యెరుగును. అయితేయింద్రియసౌఖ్యముతే

మానవునిసర్వస్వము కాదు. తమ ఆత్మల నభివృద్ధి పరచుకొనక బహిష్టా
నందమునను భవింపజాలనివారు ఈశ్వర రాజ్యసుఖమే మాత్రమును లేని
వారు కావలసినదేనా? కాదు; యితరజంతువులకువలెనే ఆయన వారి
కి యనేకసంతోషవిషయములను కల్పించియున్నాడు; సంవత్సరముతరు
వాత సంవత్సరమును, దినువుతరువాత రుతువును, సూర్యోదయము మొ
దలు ఆ సమయమువరకును అనేకవిధములవారు సంతోషపరుపబడుచు
న్నారు. అయితే ఈశ్వరునికరుణనుచూడుము; ఆమానవుని యీసంతో
షములతో తృప్తినొందునట్లు చేయలేదు; ఆహార సిద్ధిలవలన మాత్రమే
మానవుడెప్పుడును సుఖముగానుండజాలడు; వాడు విషయసుఖముల అ
నుభవముచేతమాత్రమే యెప్పుడును తృప్తినొందజాలడు. నిద్రించుచున్న
ను, గొప్పభ్రమలో మునిగిపోయినను మానవాత్మ యీసౌఖ్యము అన్ని
టితో నెప్పుడును తృప్తినొందదు. విశేషవృద్ధిచేతనుసహ సిరిసౌఖ్యములచే
తను చుట్టబడినప్పుడు సహితము తేలమానవుడుసుఖముగానుండడు? ని
రుపమానధనాధికారముల ననుభవించుచునుండియు, తనయాజ్ఞచే ప్రతివి
షయమును జరుపుకొనుచు, "నే నేల సుఖముగా లేన" నివాడు తనను తాను
అడిగికొనినచో అతనివ్యర్థహృదయమందు సుఖములేదని ప్రత్యుత్తరము
సిద్ధముగానుండును అతృప్తి వానిపీడించుచుండుట యందేమి ఆశ్చర్యము
న్నది? మానవుడేసౌఖ్యములన్నిటితో తృప్తినొందవలయునని ఈశ్వరో
ద్దేశము కాదు. సమస్తసౌఖ్యమును సర్వఫలములనుదయచేసెడి ఈశ్వ
రునియుద్దేశమునకువ్యతిరిక్తముగా పరివర్తింపుట మేలుకొరకై యుండునా?
మనమీవిధముగా తృప్తిగాని సంతుష్టిగాని సంపాదింపగలమా?
యీవిషయములన్నిటితో సుఖపడియుండుట మనయిచ్ఛయా? యీవిష

యసుఖములకంటె మనకు ఘనతరములైనయునవరములు లేవా? దయాస త్యశీలములయందభివృద్ధినొంది తనను సమీపింపవలయునని ఆయన యి చ్ఛయైయున్నది; మానవుని సృజించినయుద్దేశమిదియే. దేవతలతోన హవాసముచేయుటకర్హులముగా ఆయన మనలనుసృజించెను; మనలనా యనవయిపున కాకర్షించుకొనుటకు ధర్మమునకు హక్కుదారులనుగ మ నలచేసెను. విషయసుఖములో మునిగిపోవుటకై మనలనాయనసృజించ లేదు. ధర్మముకొరకును ఈశ్వరునికొరకును యెన్నివేలవిషయసౌఖ్యము లను మనంతటమనము నిరాకరించుకొనలేము! అయితే ఆయనయందా నందించునప్పుడును, యితరజంతువులవలెఆహారపానీయాశక్తమతిభ్రిమ లోనుండునప్పుడును మనమట్లుయెన్నడును చేయలేము.

ఓపరమాత్మ! మమ్ములనందరను నీవయిపునకు నడపింపుమా; మాదేహమును, మానసమును, ఆత్మను శాశ్వతత్వమునకు నియమింపు మా. నిన్నువిడచిమాకు శాంతిలేదు, సుఖములేదు. మాహృదయము లప్పుడు దుఃఖాంధకారముచే కప్పబడియుండును. నీవులేక మాసుఖమే దుఃఖము, మావృద్ధియేక్షీణత, మాజయము అపజయముమాత్రమే, మాదేహము, మామానసము, మాశక్తులు అన్నియునీనుండియే; కా వున వానిని నీశేవకై వినియోగింపుము, మాహృదయములను నీకై లేవ నెత్తుము.

16 వ ధర్మోపదేశము.

నసేతుర్విధృతిరేషామ్లోకానామ్ అసంభేదాయ

*భేదపడకుండుటకొరకు యీసమస్తలోకములకును ఆయన ఆధారుడును మూలమును అయివున్నాడు. సర్వమునకును నియామకుడైన ఆపరమేశ్వరుని అధికారమువలన సృష్టియంతయు నడిపింపబడుచున్నది. ఆయన సాధారణముగా కలిగియుండుటచే జంతులోకము దానివిధులననుసరించుచున్నది. మానవులందరును, జంతువులన్నియు, ఆపరమాత్ముని హృదయమున హత్తుకొనియున్నవి. ఉనికినికలిగిన లోకములన్నిటిని తెలిసికొనుటకుగాని నిరూపించుటకుగాని సాధ్యముకానట్టికాలమున సృజించి, గృహముయొక్కగాని నావయొక్కగాని నిర్మాతతనపనిని నిర్వర్తించి దానితోనెట్టిసంబంధమునువుంచుకొనక విడచివెళ్లులాగున ఆయనవానిని విడచినాడా? ఆయన అట్లువిడచివెళ్లిన, లేక ఆయన దృష్టినింకను కాపాడుచున్నాడా? ఆకసమంతయు సర్వకాలమును ద్రష్టవలెను, రక్షకునివలెను, సమస్తమునకును యిచ్ఛాశక్తిగనువున్న ఆయన ఆస్తిక్యముతోనిండియున్నది ఆయన యిప్పుడునువున్నాడు; మనమందరమును ఆయనయందుజీవించుచు, ఆయనయందు మనజీవమునుకలిగియుందుము. ఆయనతోసంబంధించియున్నాము. సృష్టిఆయనయిచ్ఛచేకల్పింపబడి ఆయనయిచ్ఛచేత కాపాడబడుచున్నది. ఆయనయిచ్ఛప్రస్తుతకాలమందువలెనే పూర్వమును ఒక్కటిగానేయున్నది. ఆయనయిచ్ఛాప్రవాహము సృష్టికాలమునుండియు ప్రవహించుచు బ్రహ్మాండము కాపాడబడుచున్నది. నేను మాట్లాడనారంభించినప్పుడు అట్లుచేయుటనా యిచ్ఛయైయున్నది;

యిప్పుడు నేను మాట్లాడుచున్నాను, యెందుచేతనంటే నాయిచ్ఛకు తెంపు లేదు; దానికి తెంపుగలిగినక్షణమున నామాటలుఆగిపోవును. ఈశ్వర యిచ్ఛకు తెంపుగలిగినక్షణమున, యీసమస్తలోకముల నాశనమునుకలుగును. యిచ్చటను ఆయన వున్నాడనియు, ఆయన సమస్తమునకు ప్రాణమువంటివాడనియు, ఆయన జీవముగల దేవుడనియు చూచుచు మనమాయనను పూజించుచున్నాము. యిప్పుడు నేను మాట్లాడుటలో నాయిచ్ఛాయునికి తెలుపబడుట లేదా? నీవు నన్ను చనిపోయిన శవముగనా లేక జీవించియున్న మానవునిగనా చూచుచున్నావు? అప్పుడునా వాక్కునకు వాక్కు అయినట్టియు యెవనియిచ్ఛచే నావాక్యములు వెలువడుచున్నవో అట్టియు నాదేహమునకు ప్రాణదాతయు, సృష్టినంతను ప్రాణముతోడను చయితన్యముతోడను నింపినట్టియు, ఆయన నాకంటె నెక్కుడు ప్రాణవంతుడు కాడా; ఆయన ప్రాణమువంటివాడు కాడా ఆయన ప్రాణస్వరూపుడయి వెలయుచుండిన జీవముగల దేవుడు. యీ జీవముచుట్టును సృష్టియంతయు తిరుగుచున్నది. సమస్తమును ప్రాణతేజముల నాయనవలన పొందుచున్నవి. ఆయన యీ భక్తసంఘమునకు రక్షకదేవుడు. మన మాయనకు పూజనర్పించునప్పు డాయన దాని నందుకొనుచున్నాడు. మనమాయనను తండ్రివలె చూచుచున్నాము. భూతభవిష్యత్ కాల విషయములు విచారింపనవసరము లేదు. మనకు ప్రకాశమును కలిగించు మన యెదుటనుండు దీపమును, ప్రాణమును, వాక్శక్తిని, గ్రహణశక్తిని కలిగించెడి మనచుట్టునుండు వాయువును, యివన్నియు ఆయన యిచ్ఛ నాధారముగాగొని యున్నవి. ఆయన యిచ్ఛకు తెంపుగలిగెనేని యీదీప మారిపోవును. యీవాయువు చలనరహితమ

గును. వాక్కు నిలచిపోవును సృష్టియంతయు ఆజగత్ సృష్టి స్థితికారణుని యిచ్ఛననుసరించుచున్నది. ఆయన రాజులకు రాజును, చక్రవర్తులకు చక్రవర్తియు, త్రిలోకములకు రక్షకుడును అయివున్నాడు.

"ఏష సేతుర్విధరణ ఏషామ్ లోకానామ్ అసంభేదాయ"

"భేదపడకుండుకొరకు ఆయన సమస్త లోకములకును ఆధారుడును మూలమును అయివున్నాడు" ఆయన యింకను సృష్టికంతకు ప్రాణమయి వెలయుచున్నాడు ఆయన సమస్తమునకును అతీతుడయి యున్నాడు. ఆమహాపురుషునికవి గుర్తుమాత్రమునసే అసంఖ్యాకములగు లోకములు పరివర్తించుచున్నవి. ఆయన వేలిగుర్తు మనమెక్కడచూడము. సృష్టియందు మన మెవని అంగుష్ఠాధికారమును చూచుచున్నాము; యెవని వేలిగుర్తువలన కోట్లకొలది లోకములు పరివర్తించుచున్నవో ఆసర్వనియంత వ్రేలిగుర్తును మనము దానిలో చూచుచున్నాము. అభివృద్ధిస్థితినుండి క్షీణత్వమునకు నీతివంతుడు వచ్చినప్పుడును, తరువాత తనవృద్ధిని తిరిగి పొందినప్పుడును, వృద్ధినుండి క్షయమునకును, క్షయమునుండి వృద్ధికిని లోకముతో వాడు పోరాడునప్పుడును, తనమతమునందు విశ్వాసముగలవాడయి దృఢమనస్కుడయినప్పుడును, శరత్కాల కాంతియందు పూర్ణచంద్రుడు ఆకసమున వర్తించుచు మేఘమునుండి మేఘమును దాటుకొని పోవుచు నిర్మలాకాశముచేరి తన స్వచ్ఛమయిన ధవళకిరణంబులచే భూమినలంకరించి మనకు నేత్రపర్వముగావించునప్పుడును, వానిలో యెవని వ్రేలిగుర్తును మనము చదువుచున్నాము? జీవచరిత్రయందు మనమేమి చదువుచున్నాము? యెల్లమంది

వస్తువులమీదను దానిచిహ్నమునుంచెడి ఆ వ్రేలిగుర్తును మనము దానిలో చూచుచున్నాము.

ఆత్మ పాపభూయిష్టమై అజ్ఞానాంధకారమున మునిగినప్పుడును, విచారముతోడను పశ్చాత్తాపముతోడను స్పృశించి తరువాత ఆత్మశాంతిని తిరిగిపొందునప్పుడును, పాపబాధలనుండి విడిపింపబడి నూతన శక్తితోడను, నిష్కల్మషత్వముతోడను, ప్రవర్తించునప్పుడును, యెవనిచేతిగురుతును మనము కనుగొనుచున్నాము? సర్వ నియంత యయిన యెహోవా!స్తసాజ్ఞను మనము దానిలో చూచుచున్నాము. యెవనియిచ్ఛచే యెండిపోయినభూమి వర్షధారలచే చల్లబడుచున్నదో ఆయన యిచ్ఛవలననే పశ్చాత్తాపహృదయము నెమ్మదిపడుచున్నది. ఆయన మనలనేమియు గమనింపడా? పాపమునందును దుర్మార్గమునందును యింతగా మునిగిపోయినను ఆయన మనపయిపు ఒక్కచూపునయినను యెప్పుడును పరుపనంత మనఆత్మలఅసహాయముగ వదలివేసినాడా; యీదినమునసహా యిచ్చుటకు మనలనెవరుపంపినారు? సోమరితనము సౌఖ్యమునందలి ప్రేమ సంతోషమునందు యిచ్ఛ యింకననేక దుర్వాంఛలును మనస్సు నరికట్టును. వాటిని గమనింపక యీపరిశుద్ధ బ్రహ్మసమాజప్రార్థనామందిరమునకు మనల నెవరు తీసికొనివచ్చిరి? వుదయకాలపుమంచును విడగొట్టుటకు సూర్యుని పంపినటువంటి ఆయనయే యీ పరిశుద్ధ సమాజములోనికి తీసికొనివచ్చి మన హృదయ మాలిన్యమును పోగొట్టినది ఆయనయేకదా; యిప్పుడు యిక్కడకు వచ్చుటవలన నీవు పరిశుద్ధపరచబడితివి కావున ప్రేమా పుష్పముల సర్పించుటవలన పరిశుద్ధ హృద

యముతో ఆయనను పూజింపుము. భూతభవిష్యత్ కాలములగూర్చి
మనమాలోచింప నవసరము లేదు. ఆయన యిచ్చట వుండుటనుజూచి ఆ
యనకు మీహృదయము లర్పణచేయుడు. ఆయనశక్తి అంతటను వ్యా
పించియున్నది; సర్వమునకును సాక్షీభూతుడయి బాహ్యాంతరములయం
దంతటను ఆయనవున్నాడు. మనమొక వున్నతపర్వత శిఖరమున నెక్కి
అచ్చటనిలచి మననేత్రములచే ఆకసములో జొచ్చుకొనిపోవు మరియొక
పర్వతశిఖరమును చూచితిమేని అచ్చటసహితము ఆయనఘనతను మన
ముజూతుము, సముద్రపుఒడ్డున నిలచి నురుగులతోనిండిన వరుసగావుం
డెడు వున్నతతరంగములను వీక్షించితిమేని అచ్చటసహితము ఆయనప్ర
భుత్వమును మనముచూతుము. నదియొడ్డను వృక్షచ్ఛాయలను మనము
నిలచి మనయెదుటనుండెడు ప్రవాహచలనమును మనము గమనింతుమే
ని అచ్చటసహితము ఆయన ఆనందావిర్భావమును మనముచూతుము.
ఆయన సర్వకాలములయందును సమముగనున్నాడు. ఆయనకుచీకటి,రా
త్రియు,ప్రకాశించుమధ్యాహ్నమును అన్నియుసమానము లే.ఆయన ఆత్మ
అంతర్యమునందున్నాడు. ఆయన సంతోష సౌందర్యరాశి సమస్తమును
వానిసౌందర్యమును ఆయన సౌందర్యమునుండియే పొందినవి. ఆయనశ
క్తివలన ప్రకాశమానుడయిన సూర్యుడు వుష్ణతేజ కిరణములను పరపు
చున్నాడు, ధావళ్యుడయిన చంద్రుడు దవళతను కురిపించు చున్నాడు.
కారుమేఘమధ్యస్తమయిన విద్యుత్కాంతి ఆయనకాంతిచే ప్రకాశించు
చున్నది. ఆయనను మనము చూడజాలకుండినచో సమస్తమును అంధ
కారమును కాంతిహీనమునయ్యెడిదే, నక్షత్రగోళకోటులుగల హద్దులే
ని ఆకసము సంతోషహీన మయినదయ్యెడిదే. ఆయనలేక సృష్టియంత

యు శూన్యగేహమయియుండును? శూన్యగృహమునందేమి సౌందర్యముగలదు; అట్లే మన హృదయములును వుండును. ఆయనలేక యీ హృదయము శూన్యహృదయము హృదయము ఆయనవునికిచే నిండింపబడకపోయిన ఆవ్యర్థహృదయముతో మనమేమి చేయగలము? యీ సృష్టి ఆలయమునందును యీహృదయ సింహాసనమునందును మనము ఈశ్వరుని కనుగొనకుండిన సమస్తమును నిరాశాంధకారము; బాహ్యాంతరములయందు నిరాశ. ఆయనలేక సృష్టియంతయు వుద్దేశ్యరహితము. ఆదర్శహీనము, అగ్రాహ్యము. నియమరహితము, జ్ఞానవుడనయియుండి ఆయనను నేనుజూడకుండిన యీజన్మ వ్యర్థము. అయితే యీశ్వరునిదయ యెంతఘనమయినది. మన ఆత్మనంతయు ఆయన వునికిచేత నింపివేసెను. మనప్రేమ, కృతజ్ఞత, దయ, పరిశుద్ధవాంఛలు ఆయనవొక్కని పూజించుటచేతనే అన్నియుతృప్తిజెందుచున్నవి. ఆయన కృతజ్ఞులయిన కుమారులందరేకమయి పూర్ణ హృదయములతో ఆయనను పూజించెడు ఆస్థలము స్వర్గతుల్యము. యీ లోకమును విడిచి ఆ శాశ్వతలోకమునందు మనమేమిజూతుము; యిదిఅనగా

"మధ్యేవామనమాసీనమ్ విశ్వేదేవాఉపాసతే"

దేవతలువారిమధ్య ఆయననుపూజింపుచున్నారు. దేవతాసంఘములో ఆ దేవతలదేవుని పూజింపశక్తులమగుట యెట్టిమహాభాగ్యము! మనఆత్మలు వృద్ధియొక్క ఒకస్థానమునుండి మరియొకస్థానమునకు అభివృద్ధినొందుచు తుదకు ఆయనహృదయముకు హత్తుకొనును. ఓపరమాత్మా! మేమెప్పుడును మాహృదయములయందునీసౌందర్యమును తిలకిం

తుడుగాక: సూర్యచంద్రనక్షత్రవిద్యుత్ ప్రకాశములగు యీసమస్త తేజములకును నీవు తేజమవయి యున్నావు. సమస్తసృష్టియు నీ తేజముచే వెలుగుచున్నవి. మా నేత్రములయొక్కయు, మా ఆత్మలయొక్కయు తేజమువు నీవే. నీవు తేజమునకు తేజమును సౌందర్యమునకు సౌందర్యమును. పాపబాధలనుండి నీవు మమ్ము కాపాడునెడ నీవు తక్షణమే మమ్ముల నీమార్గమున నడపింపుము. నేనింక లోకబాధలపడజాల. నీవు మా నేత్రముల యెదుట నిన్ను నీ వావిర్భవింపజేసికొనెదవా? నీవు లేక సూర్యచంద్రనక్షత్రములు సంతోషహీనములగును నా హృదయప్రభువా! నన్నెప్పుడును నీహితునిగను సహచరునిగను చేసికొనుమా. "ధనమును, గౌరమును నేను నీవద్దనుండి కోరను. శాశ్వతకాలము నీస్నేహితునిగను సహచరునిగను వుండులాగు ననుగ్రహింపుమా.

16వ ధర్మోపదేశము.

"ఆత్మానమేవ ప్రియముపాసీత"

"ప్రియమయిన దేవుని పూజింపుమా"

సృష్టికర్తయు జగద్రక్షకుడును నయిన ఆ పరమేశ్వరుని ప్రియదృష్టిచే సృష్టియంతయు ప్రవర్తించుచున్నది. మహాసముద్రములతో కూడిన యీ భూమిమీదను, అసంఖ్యాకములగు లోకములతో కూడిన ఆకసము మీదను, అన్నిటిమీదను ఆయన ప్రియదృష్టి ప్రసరించుచున్నది. ఆయన

సృష్టినంతను ప్రేమించుచున్నాడు; యీజంతువులలోను, జీవులలోనుదే
వినుండి ఆయన ప్రేమను తిరిగినిరీక్షించుచున్నాడు? జీవముగలవియు, ని
ర్జీవముయినవియు అన్నియితరపదార్థములును ఆయనప్రేమను తిరిగిచూప
జాలవు; మానవుడుమాత్రమే ప్రేమనుతిరిగిచూపుటవలన ఆయనప్రేమ
ను గ్రహింపగలడు. ఆయన అన్నియితరజంతువులను ప్రేమించుచున్నాడు
అయితే వానినుండి తిరిగిప్రేమనునిరీక్షించడు. మానవునివాడు తిరిగితనను
ప్రేమింపవచ్చునని ఆయన ప్రేమించుచున్నాడు. ఆయన వానిని ప్రేమించి
వానినుండి తిరిగిప్రేమను అంగీకరించుచున్నాడు మానవుడు యీలోక
మును ప్రేమించి యుండుటలో మాత్రముతృప్తిపొందియుండక సృష్టికిహి
తుడయిన ఆపరమాత్మకు తనప్రేమనువ్యాపింపజేయుచున్నాడు. ఆయన
మానవునినుండి తిరిగిప్రేమనునిరీక్షించుచున్నాడు; కావున ఆయనవాని
స్వతంత్రునిచేసెను, మానవుడుప్రేమాకట్నమును చెల్లించుట తనశక్తిలో
నిదై స్థితిలోనుంచబడినాడు. అట్టిస్వాతంత్ర్య స్థితి మానవునకుప్రసాదిం
పబడకుండిన, దేవుడు వానినుండి తిరిగిప్రేమను నిరీక్షకుండెడివాడే. కేవల
ము సృష్టికిదాసులయిన వాటినుండితిరిగి ప్రేమను ఆయననిరీక్షించలేదు
స్వతంత్రులయినట్టియు, తమంతటతాము ప్రేమాకట్నమును చెల్లించ
కలిగినట్టియు, వారినుండియే ఆయన ప్రేమను తిరిగినిరీక్షించుచున్నాడు;
అట్టివారుమాత్రమే మానవులు. ప్రేమ బలవంతమువలనగాని ప్రేరేపణకు
గాని దాసికాదు. ప్రేమాధనము చేకొనదగినదిగాని శక్తిచే నియమింప
బడతగినదికాని కాదు. యజమాని దురదృష్టుడయిన దాసినుండి వా
నిమెప్పుటవలన ప్రేమాకట్నమును పొందగలడా? ప్రేమావానముస్వతం
త్రముయియున్నది మానవుడు తననుప్రేమింపవలెనని ఈశ్వరయిచ్ఛ అ

యియున్నది; కావున ఆయన మానవుని స్వతంత్రునిగ చేసెను. ఎల్లయితరవస్తువులను, అన్ని యితరజంతువులను, అనుల్లంఘ్యములగు సృష్టిశాసనములకు బద్ధములగునట్లు జేసెను. మానవునకు స్వతంత్రయిచ్ఛవలన అనుసరింపబడవలసిన మతములదయచేసెను; ఆయన మానవుని ప్రేమాశాట్నమును చెల్లించుటకు బద్ధునిగాచేయుటలేదు నీతియందభివృద్ధినొందినట్టియు. స్వతంత్రమై స్వేచ్ఛకలదియై ప్రేమాపూర్ణమయిన ఆత్మనుండి ఆయన తిరిగి ప్రేమను నిరీక్షించుచున్నాడు. దాసియయియున్నట్టియు విషయవాంఛలనాధారపర్చుకొనినట్టియు ఐహికసుఖములలోపడి కొట్టుకొనుటవలన దుర్బలత్వమును పొందినట్టియు, విషయవాంఛలగణనసేయక ఘనమైన మతకర్మములనుసరింపజాలనంత బలస్వాతంత్ర్యములు లేనిదియు, నయిన ఆత్మనుండి ఆయన ప్రేమను తిరిగిపొందజాలడు. ఆయనదయను పరిశుద్ధతను శీలమును చూచునప్పుడు అప్రయత్నముగ మనమర్పించిన ప్రేమను, దానినిమాత్రమే ఆయన అంగీకరించును మతాభివృద్ధి నొందినకొలదిని దాని సౌందర్యమును, సంతోషదాయకములగు లక్షణములును; అంతట ఆనందకేస్వరూపముగా గలిగిన పరమేశ్వరునివయి మనకు ప్రేమ అప్రయత్నముగ ప్రవహించును; మతస్వభావమిట్టిది దానియంతటయది యెప్పుడు ప్రవహింపదు? మనహృదయమందలి ప్రేమను పశుకృత్యములచే చల్లార్చినప్పుడుమాత్రమే. నిశ్చయముగా స్వతంత్రమయినట్టియు సులభముగా విషయవాంఛాదితదురాలోచనలని గ్రహించునట్టియు ధర్మశీలములయందభివృద్ధినొందినట్టియు, ఆత్మకు యీశ్వరుని ప్రేమించుటకంటె మధురమయినవిషయమింకొకటికలదా? ఆయన ప్రేమకొరకు సమస్తసౌఖ్యములనందు సులభముగా విసర్జింపగలదు; సమస్తకష్టములను సులభముగా

నిగ్రహింపగలదు సూర్యోదయమయినప్పుడు రాత్రియందలి అంధకారా
మును పురయకాలమందలి మంచునువిడిపోవులాగున (వేమాదర్శ. మా
నీఆత్మయొక్క యెల్లభయములును అన్ని సందేహములును తీరిపోవ
ఆత్మానందమనెడి స్వచ్ఛమయిన చంద్రకాంతి పరిశుద్ధహృదయము
దయమునందు ప్రవేశించును. ఆకాంతి యందు వాడు యీశ్వర ము
మును దర్శించునప్పుడు, ఆహా అది యెంతి కెట్టి ఆనందము! ఏకమయిపున
ఆత్మానందమనెడి స్వచ్ఛతేజమును, మరియొకటయినట్టి యీశ్వరముఖ
పరిశుద్ధచింతనమును, యీరెండు తేజములును అయిక్యమగుటవలన యె
ట్టిఅద్భుతమయిన మహిమ ఆవిర్భవించుచున్నది? యీవిధముగా అద్ద
మువలె ఆత్మ అంతకంతకు స్వచ్ఛమగుచుండగా దానియందు యీశ్వ
ర ప్రతిబింబమును స్వచ్ఛతరమగుచుండును. మనఆత్మలో ఆయనతో అ
యిక్యము పొందినప్పుడు సమస్తమును అమృతమగును, జగత్తంతయు
నూతనరూపము దాల్చును; అపరిశుద్ధమయినదేదియు నిలవదు; అప్పు
డీలోకము ఆయన ఆలయము; సర్వమును ఆయన ఆస్తికతచే నింప
బడినది. దేవునివిడచి మన స్వల్పవిషయములలో పనికలిగి యున్నప్పుడు
యీలోకము దాని నిజమయిన అనామధేయతతో మనకు కనబడును.
దేవునికంటె భిన్నమయిన మరిదేనియందయినను మన హృదయములు
నిలచినచో దానివలన మనము నష్టపడుట నిశ్చయము. ధనమును గౌర
వమును నీవెంతగా సంపాదించినను, నీశక్తిని నీఘనతను యెంతయెక్కు
వగా నీవు వ్యాపింపచేసినను, శాంతిని నీవెప్పుడును సంపాదింపజాలవు.
యీలోకములో ప్రతిదియు క్షణభంగురము. లోకవాంఛా తత్పరుడయి
న మానవునకు అభగ్గివద్భక్తుని వాక్యములు నిశ్చయముగా యదార్థ

మయినది. "నీకు ప్రియమయినది ఐశ్వర్యము; ఈశ్వర సంబంధమయిన దాని నీవు సంపాదింపుము, శాశ్వతజీవమనెడి ధనము నీ కొరకు నిలువ యుండును; నీవీధనమును సంపాదింపగలిగిన యింక ప్రతిదియు నీవిచ్చి వేయగలవు. యేకాలమందయినను యెట్టిస్థితిలో నయినను దానిని నీవు పోగొట్టుకొందువనెడి భయము లేదు". ఆయన మనతో నివసించుచున్నాడు; ఆ శాశ్వతజీవపు స్నేహితుడు యెప్పుడును మనలనువిడువడు. ఆయన మననుండి తిరిగే ప్రేమను నిరీక్షించుచున్నాడు. మన ప్రేమాకట్నము నాయనకు చెల్లింప నంత కృతఘ్నులముగ మనముందుమా? మన దేవునకు కొంచెమయినను విడువనంత మన ప్రేమనంతను అర్పించవలసినదిలోకములో నేమికలదు; దేవునినుండి మనల వేరుపరచి యుంచుటకు లోకములో నేమియాకర్షణముకలదు? లోకమందలి కష్ట సుఖముల మనమందరమెరుగుదుము. ఆ స్వయంభుని శాశ్వతజీవుని విడచి లోకమందలి క్షుద్రవస్తువులతో మనమేమిచేయగలము? ఆయనను పోగొట్టుకొని శాశ్వతకాలమునకు మనకు ధనమెవరు; సర్వకాలమును మనల రక్షించువారెవరు? మనకు శాంతియెక్కడ? మనకు మోక్ష మెక్కడ? మనమందరమును కలసి ఆయనకు ప్రేమాకట్నము నర్పింతుముగాక అట్లుమనజన్మమును సార్థకము చేసికొందముగాక, యిచ్చట వారమున కొకసారి మనము చేరుచున్నాము. దానిఫలమును ఒకరోజుమాత్రమే నిలువవలయునా, మన మిచ్చట సంపాదించునది మనతో యెల్లకాలమునుండవలయునని మన ఆశయయి యున్నది. మిగతా ఆరురోజులకును దానిచింతనము మన హృదయమందు నిలచు లాగున ఆయన ముఖమును అంతరదీపముగా దర్శింపుము; మనఆత్మాభివృద్ధి మనవుద్దేశ్యమయిన

న్నది. క్షణభంగురమయిన యీ రెండు గంటలలో మనమేమి చేయుదము యీ స్థితి వాక్యకర్మలయందు పరివర్తింపబడిన యీ లోక దుఃఖము నుండి మిమ్ము వృత్తమస్థితికి కొనిపోవుచుండిన పాపమునకును దుఃఖమునకును చారరానిస్థలమున మిమ్ములనుంచుచుండిన యిచ్చటికి వచ్చుటవలన ఫలమేమి? మత మొక్కదినమునది కాదు రెండుఘంటలది కాదు దేవుడీకాలమునకు మాత్రమే కాదు ప్రతిదినమును మతాచరణములవలన మనలను మనము బలపర్చుకొనవలసియున్నది. ఆత్మశోధనలవలన మన రహస్యపాపములను మనము తొలగించుకొనవలసియున్నది. ప్రతిక్షణమును లోకములో పోరాడవలసియున్నది. ప్రేమయందును, ధర్మమునందును, అనుభవమును వృద్ధినొందవలసియున్నది. ప్రతిదినమును ప్రతిసాయంత్రమును దేవునియెదుట మనహృదయ గంవారములను తెరువవలసియున్నది. శాశ్వితకాలము మన మాయనకొరకు స్వాభిమానమును విడువవలసియున్నది. మన మిచ్చట ఆయనను పొందినచో లోకములో మనకు భయము లేదు. యిచ్చట యేకొరతయు లేదు. యెల్లకాలమును ఆయన అనుగ్రహముచే నన్ను చుట్టుకొననిమ్ము. అప్పుడు మరణసమయమున నా దేశములో నున్నానను కొనుటకు బదులు పరదేశములో నివసించితినని సంతోషమును పొందుదును. విరాపూర్ణహృదయములను పూర్ణమానసములను పూర్ణఆత్మలను ఆయనకర్పింపుడు. ఓ పరమకారుణ్యుడా! సమస్తమును నీకర్పించుటవలన మేము నిర్భయులముగా నుండు దినము వచ్చుగాక.

17 వ ధర్మోపదేశము.

"యథా సౌమ్యవయాంసి వాసోవృక్షం సంప్రతిష్ఠంతే ఏవంహవై తత్సర్వంపర ఆత్మనిసంప్రతిష్ఠతే"

"ఓసౌమ్యస్వరూపుడా! పక్షులు వృక్షమును నాశ్రయించుకొనునట్లు సమస్త వస్తువులును పరమాత్మ నాశ్రయించుకొనియున్నవి"

ఈశ్వరుని ప్రత్యక్ష ఆస్తికతను యిచ్చట నిరూపించుకొనుటవలన మన మేమి లాభమును పొందితిమో, మనయందు ఆయన పరిశుద్ధాత్మ యెంతవరకు పరిఫలించినదో ఆయనతో మనసంబంధము నెంతవర కనుభవించితిమో యిప్పుడు మన మనము విచారించుకొందము. మన దేవుడు "మహాన్ప్రభుర్వై పురుషః" మహాత్తయిన గొప్పపురుషుడని మన మెరుగుదుము. ఆయనను మనము ప్రేమింపలేనట్టియు, ఆయనతో నివసింపజాలనట్టియు, ఆయనకు మనసు సర్పణ చేసికొనలేనట్టియు స్వరూపుడును తండ్రియు ఆయన కాదు. ఆయన సింహాసనమును మనము సమీపింపజాలనట్టియు తెలసికొనజాలనట్టియు నిరూపింపజాలనట్టియు స్థలమున ఆయన నివసించుటయు లేదు.

అయితే యిచ్చట మన మెవ్వరి పూజించుకొరకు చేరితిమో ఆయన మనతో నివసించుచునే యున్నాడు. అంతేకాదు మన ఆత్మయందు నివసించుచున్నాడు. ప్రేమాపుష్ప సమర్పణము నాయన అంగీకరించుచున్నాడు, మన ప్రార్థనావాక్యముల వినుచున్నాడు. మనదేవుడు అనంతుడును శాశ్వతుడున నెడి యీసత్యము మనమానసములందు బలముగా నాటుకొని యున్నది. సూర్యచంద్రగ్రహ నక్షత్రములు లేనప్పుడు

ను కటిక చీకటి ఆకాశమున పరివర్తించుచున్నప్పుడును యీపరమాత్మ జ్యోతులకు జ్యోతియయి ప్రకాశించెను. యీ అనంతుడయిన దేవుడు ఒక్కడేయయి యుండెను. వడ్లును గోధుమలును విత్తనములనుండి పెరుగులాగున సృష్టి జడతత్వమునుండి వృద్ధియైన దీలాగున కాదు. అయితే యీసృష్టి యిచ్ఛామాత్రుడయినట్టు జ్ఞాన స్వరూపుడును, జీవస్వరూపుడును యయినట్టియు పరమపురుషునినుండి వుద్భవించినది. సృష్టి ఆరంభకార్యములనుండి ఆయనయిచ్ఛ తెంపుకలిగియుండలేదు. ఆయన యిచ్ఛాప్రవాహము యిప్పుడుసహితము ప్రవహించుచున్నది. ఆయన సర్వమునకును సృష్టికర్త. ఆయన సమస్తమునకును ఆధారుడు ఆయన యిచ్ఛవలన సమస్తమును సృష్టి అయినది ఆయన యిచ్ఛ వలన సమస్తమును కాపాడబడుచున్నది. ఆయన సమస్తమునకును ఆధారుడనియు సృష్టి నంతయు ప్రేమించుచున్నాడనియు ననెడి మరియొక అమూల్యమయిన సత్యమును మనమిచ్చటనే నేర్చుకుంటిమి. అయితే మానవునినుండిమాత్రమే ఆయన ప్రేమను తిరిగినిరీక్షించుచున్నాడు ఆయన ప్రేమాదృష్టిచే సమస్తమును పరివర్తించుచున్నది. అయితే వానినుండి ఆయనప్రేమను నిరీక్షించడు. అయితే మానవునినుండిమాత్రమే ప్రేమకట్నము నంగీకరించుచున్నాడు. యిది ఆయనతో మన ప్రత్యేక సంబంధము. యితరజంతువులలో అదియెచ్చటను కనుపడదు. ఆయన మననుండి ప్రేమను నిరీక్షించడు. గావున ఆయన ప్రేమను తిరిగీమనము చూపగలుగునట్టి వరము ప్రసాదించెను. యీ వరము మన స్వతంత్రమయియున్నది. మనలను స్వతంత్రులనుగాచేసి ప్రేమించు శక్తి మనకాయన దయచేసెను. మన స్వభావము నాయనమతతత్వము

తోకూడినదానిగా చేసెను. ఆయనసౌందర్యమును ఆనందస్వరూపము
ను దర్శించుటవలన మనము బుద్ధిపూర్వకముగా ఆయనను ప్రేమించులా
గున మనఆత్మలను ధర్మపూర్ణములు చేసెను. ఇది మన వరములన్నిటి
లో శ్రేష్ఠమయినదియు మన జీవితార్థమును అయియున్నది. ఆ ప్రేమ
యే మననుండి ప్రేమను నిరీక్షించును గావున మనపూర్ణఆత్మలను ఆ
యనకు ప్రేమతోనర్పింతుముగాక. మనహృదయములను పరిశుద్ధపరచు
కొని మన మానసము నందలి మాలిన్యమును నీచత్వమును తొ
లగించు కొని ప్రేమకు పరమోద్దేశ్యమయిన ఆ పర బ్రహ్మము
ను మనము ప్రేమింతుము గాక తండ్రి తన బిడ్డలనుండిప్రేమ
నునిరీక్షించులాగున మనహృదయప్రీతిని ఆయననిరీక్షించుచున్నాడు;తన
హృదయములోనికి గ్రహించుటకయి ఆయనతనహస్తములనుజాచుచు
న్నాడు. అట్లేమనఆత్మలనుపరిశుద్ధపరచుకొని ప్రేమాహృదయముల
శాంతినిపొందవలయునని కాలమునకై దేవుడువేచియున్నాడు. ఆయనకుమ
నప్రేమాకట్నమునుబుద్ధిపూర్వకముగానమర్పించునట్టియుమనలనాయనతన
వకౌగిలిలోనికిగ్రహించునట్టియు కాలమునకై వేచియున్నాడు. ప్రేమమన
గొప్పవిలువగలధనము. అమూల్యమయినఆస్తి యేలనన దేవునితండ్రివ
లెను మానవునిసోదరునివలెను అదిచూచును ఆప్రేమనుండికలిగినఆకార్య
ముపరిశుద్ధమైనది దేవునిసహవాసమున ముందటపరిశుద్ధపరచబడినఆప్రే
మలోకమునకుతిరిగివచ్చినప్పుడు మధురోదకముల చేతను ఆనందాంబువుల
చేతనుదాని ప్రదేశములను ఆవరించును. ఆయనను మనము ప్రేమింతుమా;
శాశ్వతకాలముకొఱకునిప్రేమాశ్రయమునకుందుమో ఆయనయెడలమన
ముఆసక్తిగానుందుమా?

నిఖిల ప్రపంచముతో ఆయనకుగల సంబంధమునకంటె మనతో ఆయనకుగల ప్రత్యేకసంబంధము కేవలము వేఱువిధమయినది. బ్రహ్మసమాజ (పరిశుద్ధాత్మసమాజ)మందిరమునకు భూమియాధారమయినట్లును యీదీపమునకు వాయువాధారమయినట్లును, సర్వాశ్రయములకును ఆయన ఆశ్రయుడైయున్నాడు. పునాదిలేక గృహమునిలువజాలనట్లును, వాయువులేకదీపము వెలుగజాలనట్లును. దేవునిఆశ్రయములేక మనముఉండజాలము. వృక్షములమీద పక్షులాశ్రయముపొందినట్లు సమస్తవస్తువులును పరమాత్మనాశ్రయించియున్నవి. సమస్తమునకును ఆయన ఆధారుడైనది యీసంబంధమును సాధారణముగా అన్నియు కలిగియున్నవి అయితే ఆయనతో నాసంబంధము యింతకంటె అధికమయినది. తండ్రివలన కుమారుడుపోషింపబడునట్లు ఆయనవలన మనముపోషింపబడుచున్నాము; లేకప్రజలు ప్రభువువలనను సేవకుడు యజమానివలన పోషింపబడునట్లును మనజీవితముయొక్క ప్రతిక్షణమునందును పోషింపబడుచున్నాము. ప్రస్తుతమును, సర్వకాలమును మనమాయనసేవకులము, ఆయనప్రజలము, ఆయనబిడ్డలము, ఆయనమనతండ్రి, మనతల్లి, మనయజమాని. ఆయనతో మనకు గలిగియున్న సంబంధము స్వతంత్రులమయిన మనము స్వతంత్రులయినయితరులతో కలిగియుండుసంబంధమువంటిది ఆయనను ప్రేమించునట్లు మనలనాయనబంధించియుండలేదు మనమతిస్వభావము ఆట్టినిర్బంధమునకులోబడియున్నదిగాను బెదరింపువలనఆయనప్రేమనాకర్షింపదు; అయితే ప్రేమనర్థించుటవలన మనప్రేమనాయననాకర్షించును. ఆయనయిట్లు చెప్పెను. "నిన్ను వృద్ధిపరుచుకొనుముని శ్వాసమునందు నీఆత్మనుబలపర్చుము దయతో నీహృదయమునునింపుము, నావద్దకువచ్చుటవలన శాంతినిపొం

దము. అయితే ఆయన ఘనమైన నియమములను మనము సర్వదా అనుసరిం పజాలము. మనమెంత మర్త్యులమో మనమెరుగుదుము, మన ప్రయత్నములు తరచు వ్యర్థమగును. ఆపరమావధిని జ్ఞానముచేతను ధర్మముచేతను పొందజాలము. మనమెంత మర్త్యులమో, కొరతయు మాలిన్యమును గలవారలమో ఆలోచించునప్పుడు సమస్తమునకు ఆధారుడయిన మనపరమపితను అప్రయత్నముగా ప్రార్థింతుము; అప్పుడు మన ఆత్మ పూర్ణముగ ఆయనకు లోబడును; అంతట మరియొక మార్గమున మనమెంత మాత్రము కనుగొనజాలకుండుటను మాని మన నేత్రములాయన వైపునకు మల్లును; మన ప్రార్థనలాయనను చేరును, అంతట మనము ఆయన మన ఆశయనియు మన ఓదార్పు అనియు, మన విధేయతకు విషయమనియు, మనము చూతుము. అప్పుడు మన మెవరి సలహానున్న కోరము. అయితే మన మప్రయత్నముగా: నా సమస్తమును, ప్రాణము, హృదయము, ఆత్మను తీసికొనెదనా "యని అగతును పూర్ణవిశ్వాసముతో" ఆయన యిచ్ఛకు మనలనర్పణ చేసినప్పుడు అనుభవించెడి అనిర్వచనీయమగు ఆనందము మన హృదయములో నిమిడింపజాలము, అంతేకాదు, సృష్టియంతయు దానిని నిండించుకొనజాలదు. అర్పణయొక్క ఆ ఆంతర్య స్థితినిర్వచనమునకు ఆయన పూజయయియున్నది. నేనాయనవలన పోషింపబడుచున్నాననియు ఆయన నా ఆధారుడనియు, నేనింత అల్పుడననియు, ఆయనయంత ఘనుడనియు నేను చూచునప్పుడును, మన కొరతలన్నిటి శాంతికొరకు ఆయనన యిఫు మనము చూచునప్పుడును మన ఆత్మల ఆంతర్యప్రదేశమునుండి యీ ప్రార్థన బయలుదేరును. "అజ్ఞానమునుండి జ్ఞానమునకును, అంధకారమునుండి ప్రకాశమునకును, మృత్యువునుండి శాశ్వతత్వమునకును మమ్ములను నడపింపుమా."

ఆయనపూజయందుమనజీవమున్నది, ఆయనపూజయందు మనజీవముయొక్క శాశ్వతాభివృద్ధివున్నది మనమాయనను ప్రస్తుతకాలమున పూజింపుచున్నాము. మనమాయనను భూతకాలముయొక్క జ్ఞాపకమునంకుపూజింపుచున్నాముమనమాయనను భవిష్యత్ కాలమునందుదృష్టినుంచిపూజింపుచున్నాము. మననిజముయినతండ్రియనియు మనపూజార్హుడయినదైవమనియు చూచిభక్తితోడనుగౌరవముతోడను మనమాయనను ప్రస్తుతకాలమున పూజింపుచున్నాము భూతకాలమున ఆయన సంతతసౌఖ్యఅనుభవమువలన మనకృతజ్ఞతార్పణలను ఆయనకుచేయుచున్నాము; పాపమునందువిముఖములగుటకు బలముగలవారమగుటకును భవిష్యత్ కాలమున ఆయనప్రియదర్శనమును చూచుటకుశక్తిగలవారమగుటకును మనమాయనను ప్రార్థించుచున్నాము. ప్రతిదినము అంతనుకంత కెక్కువగా ఆయనదయాభాగ్యములను సర్వదాదర్శించిమనమాయనను పూజింతుముగాక. మనము సర్వదా ఆయనఆశీర్వచనముకై ప్రార్థింపుచు ఆయనకుమనలనర్పణము చేతుముగాక ఆయనవలన బలమును ధయిర్యమును ధర్మమును పొందుదుముగాక. అనుదినమును నూతన ప్రేమాంబుల గ్రహించి మనహృదయముల నంతకంతకునిండింతుముగాక. ఆయనయొక్కయీమానసికపూజ ప్రతివారమును మనమిచ్చట నేర్చుకొనుచున్నాము. ఓపరమాత్మా నీపూజవలనఅనుదినము వృద్ధినొందునట్లును మాజీవితార్థము నుసాధించునట్లును నీవుమాకు నేర్పుము.

18వ ధర్మోపదేశము.

"తదాహం దేవమాత్మబుద్ధి ప్రకాశంముముక్షుర్వై శరణమహం ప్రపద్యే"

"ముముక్షువునగు మానవుని ఆత్మ జ్ఞానమును ప్రకాశింపజేయు ఆదేవు శరణమును పొందుదును"

సమస్త సృష్టికిని దేవునితోఁగల సంబంధము అనగా ఆధారాధేయసంబంధము మానవునకు సృష్టికంతకును సమాన మయినది. దేవునితో మన ప్రత్యేక సంబంధము యింక మరియే యితర దానితోఁగల సంబంధమునకంటె యెక్కువసంబంధమును, వున్నతమును, ముఖ్యమును బలవత్తరమును అయియున్నది. ఆసంబంధముండుటచేతనే మనమీ ప్రార్థనామందిరమున చేరియున్నాము. ఆ సమస్తమును ఆయన నాశ్రయించియున్నది. సమస్తమును ఆయనయందున్నది. ఆయనలేక యెవరును జీవింపజాలరు. ఆయనలేక యేదియు వుండజాలదు. యిచ్చట యీగోడయు యీస్తంభమునుసహా ఆయన నాధారముగాఁ గొనియున్నవి. అయితే అవిఆయన నెఱుఁగవు. మానవునిమాత్రమే యీసంబంధమును తెలిసికొనునట్లు ఆయన అనుగ్రహించెను; అంతేకాక మానవునినుండి పూజను ప్రేమను ఆయన నిరీక్షించును. ప్రేమాకారుణ్యుఁడును, మతాశ్రయుడును అయిన ఆపరమేశ్వరుఁడు మననుండి ప్రేమను నిరీక్షించును. మనహృదయమందలి వినయము, భక్తి, ప్రేమయనెడి పుష్పములు వికాసమునకు ఆయన కారుణ్యుఁడు. మనమాయనకు వానినితిరిగి అర్పించుచున్నాము. ఆయన మనలను స్వతంత్రులనుగాఁజేసెను. మన మాయనను యి

చ్ఛాపూర్వకముగ పూజింపుచున్నాము, మన హృదయములను మానసములను ఆయన కర్పించుటకును. ఆయనను గౌరవపర్చుటకును, ఆయననుపూజించుటకును, ఆయనకు సాష్టాంగపడుటకును. మనలనాయన ఆజ్ఞాపించుచున్నాడు. మనలనుండి ఆయన యేమినిరీక్షించుచున్నాడో దానిని మనము అర్పించుచున్నాము. ఆయన మన అర్పణను గ్రహించుచున్నాడు. మనమాయన కివ్వజాలని దేమియున్నది? మనవలనవచ్చినదేదియులేదు ఆయనవలన సంపాదించినదానిని ఆయనకిచ్చుటకు మనమేల సందేహింపవలెను? మీవిషయవాంఛల నాయనకు బయల్పెట్టుడు మీ కోరికను వృన్నతిచేసి దానిని ఆయన పాదములయొద్ద అర్పించుడు. మీ హృదయపాపములను త్రెంపివేయుడు. వికసించిన మీ హృదయకమలములతో ఆనందస్వరూపుడైన పరమేశ్వరునకు వాని సువాసన నర్పణ సేయుడు.

మనమెవని పూజనిమిత్తమిచ్చుట నేరిచిమో ఆయన మనయెడల అశ్రద్ధగానున్నాడా? లేదు; ఆయనయెప్పుడును మనయెడల అశ్రద్ధగా లేదు. ఆయన మనలను వుపేక్షతో చూచుచున్న వాడుకాడు. ఆయన యెప్పుడును మనతోనున్నాడు. మనతో నుండి మన సత్ప్రయత్నములయందుసహాయము చేయుచున్నాడు. ఆయనయిష్టమునసహితము మనయందుప్రేమను గౌరవమును కలిగించుచున్నాడు. మన మానసములనుండి పరిశుద్ధవాంఛలను వెలిపుచ్చుచు. మనమానసములలోపలికి సత్యంబు తనుపంపుచున్నాడు. మన స్వాతంత్రియమును బలపరుచుచు మన ధర్మమును వృద్ధినొందింపుచును న్నాడు. ఆయనతో మనసంబంధమట్టిది. ఆయనమనయెడల యెట్లునిరంతరమును ప్రేమాబిందువులను కురిపించుచున్నాడో

యెట్లు మనకు యెప్పుడును వ్యర్థముకాని సహాయమును చేయుచున్నాడో మన మెరిగినప్పుడు మన పూర్ణ ప్రియమును ఆయనయందుంచి ఆయనను మనము విశ్వసింపమా? ఓ పాపీ, ఓ నీతిమంతుడవగు తరుణవయస్కుడా! పాపమునుండి విడిబడుటకు నీవు నిశ్చితమయిన తీర్మానమును చేయుచున్నావు నిన్ను ప్రోత్సాహపరుచుటకెవరును లేరా? నిన్ను నీవు దుర్బలునిగ కనుగొనవచ్చును. నీ సహస్ర ప్రయత్నము లన్నియు వ్యర్థములగుట కనుగొని నీవు నిరాశుడవు కావచ్చును. నీ వున్నతమయిన పరమావధిని చేరుటకు నీఅసమర్థత నీ కనుభవము కావచ్చును; అయితే యెప్పుడును నిరాశ చెందవద్దు. నీ మానవ దేహములోనికి యీశ్వరుడు తనదివ్యశక్తిని పంపును ఆయన హస్తముతో నిన్ను పట్టుకుని పాపమునుండియు పశ్చాత్తాపమునుండియు దూరముగా నిన్ను నడపించును. ఆ శాశ్వితలోకమునకు మన ముందరమును యాత్రార్థులము ఆయనను మన మాశ్రయించియుండిన మార్గమందే ష్టములును మనల చేరవు. మనల నిర్భయులగానుండుడని యాజ్ఞాపించెడి పరమేశ్వరుని శరణమును పొందినప్పుడు మన మేభయమును పడనవసరము లేదు మనల స్వతంత్రులగా చేసి మనల నొంటరిగా విడచిపెట్టెను; అయితే ఆయన మనతో యెప్పుడు నున్నాడు.

మనల స్వతంత్రులనుగా చేసి మన అల్పబలమును ఆధారపర్చుకొననట్లు మనలవిడిచిపెట్టెను. మన మొక్కసారి పడిపోయిన సహాయము కొరకు ఆయనను పిలువజాలనంత దూరముగ మనలనుండి ఆయన వెళ్ళిపోలేదు. అది అట్లుండిన మనము స్వతంత్రులము గాకుండినదే మంచిది. అదిఅట్లుండిన పాపికి యేఆశయు మోక్షమునకు యేమార్గమును లే

కుండెడిది. ఆయన మనలను స్వతంత్రులనుగ చేసెను గావున ఆయన మనతోనుండుటకు నింకయెక్కువ యగత్యమున్నది యిందుకొరకే ఆయన నిజముగ మనతోనున్నాడు. మనముకూడ దానిని కొన్నిసమయముల యందనుభవింతుము. బిడ్డను తండ్రి యొంటరిగా విడచి నప్పుడు అందువలన వెంటనేపడి దాదాపుగా ప్రాణమును పోగొట్టుకొనకుండుటకయి నడచుటను నేర్పుటకు వాడు దానితో నుండును బిడ్డ తనబలము నాధారపర్చుకుని నడచునప్పుడు భయముతోనడచును అయితే తనతండ్రిచేతిని పట్టుకొని నప్పుడు అది నిర్భయముగనడచును. దేవుతోమన సంబంధము దీనివంటిదే ప్రాపంచిక కష్టములతోడను ఆపదలతోడను. పోరాడి మనల బలపర్చుకొనుటట్లు యీలోకములో మనల నాయన యొంటరిగా విడచును. అయితేమనము వెంటనే పడిపోయి తిరిగీకనుగొనబడకుండుటకు ఆయన మనతోనున్నాడు. కొన్నివేళల ఆయన మనన ప్రయత్నములయందు ప్రోత్సాహపరుచును, ఒకసమయమున ఆయన ఆగ్రహముఖమును చూపుటవలన దుర్వాంఛనుండి మనలనరికట్టును; మరియొకసమయమున మనకున్యాయమయిన శిక్షనుకలిగించి మనలదిద్దును ఈవిధముగా మనఆత్మలయందెప్పుడునువాసముచేయుచు ఆయనమనకు బలమును ప్రసాదించును. యిది ఆయనతో మనకు గలబలవత్తమయినఆత్మీయ సంబంధము.

ఓపరమేశ్వరుడా; ఆత్మజ్ఞానమును ప్రకాశింపజేయువాడా, ముముక్షువునయినీ శరణుజొచ్చుచున్నాను. నాఆత్మకు సద్బుద్ధిని నాహృదయమునకు సన్మార్గాచరణమును ప్రసాదింపుమా. నీ యిచ్ఛకు నన్ను దాసునిగా చేయుమా. ఓదేవా! నన్ను నీసమాచరునిగ చేయుమా.

19 వ ధర్మోపదేశము.

"సత్యంజ్ఞాన మనంతం బ్రహ్మ యో వేద నిహితంగుహాయాం । పరమేవ్యోమన్ సోశ్నుతే సర్వాన్ కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితా ॥ (ఉపనిషత్ వాక్యము)

"దేవుని సత్యస్వరూపునిగను, జ్ఞానము అనందము యినదిగను హృహాంతరము నందును ఆకాశమందు వున్నట్లుగా యెవరు తెలిసికొనియెదరో వారు సర్వజ్ఞుడయిన ఈశ్వరునితో సర్వకామముల తృప్తిని పొందుచున్నారు"

బాహ్యపదార్థములయందు పరమేశ్వరుని సుందర శోభాకారము ప్రతిబింబించుచున్నట్లు మనము కనుగొందుము! ఆయన సునతి ఆనందమయుడై [illegible] యున ప్రకటింపబడినట్లు మనము చూచుచున్నాము. నదీ ప్రవాహముయందు ఆయన ఆనందావిర్భావమును, సముద్ర తరంగముల యందాయన శక్తిని, సూర్యకిరణములయం దాయన వృసికిని మనము కనుగొందుము. మన నేత్రముల నంతర్గోచరములు గాపించునప్పుడు ఆయన ఆవిర్భావమును, ధర్మస్వరూపతను మన హృదయములయందు మనము గమనింతుము. హృదయముల ప్రభువును మనము ప్రత్యక్షముగా చూచునప్పుడు ఆయన ప్రేమ, ఆయన పరిశుద్ధత, ఆయన శీలము ప్రకాశించుచున్నట్లు మనకు కనపడును. ఆయన మన హృదయమునకు ప్రభువు; ప్రియమయిన మన హృదయద్రవ్యము. మన హృదయముల నెప్పుడు యినుపద్వారములచే బంధింపకను, హృదయరాజ్యమునుండి

హృదయమును తొలగింపకను వుందుముగాక. హృదయముల రాజ్యములో సంతోషదాయకమయిన మనహృదయములకు రాజుగా యీశ్వరుడు ప్రవేశించుగాత. మన వాంఛల నన్నిటిని ఆయనకు స్వాధీనములయినవిగా చేసి ఆయనను సేవింతముగాక. సృష్టికర్తయగు దేవుడు నివసించుచున్నాడు. నక్షత్రములును గ్రహములును ఆయన మట్టును సుందరమయి సమస్వముగల శాసనము చే తిరుగుచున్నవి. అట్లే మనహృదయరాజ్యములో మన హృదయప్రభువు మన సోత్సాహములన్నియు ఆయన సేవయందుండును. దేవుడు ఆయన ఆలయమును ప్రవేశించునప్పుడు మన మాయన సేవయం దేలయుండకూడదు? ఆయన మన మనుభవించుచుండిన ఆధనమును ఆయనకర్పించుటవలన మనకేల [illegible] ముకాగూడదు? ఆయన ప్రియకార్య సాధనము [illegible] నేల నిరాకరించవలెను. ఆయన కొరకు మనమేమి [illegible] స్వల్పమయినదయినను ఘనమయినదియు పరిశుద్ధమయి [illegible] ది. ఆయన కార్యమును చేయుచున్నామని సెడితలంపుతో [illegible] క్కు పూటభోజనమిడిన అది ఘనమయి [illegible]. స్వప్రయోజనముకొరకును, డంబముకొరకును, గౌరవమును గొప్పతనమును సంపాదించుకొరకును వేలకొలది జనుల కాహారవస్త్రములనొసంగిన అది యింకను మిక్కిలి అల్పమయిన కార్యము. ఆయనకు వినయముతో మనమే కార్యముల నొనరించినను అది నాశనరహితమయినపని; దానిఫలముల నంతము. పరిశుద్ధుడవై ఆయనను నీహృదయాకాశమునందుంచుము, నీకు ప్రాణాపాయము కలుగుచుండినను ఆయనపనుల నెరవేర్చుము, అప్పుడు ఆయనతో నీ యెల్ల వాంఛలతృప్తి నీకు కలుగును.

మనము దేవునిబిడ్డలము. స్వతంత్రపురుషులము. మనముబుద్ధిపూర్వకముగా అర్పించినదానిని, మాత్రమే ఆయన అంగీకరించును. ప్రేమతోడను, భక్తితోడను, ఉత్సాహముతోడను చేసినఆరాధనమాత్రమే ఆయన అంగీకరించును. ఆ మనపాత్ర్యమునకై దేవునిమనము హృదయముతోడను ఇచ్ఛతోడను వెదకవలెను. అదిమాత్రమే ఆయనకు ప్రియకార్యము ఐయున్నది. దేవుడు మనలను స్వతంత్రులనుగా చేసెను. స్వతంత్రము మనకు మనము అదృష్టము ఐయున్నది. సృష్టియంతయు ఒక యంత్రమువలెమాత్రమే, దేవుడా యంత్రమును. స్వతంత్రముగా చేసితననుండి మానవుని వేరుచేసినట్లుచేసెను సూర్యుడును చంద్రుడును, వాయువును వర్షమును, శీతకాలమును, ఉష్ణకాలమును, అగ్నియు ఆయనకు విధేయతతో. అవి ఆయన శాసనము నతిక్రమించి నొక్కయడుగయినను కదలజాలవు. అయితే మానవుడు ఆయన ఇచ్ఛను సులభముగా నతిక్రమించుచున్నాడు. మనకు బాధను బుద్ధిపూర్వకముగా తెచ్చుకొనుచున్నాడు. తనను మలినసహితము చేసికొనుచున్నాడు. అట్టిదౌర్భాగ్యదశకు వచ్చుటమాత్రమేగా మనపరమపితనుండి విడిపడి దినములుగడపుటయేగా మనస్వతంత్రము యొక్కపర్యవసానము. యెట్టిఅసంబద్ధమగుఆలోచన! మొదటను నన్నాలోచించుట నిశ్చయమే అయితేనిదియును నిశ్చయముగా అంతరార్థమున్నది మనము బుద్ధిపూర్వకముగా ఆయనతో చేరగలందులకు దేవుడు మొదట మనలనుతననుండి వేరుచేసెను యెప్పటికి ఆయననుండి దూరముగా నుండకుండా, మనము సతతము ఆయనకర్పించుటవలన ఆయనను పొందగలుగుటకు మనస్వస్థితి నిచ్చెను ఇచ్ఛలేక మనమాయనయొద్దకు వెళ్లజాలము. మనకువాక్కుగలిగినట్టియు మనదియునిపిలు

చుకొనదగినట్టి యు మనకేమియు లేకున్న మనము దేవునకేమి యర్పింపగ లము? దేవుడు మనకు దయచేసిన సమస్తవస్తువులయందును మనకుహక్కుగలదని మనముకొనునప్పుడు యీశ్వరునితో బుద్ధిపూర్వకముగ యిట్లు చెప్పగలము. "మేము సమస్తమును నీవలన పొందితిమి, తిరిగిదానిని నీకర్పణచేయుచున్నాము. మా సమస్తమును నీ వంగీకరింపుము, సూర్యచంద్రములను నియమించుటవలన సృష్టికి రాజును మాహృదయములకు ప్రభువును అయిన నీకు విధేయులముగునట్లు చేయుము. నీ యిచ్ఛకు మాయిచ్ఛలు లోబడునట్లు చేయుము."

అట్లు యీశ్వరునితో పలికి మనము సమస్తమును ఆయన కర్పించుటలో స్వాతంత్ర్యముండి యున్నది. యిప్పుడు మన జ్ఞానము తృప్తిపరచబడెను; మన స్వతంత్రతనుగూర్చిన అభిప్రాయమును యిప్పుడు మనము తెలిసికొంటిమి మనము జడపదార్థము కాదు, జీవాత్ములగు సృష్టి శాసనములకు బద్ధులము మాత్రము కాము; అట్టి శాసనములు సృష్టిశాసనములకంటె వున్నతమైనవి; అవి నైతికములై యున్నవి సత్యమేదియో, శీల మేదియో, పరిశుద్ధతయేదియో మనము చూచుచున్నాము సత్యశీల పరిశుద్ధస్వరూపుడైన పరమేశ్వరునితో గల మన సంబంధము యేదియు నాశనము చేయజాలదు. సృష్టి శక్తులన్నిటికంటెను మన ఆత్మీయశక్తి అధికమైయున్నది. ఆశక్తివలనను మనము వలనను ప్రాపంచిక స్థితుల మధ్యమునుండి యీశ్వరునితో సంబంధించి యుండగలము, ఈశ్వరసంకల్పముతో మన హృదయమును మానసమును బుద్ధిపూర్వకముగ సర్పణచేయగలము. స్వాతంత్ర్యము యిట్టివలన మన

గాయిచ్ఛవచ్చినట్లు ప్రవర్తింతుమని దేవునినుండి విడివడుదుము, అయితే స్వతంత్రులమగుటవలన ఆయనకును మతమునకును బుద్ధిపూర్వకముగ దాసులమగుదుమని అప్పుడు ఆయనతో చేరుదుము, యెక్కువ వున్నతమయినట్టియు, ముఖ్యమయినట్టియు సంబంధము ఆయనతో నేర్పడును ఆయన సృష్టి యంత్రమునంతయు నడపెడివాడు. అయితే ఆయన మన తండ్రి. ఆయన సృష్టికాధారుడు అయితే మనముండినంత సమీపమున భౌతికసృష్టియందేదియు యుండజాలనంత అధికముగ నింకను మనకు ఆధారుడయియున్నాడు. అయితే మనమాయనకెంతదగ్గరగ నుండినను శాశ్వతకాలమునకు ఆయన నంతకంతకు సమీపింపుచు ఆయన నాధారము నంతకంతకు అధికముగ గ్రహింపుచును వుందుము ఆయన తక్కినఅన్నిటిని ప్రేమించుచున్నాడు, అయితే ఆయన మననుండి ప్రేమను నిరీక్షించుచున్నాడు. ఆయన పాదములయొద్ద మనమందర మేకమై ప్రేమాపుష్పముల నర్పింతుముగాక.

ఓ పరమాత్మా! మమ్ములను స్వతంత్రులనుగ చేసితివి కావున మమ్ముల నొంటరిగా విడువకుము. మా పూర్ణమయిన యాధారము నీమీదనున్నది. నీవు మా సహాయుడవు, మా ధనమవు; నీవు మా తండ్రివి, స్నేహితుడవు, మేము నిన్నాశ్రయింతుము. నీసౌందర్యప్రదమై ఆనందదాయకమయిన నీముఖమును చూపింపుమా, నీప్రేమతో మమ్ము పరిశుద్ధపరుపుము. అట్లే ప్రతిదినమంతయు నీ సత్కార్యాచరణమునందు వినియోగించుటకు శక్తికలుగులాగున నాయిచ్ఛను బలపర్చుమా.

20 వ ధర్మోపదేశము.

"యోవై భూమా తత్ సుఖం న అల్పే సుఖమస్తి" ఉపనిషత్ వాక్యము.

"ఘనుడయిన వాని సుఖము స్వల్పవస్తువులతో పూర్ణము కాదు"

ప్రపంచమనెడి భీకరనదీ ప్రవాహమును నీవు దాట నిచ్ఛయించితివేని భయమును తొలగించెడి సృష్ట్యాతీతమగు యీశ్వర పాదములను పొందవలయునన్న ఆ ఘనుడయిన ఈశ్వరుని సర్వదా నీదృష్టియందుంచుకొనుము. యీ సమయమునుండి ఆ ఘనుడయిన పరమేశ్వరునకు నిన్నర్పణచేసుకొనుము. నీ జ్ఞానము నభివృద్ధి కావించుకొని ఆయన ఘనమయిన సత్యస్వరూపమును పొందుమూ; నీ ప్రేమ నభివృద్ధిపరుచుకొని ప్రేమా స్వరూపుడయిన ఆయనకు అర్పణచేయుమూ; నీయిచ్ఛను బలపరుచుకొని ఆయన ఆనందయిచ్ఛకు దాసినిగ చేయుమూ. నీవు పూర్ణముగ ఆయన ఆశ్రయమున నుండుమూ. శరీరమును మానసమును మనయంతట మనము సంపాదించి యుండలేదు. మనకేహక్కును యేవరమును గలవో వానిని యీశ్వరునినుండి గ్రహించినారము; అంత అమూల్యమయిన స్వాతంత్రవరము సహితము ఆయన ప్రసాదమే. మనమిప్పు డేమి చేయుదుము, దేవునినుండి విడిపడి దివారాత్రములు మన స్వల్ప విషయములలో చిక్కుకొని దుఃఖపడుచుందమా. లేక మన సమస్తమును దేవుని బుద్ధిపూర్వకముగా నర్పించుటవలన మన స్వల్పాహంకృతిను వదలుకొందమా? మన సౌఖ్యమెప్పుడును స్వల్పవిషయములతో కూడి యుండదు;

లోకము మన ఆత్మలను తృప్తిపరుపజాలదు. యెండమావులవంటి ఐహికసుఖములకై ప్రయత్నింతుము; అయితే మన దాహమును తీర్చుటకు ఒక్క నీటిబొట్టయినను మనకు దొరుకదు. లోకమునుండి తిరిగి తిరిగి ఆటంకములను పొంది తుదకు మనము ఆ శాశ్వతత్వముతోనే అయిక్యము పొందుదుము; దుఃఖబాణములచే గ్రుచ్చుకొనబడి చివరకు మనము సౌఖ్యాంబుధిని చేరుదుము, స్వల్పవిషయములయందు సౌఖ్యము లేదనియు యిచ్చట మనసుఖము దుఃఖముగా పరిణమించుననియు మనప్రతిదిన అనుభవములు యెరుగుదుము. స్నేహితుడని కౌగలించుకొనబోయినవాడు విరోధిగా తిరుగును. యీలోకము సౌఖ్యప్రదేశము కాదు దేవుడీలోకమును సౌఖ్యప్రదేశముగా చేసి యుండలేదు. యిచ్చట మనము నేర్పబడి ఆయనతో చేరియుండుటకు ఆయన మనల నిచ్చటనుంచెను. లోకములో పోరాడుటవలన ప్రతిమెట్టును మనము యెక్కవలసియున్నది. అయితే మనము దేనిని యేబలముతో పోరాడవలయును? మననేత్రముల మనకై త్రిప్పినప్పుడు మనమెంత దుర్బలులమో మనము కనుగొందుము దేవుని నాశ్రయించియున్నప్పుడు బలమునకును ప్రోత్సాహమునకును స్థానభూతమయిన దాని చేరుదుము; దుఃఖములును కష్టములును సహనమును వృద్ధియునవలెనే దేవునివయిపు నడచుటకు సహాయపడును; మన ఆత్మ కన్నీటివుదకముచే వృద్ధినొంది దేవునివయిపు లేచును.

నీ సమస్తమును దేవునికర్పణ చేయుము, సత్యస్వరూపుడును ఆనందస్వరూపుడును అయిన ఆసుందరుడయిన పరమేశ్వరునితో జ్ఞాన

మానందమును, ప్రేమయందును నిచ్ఛయందును ఐక్యమునొందుము. మన సమస్తమును యీశ్వరునకు బుద్ధిపూర్వకముగా నర్పణచేయజాలకున్నమ న స్వతంత్రమువలన ప్రయోజనమేమి? ఒకప్పుడు యీసమస్తవస్తువుల ను విడచిపోవలసియున్నది, ప్రపంచమును, ప్రాపంచికధనమునకును, ఘ నతకును ఆశవిడువవలసియున్నది. మనము యిప్పుడు జీవించుచున్నామను టనిశ్చయము; కొలదిదినములతరువాత మనము విడచివెళ్లవలయునను టయు అంతనిశ్చయము కొలదిదినములయినతరువాత మనమాటలు ఆపబడును; మనచేతులుచల్లబడును. దేవునికి బుద్ధిపూర్వకముగా యివ్వ నిదానిని మృత్యువునుండి బలాత్కారముగా లాగికొనును. కావున జా గ్రతగానుందము. కావున దేవునినుండి గ్రహించిన మనసమస్తసొత్తును దే వునకర్పించుటవలన శాశ్వతఫలములనందుముగాక. మనమనశ్వరమయినట్టియు తుచ్ఛమయినట్టియు వస్తువులకు ప్రతిగా అమూల్యమయిన తరుగనిధనము ను పొందుదముగాక. యిప్పుడుమనము జీవించియుంటిమి గావున, మన జీవమును, మనమానసమును. మనసమస్తము బుద్ధిపూర్వకముగా ఆయ నకర్పింతుముగాక. ఆయనహస్తములలోనుంచబడి యీజీవము అమూల్య మయి నశ్వరమయినట్టిజీవమగును ఆయననుపొందుటకు స్వార్థత్యాగమువ లె కనుబడునట్టి దేదియుండకాదు? మనసమస్తమును వదలుకొనిన, మన సౌఖ్యములనుపొంది ఈశ్వరునిఅనుగ్రహమును సంపాదించిన, మనముసం పాదించిన, మనముసందేహింతుమా? మనహృదయవాంఛలన్నియు సుల భముగా వానినివిడువజాలనంత ప్రాపంచికక్షుద్రవిషయములతో అంత గాలీనమయియున్నవి; అయితేమనయెదుట దేవునిఆశీర్వాదము నొక్క- సారి యనుభవించిన, ఆయన అనుగ్రహాశ్రయమును నొకసారియుండిన,

మనహృదయ పాశములొక్కసారి సడలిన, అప్పుడు మనము స్తము ఈశ్వరుని కొరకు త్యజించుట యెంతసులభమగును. ఆయన అనుగ్రహముఖమునుదర్శించుటకు మనసర్వమునిచ్చుటవలనగాక లేదనిగా, అప్పుడు మనకుకనబడును. అప్పుడు లోకముయొక్క తుచ్ఛత్వము మనకుబయల్పడును; అప్పుడు మనము దేవునితో నిన్ను సర్వదా మాహృదయములయందెట్లుంచుకొనగలమని చెప్పుదుము? మానము స్తనును నీవృతీసుకుని నీసవిూపమునమమ్మునుంచుదువా? రెండవక్షణమున ప్రాపంచికఆకర్షణలచే మోహింపబడు నంతమనవుద్దేశ్యములంత నీచస్థితిలోనున్నవి; దేవునిగూర్చినఅన్ని మంచితలంపులును మనమానసములనుండిపోవును తిరిగి మనమాయనకు దూరమగుదుము. మనము ప్రయత్నించిన దేవుడుమననుండి యెప్పుడును విముఖుడయియుండడనెడి యీసత్యముపరిశుద్ధాత్మకృతానుగ్రహమునమము నేర్చుకొంటిమి ఓ నీతిమంతుడా యీవిధముగా నీవేలదుఃఖించుచున్నావు; నీవింతదుర్బలుడవని తెలిసికొనుటకు నీవంతదుఃఖముతో నేలయున్నావు? అయితే నిరాశ చెందవద్దు. నిన్ను నీవు నిజముగా దిద్దుకొనవలయునన్నెడి బలమయిన యిచ్ఛనీకు గలదేని అది నిశ్చయముగ తృప్తి పొందింపబడును. నీమంచి యుద్దేశ్యమేదో యది యీశ్వరుని యుద్దేశముసహా అయివున్నది. తన ప్రతికుమారుడును నీతియందును ధర్మమునందును వృద్ధినొందవలయుననుట ఆయన యిచ్ఛయయివున్నది. ఆయన ప్రియపుత్రుల హృదయములయందు జీవపారిశుధ్య ప్రవాహముల పారునట్లుచేసిన దాయనయే. మనహృదయముల యినుపద్వారముల చేబంధించి మన మాయనను దూరముగానుంచకుండిన ఆయనయెప్పుడును తనను దూరముగా నుంచుకొనడని నిశ్చయముతోనుండుడు.

నీహృదయమును, మానసమును, నీసమస్తమును ఆయన కర్పిం
పుము; దీనహృదయముతో నీవాయనయొద్దకు వెళ్లుము ఆయన నిశ్చ
యముగా నిన్ను గ్రహించును. తండ్రి యెప్పుడయినను తన కుమారుని
గ్రహించుటకు అయిష్టపడునా. మనపూర్ణహృదయముతో తనను ప్రే
మింపవలయునని ఆయన యిచ్ఛయించినప్పుడు ఆహృదయమందలి ప్రే
మాగ్నిని చలినీటిచే ఆర్పునా? ప్రాణము నర్పించియయిన ఆయన హస్త
ము నవలంబించుటకు మనము ప్రయత్నించునప్పుడు ఆయన మనకుతన
సహాయమునీయడా? మనము పాపంబునుండియు దుఃఖంబునుండియు ర
క్షింపబడుట కిచ్ఛయింతుమేని ఆయన మనలతనచేతిలో పట్టుకొని పాప
మునుండి రక్షింపడా? ఆయనయెదుట మన కన్నీళ్ళువిడచినప్పుడు ఓదా
ర్పుమాటలచే మనకన్నీటిని పోగొట్టడా? ఆయనకొరకు మన మాశించిన
ఆయన ముఖకాంతిని మనకుచూపించి మనఆశను శాంతింప జేయడా?
లేదు, ఇది యింకొకవిధంబుగ నెప్పుడును యుండజాలదు. ఆయనవయి
పు మనమొక్క అడుగుదేసిన ఆయన వెయ్యిఅడుగులు దాటివచ్చి మ
మల కవుగలించకొనును. మననుండి నొక్క ప్రేమారేణువును గ్రహించి
నను ఆయన నిరంతరంబును మనమీద పూర్ణప్రేమను కురిపించును.
ఓహో, దీనహృదయములో ఆయనప్రేమామృతంబు నెంతవిస్తారంబు
గా కురిపించుచున్నాడు. దీనహృదయంబుతో ఆయనను సమీపింత
ము; మన అల్పత్వంబును నీచత్వంబును గ్రెంపినయుచి ఆయనయెదుటని
లచి యిట్లు పిలుతము. ఓ ప్రాణంబునకు ప్రాణమా, జ్యోతులకుజ్యో
తీ నీఅనుగ్రహ ముఖంబును ఎత్తుచూపి మాహృదయంబుల నీవయి
పు ఆకర్షించు కొనుము; నీ నుండి మేము యెప్పుడును విడిపోము.

నిన్ను మా హృదయంబుల నుండి దూరంబు చేసికొనము; యిప్పుడు మా అల్పత్వంబునుగూర్చి నీ మహత్వంబు మేము విసర్జించితిమి కావున మేము నీకు పూర్ణముగా బద్ధులము నీ అనుగ్రహమును ప్రాపించి భంగము కలిగింపను సంపాదింతుము; నీ ధర్మమును మా హృదయములయందు నెలుపుదుము పాలించి కాలక్షేపమువలన మేమెప్పుడును మోక్షమును పొందను నీ వయిపు మా మనుదినములు సమీపింతుము; నీదృష్టినొందుట మా దినములు గడుపుదుము; మా జీవనమును నీ హస్తమందు అర్పింతుము, మా సమస్తమును నీవు గ్రహింపుము.

21వ ధర్మోపదేశము

“ఈశావాస్యమిదం సర్వంయత్కించ జగత్యాంగత్ తేనత్యక్ తేనభుంజీతా మాగృధః కస్యస్విత్ ధనం!”

“సృష్టియందేమిగలదో అంతయు ఈశ్వరునిచే వ్యాప్తమును గొన్నది పాపమునువిడిచి ఆయనను పొందుడీ, యితరుల సొత్తును దొంగిలించవద్దు.”

సృష్టియంతయు ఈశ్వర ఆవిర్భావముతో నిండియున్నది. యేదికలదో అది యెంతగొప్పదియునను, యెంతస్వల్పమయినదియునను ఆయన ఆవిర్భావముతో నిండియున్నది. ఆయన పదార్థములో లీనమయియున్నాడు; ఆయన ఆత్మతో అయిక్యభావముననున్నాడు ఆయనలేక పదార్థమంత

యము నశించిపోవును; ఆయన లేకమానసంబుయొక్క ఆలోచనఅంతర్ధాన
మొందును; హృదయపేరిమ ఆరిపోవును; ఆత్మ జీవంబుఅంతంబునొందును
మనందరి ఆస్తిక తయు ఆయన ఆస్తికతవలననయియున్నది. మనము జీ
వించియున్నట్టి ఆయనమతో నిశ్చయంబుగా జీవించుచున్నాడు మనదే
వుడు వ్యర్థమయినదేవుడా? యెవరులేక ఆత్మజీవము క్షీణించునో ఆ
యన జీవించుచున్నట్లు మనము తెలిసికొనజాలమా? ఆయన కేవలము
మన మనోవికారమా? కాదు. ఆయన వ్యక్తుడయిన దేవుడు కాడు.
ఆయన మానసోద్దేశ్యము కాదు. ఆయన గుణముమాత్రమే కాదు, ఆ
యన కేవలము జ్ఞానమే కాదు, లేక బలముమాత్రమే కాదు, పదార్థ
ము లేక గుణముండజాలదు. దేవుడు పరవస్తువయి యున్నాడు. ఆయన
శక్తిజ్ఞాన ధర్మముల పూర్ణపురుషుడయి యున్నాడు. ఆయన సత్య
మునకు విశ్రాంతి స్థలము, ఆత్మకు మూలము, మనకాధారుడు ఆయన
తోతప్ప యెవరితో మనకు జీవసంబంధ ముండియున్నది? ఆయన యిం
ద్రియాతీతుడు; అయితే మన హృదయములో ఆయనకు సహస్ర జ్ఞాన
మార్గములున్నవి. ఆయన మన పరమపిత. ఆయన యిచ్చట సహిత
మున్నాడు; ఆయన మనతో సహా వున్నాడు. ఆకసము ఆయన ఆవిర్భా
వముతో నిండియున్నది. మన దేహములో ఆత్మ లీనమయియున్నట్లుగానే
ఆయన ఆస్తిక్యము యీసృష్టిలో లీనమయియున్నది. ఆయన మన చు
ట్టును అంతటను ప్రత్యక్షముగా నున్నాడు, ఆయన మన హృదయము
లో ప్రత్యక్షముగా నివసించుచున్నాడు, యెవని జ్ఞానము శక్తి ధర్మము
తో సృష్టియంతయు నింపబడినదో ఆయన ఆత్మకు ఆత్మస్థానాలో సవ

సించుచున్నాడు. నాకు ఆయనంత దగ్గరగా నేదియు లేదు. ఆయనతో పోల్చిన యెల్ల యితరవస్తువులును నానుండి దూరముగా నున్నవి. మన ప్రాణస్నేహితులు ఆయన వున్నదానికంటె అధిక సమీపముగా నివ్వసను వుండజాలరు. యితరులందరును మనదేహమునకు వెలుపటనుండి మనతో సంభాషింతురు. అయితే ఆయన ఆత్మమధ్యమున నున్నాడు. మనకును యితరవస్తువులన్నిటికిని మధ్యను అవకాశమున్నది. అయితే దేవుడు మనహృదయమును నిమ్మకొని లోనికి ప్రవేశించును. ఆయన నిరాకారుడయిన నేమి? మనము స్వార్థమైన ఆకారరహితమయిన అవకాశమును మాత్రము ఆలోచించవలసినది లేదు. నన్ను నేను తెలిసికొన్నప్పుడు నన్ను లేనివానిగా తలచుకొనుచున్నానా? నిరాకారమయినను మన ఆత్మను మనము గ్రహించజాలమా? మన జీవితమునకంతయు ఆధారుడయినవాని, గ్రహించుటకు మనమేల శక్తిగలవారముకాకూడదు. మన స్వల్పజ్ఞానము మనకు అనంతమయిన జ్ఞానమును బోధపరుపదా, ప్రేమాపూర్ణుడయి పాపరహితుడు అయిన పరిశుద్ధపురుషునివయుపునకు మన దయయు ధర్మమును మనల నడపించుట లేదా? మన దేవుడు హద్దులేనివాడనియు అంతము లేని వాడనియు పరిశుద్ధాంసికమతమునుండి మనము తెల్పుకొనియున్నాము. ఆయన హద్దులేనివాడును ఘనుడును అయినట్లు ఆయన మన అల్పహృదయములను సహితమునింపజాలడా? ఆయన ధర్మము, ధర్మమునసహితము అపారమైనది కాదా? ఆయనను కూర్చి యేమియు తెలిసికొనజాలమా? మనము ఆయనను పూజింపలేమా? కేవల అవకాశమునకే మనప్రేమ నర్పింతమా? అది అట్లుండిన దేవుడు వుండినను లేకుండినను అంతయు నొకవిధముగా నుం

డెడిది. అయిన యిది నిశ్చయముగా అట్లు కాదు. ఆయనతో మన సంబంధము మిక్కిలి సామీప్యమయినది. ఆయన సృష్టికంతకును దేవుడు; అయితే ఆయన మనపిత ఆయన అవకాశమునకు అతీతుడు "పరత్రకాశాత్" యింకను ప్రతివానికిని దగ్గరగా నున్నాడు. ఆయన మనకు సర్వదా మిత్రుడు; నన్ను నేను చూచుకొన్నప్పుడు ఆయనను నా ఆధారమయినట్లు కనుగొందును. ఆయన రాజ్యము దూరదూరముగా నున్నట్టి సూర్యగోళములందును లేక దూరదూరములుగానున్న నక్షత్రములయందును స్థాపింపబడలేదు; మన హృదయము ఆయన ఆనందాశ్రమము. ఆయన మన జ్ఞానకారణుడు ఆయన మన నిశ్చితమయిన సదభిప్రాయముల స్థానభూమి. మతముయొక్క శాస్త్రధర్మములకు ఆయన కారణుడు.

పరమేశ్వరుడు మన హృదయ ప్రత్యక్షమైనచో ఆయనను మనమేల చూడజాలము? ఆయనకును మనకును మధ్య అవకాశమునలె నేమి నిలచియున్నది? ఆ అవకాశము మనమే అయియున్నాము. ఐహిక విషయములయందలి మనయిచ్ఛ, ఆశయు ఆ అవకాశమయి యున్నవి. దేవునినుండి మన మిట్టిసిద్ధముగా దూరమున లేము. ఆయననుండి మనలో త్రోసివేసినవి మన స్వార్థపరత్వమును మన గర్వాగ్రముగ అయియున్నవి, పరిశుద్ధాత్మునియొక్క సంహారమిది. ప్రాపంచిక సౌఖ్యములందలి యిచ్ఛలనన్నిటిని విడుచుట వలనను, పాపముయొక్క మలినమునంతయు పోగొట్టుకొనుట వలనను బ్రహ్మానందము ననుభవింతుమా; మనము అపరిశుద్ధులమైన అపరిశుద్ధ పురుషుని సౌఖ్యకు వెళ్లుటకు మనకు యిచ్ఛ యోగ్యతయును దౌర్భాగ్యములును, దీముల

మును అగుటచే ఆయనను పొందుటకు ఆశ యొల్లుండగలదు, మనవ ప ములవలన దేవుడు మనమీాద దృష్టినుంచుటలేదని మనమనుకొనవచ్చును హృదయప్రభువును మన హృదయములు కనుగొనజాలవు. అప్పుడు ఆ యన మన హృదయంబులలో జొచ్చుటకు యెట్టి ప్రయత్నములు చే యుచుండెనో మనము తెలిసికొన జాలము. యీశ్వరుని నీవుసమీాపము గా చూడవలెనన్న నీహృదయమును పరిశుద్ధపరచుకొనుము. నీతో వృ ద్ధియగుచుండిన యేరహస్యపాపమునయినను తరిమివేయుము. అప్పుడు ఆయన అనుగ్రహమును నీవు చూచితీరవలెను. మనలో నెవ్వరిని తనను డి దూరముగా నుంచవలెనని యీశ్వరుడు నిశ్చయించుటలేదు. యెప్పు డు మనల గ్రహింపవచ్చునో యని సమయము కొరకు ఆయన నిరంతర మును ప్రయత్నించుచున్నాడు మన హృదయమును ఆయనకు యేల తె రచియుంచము: మనము ఆయనఅనుగ్రహజ్ఞానమునకు యేల వేచియుండ ము: ఆశగలహృదయముతో ఆయనను మనమీాల వేడుకొము:

అయ్యో మన పరమపిత మనకొరకెంత చేయుచున్నాడో మన మెల్లప్పుడును ఆలోచించము. మన మట్టు ఆలోచించియుండిన ఆయనను మనమంత మరచియుండకుండెడివారము అహో! సృష్టికంతకును రాజు ను, అచింత్యుడును అనంతుడయిన పురుషుడుయెక్కడ యీా దీనులయి అధోలోకమున నున్న యీాజీవులెక్కడ; అయినను ఆయన మనలను మ రచిపోలేదు. ఆయనదయకు మనమేవిధముననను అర్హులముకాము. ఆ యన మనకొరకెంత చేయుచున్నాడు. ఆయనకొరకు మనమేమి చేయగ లము. ఆయన మనవద్దనుంచి యేయితరవస్తువునుకోరడు. ప్రేమనుమా త్రమే నిరీక్షించును. దీనమైనవిధమున ఆయనయొద్దకు వెళ్ళి పిలుతము

మాహృదయముయొక్క పూర్ణ ప్రేమను నీకు మేమర్పించుచున్నాము. నీవు సంతోషముతో గ్రహింపుమా; ఓపరమాత్మా నీవు మాకెంతదగ్గరగానున్నావు; నీవు అంతదూరముగానున్నట్లు మేమేల తలచవలెను. మేము ప్రయత్నింపము కావున నిన్ను చూడలేము. నీవు మావంక చూచుటలేదని మేము తలంచుచున్నాము అయితే అది మా పొరపాటువలననేనని మేము వరచుచున్నాము. నీకొరకు మేమానకలిగియుండిన యీ క్షణమే నిన్ను నీవు తెలుపుకొనవు. అయితే యికను నిన్ను మేము మరచియుందుము. ఓపరమాత్మా మాపూర్ణహృదయమును పూర్ణశక్తిని బలమును నిన్ను గనుగొనుటయందు అర్పింతుముగాక. మాప్రేమానంతయు నీకర్పింతుముగాక. మాజీవితమంతయు నీసేవకయి వినియోగించునట్లు అనుగ్రహింపుమా

22 వ ధర్మోపదేశము.

“యదిశమ్ నిఖ్యజగత్స్వమ్ ప్రాణయేజతినిశ్రుతమ్”

“సృష్టియేదికలదో అదిసమస్తమును వ్యాపింప చేయబడి ప్రాణస్వరూపుడయిన ఈశ్వరునియందు పరిభ్రమించుచున్నది

ఆయన ప్రాణస్వరూపుడు ఆయనసమస్తవస్తువులయందును ఆవిర్భవించి యున్నాడు. ప్రాణస్వరూపుడయినఆయనవలనలోకములన్నియు సృష్టింపబడినవనియు, ఆయనశాసనములననుసరించిఅవివానిపనులయందు ప్రవర్తించుచున్నవనియుప్రాణస్వరూపుడైన ఆయనయిచ్ఛాప్రవాహమింకనుపారుచున్నదనియు సమస్తసృష్టియుఆయనయందు ప్రవర్తించుచున్నద

నియు యీగొప్పసత్యమును పరిశుద్ధాస్తికమతమునుండిమనము గ్రహించి
తిమి ఆయనమనజీవముకలిగినట్టియు. మేలుకొనినట్టియు దేవుడు. ఆయన
మనహృదయమునకు పరమార్థము; ఆయనను పూజించుటకే మనమిచ్చ
ట చేరియున్నారము; మనము యిచ్చటికివచ్చినది ఆయనకు ప్రేమను అర్పిం
చుటకే కావున ప్రేమాస్వరూపుడైన ఆయనప్రియదృష్టినిగమనించు
టవలన నీజీవితమును సార్థకము చేసికొనుము. ఆయనసర్వజ్ఞుడు, సర్వవ్యా
పి, సర్వనియామకుడు, అంతేగాక సర్వాశ్రయుడు; ఆయనను పూజించు
టకును ఆయనకు ప్రేమను అర్పించుటకును మనమిచ్చట చేరియున్నారము.
కావున జ్ఞాననేత్రము ఆయనను యిచ్చటదర్శించులాగున ఆనయందలి మ
న ప్రేమను ప్రకాశింపచేతము. ఆయనసర్వజ్ఞుడనియు. సర్వవ్యాపియనియు
గ్రహించి ఆయనపూజకొరకు ఆశకలిగియుందము: ప్రాపంచికసౌఖ్యము
లందలి దుర్వాంఛలేవియు మనస్సునజొచ్చి మనస్సును కలవరపరచకుం
డుగాక దినమంతయు మనము పరీక్షించుచుండిన సమయమిప్పుడువ
చ్చినది గాన మనహృదయద్వారములు తెరచి ఆయన ఆనందముతో మన
మానసముల నింపుదుముగాక శాశ్వతకాలము ఎవనితో మనస్నేహము
మనహృదయముల ఆనందములో ముంచుచుండుట మన కెంతటిఅదృష్ట
ము ఈమన దేశము మిక్కిలిదుర్బలమైనది. ఈదుర్బలమైనబీదదేశమందు
జన్మించి మనమందరమును నీచులమైతిమి; ఈప్రార్థనామందిరమున మన
యెదుట ఆయన ఆవిర్భవించుటకు ఈశ్వరకటాక్షమెంతఘనమైనది దుర్బ
లమైన బిడ్డలయందు మాతృప్రేమ అధికమునున్నట్లు మనదేశమునెడల
ఈశ్వరకటాక్షము అధికముగా యావిర్భవించుచున్నది. ఆయన యనుగ్ర
హమును యంతగా గ్రహించి యాయనను మహిమపరచి ప్రేమతో ఆయ

నకు నష్టమగునదా? ఆయన అనుగ్రహము మానవమాత్రునను అ యిన్నది. ఈశ్వరధ్యానముగనుయున మనము విశేషముగా ననుభవిం చుచుండిన ఈశ్వరసాక్షాత్కారము ప్రతిదినమును యీస్థలమునకువచ్చునట్లు చేయునుగాక! హృదయమును కుంచించునాసక్తికలిగియుండిన యాయ న యనుగ్రహమును చేసిన వారు చిమున్నారు; మనము నక్కడుగుముం దుకునడచిన ఆయన సన్నిధానవునుగా అమృతము నను కురిపించుచును మానవులమయియుండి ఆ సుమనోహరముల సంబంధమును నిలుపుకొన జాలమా? ఆయన సుందరమయిన ఆనందస్వరూపమును గమనించి మన హృదయమును ప్రకాశింపజేతము దుష్టతలంపులన్నిటిని విసర్జించుటవల న మనఆత్మనుపరిశుద్ధపరచుకొందుముగాక! మతమునకును దేవునకును దాసు లమగుట మూలమున స్వాతంత్ర్యమునుగా నొందుదుముగాక, యెప్పుడును యి చ్ఛవచ్చినట్లు ప్రవర్తింపకుందుముగాక. ఎవరు తమ్ముతాము ఆజ్ఞాపె ట్టుకొనజాలరో, యెవరు యిచ్ఛానువ్యాపారమును మతానుసారముగ ప్రవ హింపచేయజాలరో. యెవరుతమ ఆత్మను యోజనమునుంచుకొందురో, అట్టివా రికంటె యెక్కువదౌర్భాగ్యులను నీవిలను యెవరున్నారు?

"ఇంద్రియాణాంహిచరతాం । యన్మనోనువిధీయతే। తస్యహరతి ప్రజ్ఞాం వాయుర్నావమివాంభసి॥"

మనస్సు విషయవాంఛల ననుసరించి ప్రవర్తించునదగునేని స ముద్రమందు తుపానులోచిక్కుకొనిన ఓడవలెనెనసించును దానుగా నుం డుటయెంతదుఃఖకరమును, వర్ణనాతీతమునునైయున్నది. దుష్టతలంపులకు లోబడుటయెట్టిబాధనో చెప్పుటకొనకినోవాడదు పరిశుద్ధాస్తికమత

ముమాత్రమే పాపమునకు యౌషధము. దేవుఁడే జీవముగా గలిగిన పరిశుద్ధా త్మీకమత శక్తివలన మనము తిరిగి స్వతంత్రమును సంపాదింపగలము స్వతం త్రము లేక సుఖమును, అభివృద్ధిని పొందుట అసాధ్యము దాస్యమునను స్త రోఖములకు మూలకారణము మనఆత్మస్వాతంత్ర్యము పాపముచేం డి నశించుట యేను పరిశుద్ధాత్మీకమతమునుండి గ్రహించితిమి; ఆత్మస్వా తంత్ర్యముతోపాటు సమస్త యితర స్వాతంత్ర్యములను మనము సంపా దింతుము పరిశుద్ధాత్మీకమతమును యొక్కప్పుడు హృదయమునందు నిల్పినవా రమనదేశమునకదెంత మేలు చేయగలదో యోచించుడు పరిశుద్ధాత్మీకమ తశక్తియు, ఔన్నత్యమును, ఈశ్వరరాజ్యమునందంతను వ్యాపించును నీకు స్వాతంత్ర్యమును సంపాదింపవలెనని యేమాత్రము ఆశయైనను కలిగి యుండిన, ఆత్మశాంతిని పొందుటకు వక్కరేణువంత ఆశక్తియైనను కలిగి యుండిన, పరిశుద్ధాత్మీకమతమునందునే నీవు దృష్టిని నెరవేర్చుకొనగ లవు; పరిశుద్ధాత్మీకమతగుణము వలననే పాపము జయింపబడగలదు మ నదేశముయొక్క దౌర్భాగ్యత యెంత అధికముగా యున్నదైనను పరిశుద్ధాత్మీక మతమును నిర్లక్ష్యపెట్టవద్దు పరిశుద్ధాత్మీకమతము లేక మనదేశముయొ క్క దౌర్భాగ్యతకు మతము యుండదు దేవుని ప్రియముఖమును చూచుటకు శక్తి కలవాడవు అగుటకు, సద్బుద్ధిని మనస్వభావమునందు గ్రహించుటకు సిద్ధము గానుండుటకు ప్రార్థింపుము నీ ప్రార్థన నిశ్చయముగా నెరవేర్పబడును. ఆయ న యనుగ్రహజలము తప్పక నీలో ప్రవేశించును క్రమముగా నీయింద్రియ ములన్నియు ఆనందపూర్ణమైన ఆయనకు లోబడును పరిశుద్ధాత్మీకమతము తన ప్రతినిధిగా దేవుడు మనకు పంపియుండిన, పరిశుద్ధాత్మీకమతము మన కు స్నేహితునివలె సేవచేయుచుండిన మన మెట్టి కష్టములను పొందెడివార

ముమనమెట్టినరకబాధను అనుభవించెడివారము. మనమంతకంతకు పాప
మునకుదాసులమయ్యెడివారము; పాపపంజరములోగట్టిగా బంధింప
బడియుండెడివారము అయితే పరిశుద్ధఆస్తికమతానుగ్రహమువలన యీ
శ్వరునియందు మనమునిరాశజెందలేము; మనమనుదినమును ఆయనసహ
వాసమువలన అధికబలవంతులమగుచున్నాము. మనఆత్మకు పరిశుద్ధఆస్తి
కమతమువలె తగినదేదియును లేదు; పరిశుద్ధాస్తికమతమునకు మన ఆత్మ
కంటె అనుకూలమయినదేదియును లేదు. గొప్పతేజస్వియైన సూర్యుడు
తూర్పున వుదయించి ప్రపంచమునంతయు వెలిగించునట్లు యీ తూర్పు
దేశమునందు పరిశుద్ధ ఆస్తికమతము వుదయించుచున్నది. అది యింత
టినుంచియు క్రమముగా ప్రపంచమునకంతకును దాని తేజమును వ్యా
పింపచేయును. మనము యీమతమును నిరాకరించిన మన దేహము దు
ర్బలమగును. మనమానసము క్రమముతప్పును మన ఆత్మ క్షీణించును.
నీవు దానిని ఆశ్రయించిన దానిశక్తివలన నీవు బలపరచబడుదువు [illegible]
కొలది జనులు నీకు విరోధముగా వారికత్తుల నెత్తినను అభేద్యమగు
యీశ్వరకవచముచే కప్పబడుటవలన నీవింక సమస్తభయములను వీడు
దువు. కాబట్టి యీ పరిశుద్ధ ఆస్తికమతమును మన మానసమును మి
క్కిలి శ్రద్ధతో కాపాడుదుముగాక. అదినిన్ను సర్వదారక్షించును. యీ
ప్రపంచమునకును యీ అనంతసృష్టికిని మతమయిన పరిశుద్ధ ఆస్తికమత
ముతో నీహృదయము నిండింపుము నీ మంచినడతవలన అది [illegible]
మంతయు వ్యాపించును ఓపరమాత్మా యీమృత్యులోకములో పరిశు
ద్ధఆస్తికమతము యెప్పుడు అధికముగా ప్రకాశించును. ఓర్వలేని [illegible]
లోచనలు మా దేశము నెప్పుడు వీడును. యీశ్వరప్రేమయందు నె

ప్లిగను చెప్పును యొసంగుచుండును. పరిశుద్ధ ఆ సికమత సహాయమును ఆయుతను పొంది యెల్లరును తమవాంఛలను తృప్తిపరచుకొందురు. ఓసృష్టికర్తా యీమాపరిశుద్ధను బునట్టియు అంతర్గతమయినట్టియు యిచ్ఛను నెరవేర్పుమా

23 వ ధర్మోపదేశము

"ప్రేయశ్చ ప్రేయశ్చమనుష్య మేతస్తౌ। సంపరిత్య వివిన క్తిధీరః"

"సంతోషము బుద్ధి రెండును మానవునకుసంభవించును. అయితే శాంతమనస్కులు క్రమముగా విచారించి వకదానినుండి వ.టిని భేదపరతురు"

విషయాసక్తిచే ఇంద్రియసౌఖ్యములలోను ప్రపంచికసుఖంబులలో మునింగి వానివలన ఆకర్షింపబడినపుడు మనముకొట్టికొనపోవుచున్న ఆబలమయిన ప్రవాహమునకు యెదురుగా నడచుటకు మనకాబల మెచ్చటనుండి వచ్చినది మన యెల్లదుఃఖములకును ఆశలకును, యీలోకనిరీక్షణలకును, లోబడి సౌఖ్యమార్గములలో మనము ప్రవర్తించునపుడు మన హస్తమును పట్టుకొని ఆదౌర్భాగ్య దశనుండి యెవరు మనలను రక్షించి యీశ్వరుని పాదరేణువను దర్శనము చేయించుట వలన మన ఆత్మను మేలుకొలుపగలరో ఆట్టిపరిశుద్ధపురుషుని ముఖమునుచూడజాలక యీ లోకముయొక్క కలకలములో స్నేహితులతో మనము వడలుదెలియక యున్నప్పుడు మంచి సలహాపల్లను లాభకరమయిన సన్మార్గమును యె

వరు మనకు కనపర్చిరి? సౌఖ్య ఆకర్షణలును విషయ వాంఛలును బ
లమై మన హృదయమును మానసమును హరించునట్టి శ్రీ నప్పు నేమో
ప్రతిఘాతమునుచున్నాలోచించుడి? మనము భయప్రమాదములలో
మునిగినప్పుడు ఆకష్టకాలములో మనవైపునకు మరలువారెవరును లేరా? లో
కములో యితరులందరును మన ఆత్మను నాశనముచేయుటకు ఆలోచి
చునప్పుడు దేవుడు మనకు సహాయమునకురాడా? సుఖమునడి చిక్కు
రినుండి ఆయన ప్రకాశవంతమయిన సన్మార్గమునకు యెప్పుడునడిపించు
నుమో యని ఆయన వేచియుండుటలేదా? లోకమును మాత్రమే మ
నగొప్ప గమ్యస్థానముగా ఆలోచించువప్పుడును. అది సుఖమనుభవిం
చుటయందు యింద్రియములన్నియు ఆతురపడుచున్నప్పుడును మన ప్రే
మయంతయు లోకమునకే పూర్తిగ చెందియున్నప్పుడును, అట్టి ఆక
ర్షణలనుండి దేవుడే మనలను కాపాడును అంతట ఆయన మన ఆత్మ
లోనికి విముఖత్వమును పంపును, అప్పుడు తెలివొందిన ఆత్మ తనను
తాను యిట్లు అడిగికొనును, నేను యెచ్చటనుండి వచ్చుచుంటిని నే నె
చ్చటకు వెళ్ళనలెను నే నేమిచేయుచుంటిని. యీ అల్ప విషయములా
నే నెల్లప్పుడును తగులుకొని యుండవలయునా? అప్పుడు ప్రపంచము
యొక్క నిష్ప్రయోజనత్వమువలన వుండదు. మనహృదయములో చింతి
తమగును ఈశ్వరానుగ్రహమును పొందిననేతప్ప భూమి బంధమునుండి
మనల విడిపించుకొనజాలమని మన కనుభవమగును. మనము వివిధశా
స్త్రముల జదువవచ్చును, మహాత్ముల సహవాసములో మన దినములు
గడుపవచ్చును. యింకను అడ్డగింపబడిన నీటిప్రవాహమువలె మనమా
నసము తిరిగితిరిగి ప్రపంచము వయిపునకు మళ్ళును మనము మనబల

ము నాధారపరచుకొనినప్పుడు యీ దౌర్భాగ్యమంతటనుండియు మన మేవిధముగా రక్షించబడుదుమో ఆశయేమియులేదు. మరియొక విధమున యీశ్వరహస్తమును మనము దర్శించినప్పుడు ఆశయెంతయుకలుగును. దేవునినుండి మనమేయాశయులేనట్టిస్థితిని మన మూహింపగలమా? మనము బాగుపరచబడుటకు అనర్హులగుటచూచి దేవుడు మనలవిడుచునట్టివీలుగలదా అది యట్లుండిన మనము అసహాయులమును ఆశాభంగులమును అయియుండెడివారము. అట్లనే ఆయన మన బలమువివాదమాత్రమే ఆధారపరచుకొనుటకు మనల విడిచియుండెనా? మనకెట్టి పాపమును దుర్భాగ్యమును సంపాదించినను ఆయన మనల దిద్దకుండిన అప్పుడు మనఆత్మ రక్షింపబడుట కెట్టి ఆశయునులేక యివరకే క్షీణించిపోయెడిదేగాని మన మెంత అనర్హులమయినను మనదేవుడు తనదీనులయి మలినసహితులయిన తనబిడ్డలను నిరాకరించునట్టి దేవుడుకాడు ఇంకను ఆయనప్రేమ మనమీద అమృతధారలు కురియుచున్నది. సృష్టి అంతటిలోను ఆయనబిడ్డలలో ఆయనవలన విడువబడుటకు యెవరును లేరు. లోకమందలి బలమయిన తరంగయులలో ఆయన ఓడ నడుపువానివలెనున్నాడు, ఆయన యెప్పుడును మనతో సహవాసముగానున్నాడు అంతేకాదు ఆయన మనతో పనిచేయుచున్నాడు. ఆయన మన ఆత్మలకు మతోద్దేశ్యమును కలిగించుచున్నాడు. బలపరచబడి లోకముతో పోరాడుటకు వలసినంతబలమును ఆయన ప్రసాదించుచున్నాడు మనకు కొంచెమాశక్తియుండిన నూరురెట్లు ఆయన బలమును కలిగించుచున్నాడు. మనము సుఖమును విసర్జించి జ్ఞానమును ఆధారపరచుకొనిన యె

డల అత్యున్నత పర్వతములవంటియు అపార సముద్రములవంటియు ఆ
టంకములుకలిగినను లోకము మనకు విరోధముగానడచినను మనకింకభ
యములేదు. యేలనన దేవుడు మనకు సహాయుడయి యున్నాడు. మ
నంతటమనము దుర్బలులమయిననేమి; దేవుడు దుర్బలులకు బలమైయు
న్నాడు. ఆయనను విసర్జించి లోకము మనసమస్తమునని తలంచినప్పు
డు భయపడుటకు విశేషముకలదు. అప్పుడు అదే మన సుఖము అదే
మన నిరాశ, అప్పుడు మనము లోకములో మునిగిపోవుచున్నాము. అ
యితే లోకము మన హృదయమును తృప్తిపరుపజా[illegible]. మనప్రేమనం
తయు మనము లోకమున కర్పింతుము; ఆయన ప్రతిఫలముగా మనము
యేమియుపొందము. మనము లోకమును సౌఖ్యదాయకమని భావింతు
ము అయితే సంతోషము ఎండమావివలె మనలభ్రమపెట్టును. దాని
ని మనము అమృతమని తలచి సమీపింతుము. అయితే అది విషమువ
లె రుచించును. మన కష్టములతోడను మన దుఃఖములతోడను కష్టప
డుచున్నాము. మనము పాపములోను పశ్చాత్తాపములోను మునుగుచు
న్నాము. మనదేహము రోగముకలదగును మన మానసము దుర్బలము
గును. యింకను మన మెచ్చట నిలచి బాధింపబడకుందుమో మనమెరు
గము. మనమందరమును ఈశ్వరుని ఆశ్రయమును చొచ్చుదము. సృష్టి
కంతయు శక్తియయిన ఆయన బలముతో బలపర్చబడి నిర్భయులముగా
నుందుము. సంతోషమార్గమును విడువుము. జ్ఞాన మార్గము నవ
లంబింపుము. దేవుడు మనకు సహాయుడయి యుండును. లోకమంతయు
ఆయన బలములోనున్నది. మన ప్రాణము ఆయన ఆశ్రయములో ను
న్నది. ఆసూర్యుని తేజము మనఆత్మలో ప్రకాశించినయెడల తత్క్షణమేమ

ఏము బలపర్చబడి నిలువబడి యుండును. ఆసూర్యుని దర్శనమువలన మన అల్పత్వ మంతయు అదృశ్యమగును. సూర్యుడు లేనప్పుడు చంద్ర కాంతి యేమయినగలదా? ఈశ్వరుడు ఆవిర్భవించి పరికాశింప జేసినప్పుడు ఆహృదయములో నీచత్వమును దుర్మార్గతమును యేమయినను ఉండగలదా? అప్పుడు దాని సౌందర్యమును దాని గొప్పతనమును దాని బింకమును దాని ఆత్మగౌరవమును నిలుపుకొనగలదా: సూర్యుడ స్తమించి ఆకసము అంధకారముగా నుండునప్పుడు మిణుగురు పురుగులు తమ సౌందర్యములు కనుపర్చును. అట్లే హృదయము అంధకారముగా నుండి యీశ్వర తేజము ఆపబడినప్పుడు మన నేత్రములు మన పేరు ప్రతిష్ట గొప్పతనములకై తిరుగును అప్పుడు అంధకారము రాత్రియందు మనఅల్పకాంతి తననుచూపించుకొనును. అయితే దేవుడు మనహృదయమును స్వాధీనపరచుకొనినప్పుడుమనలమనముగ మనింపము. అప్పుడులోకమంతటను ఆయనప్రాజరోల్లువ్యాపింపబడునప్పుననియు, ఆయన ఆనంద కిరణములు యెల్లహృదయములను యెల్లుఅలంకరింపుననియు; సమస్తప్రదేశములలోను ఆయనప్రేమాజ్ఞానము లెల్లువ్యాపించుననియు. మనదేహామును మానసమును ఆశక్తికలవగును అప్పుడుమనలగూర్చి మనమాలోచించుకొనము; అయితే ఈశ్వరనుహిమను యెట్లుఅభివృద్ధి పరుపవచ్చునని మనప్రయత్నములన్నియు వుత్సహించును మనలమనము మరచి ఈశ్వరునిధ్యానించునప్పుడు అదియే మననిజమైనఘనత. ఈశ్వరునిమరచి మనలమనముగమనించునప్పుడు లోకముయొక్క అల్పత్వములో మనము మునిగిపోదుము

ఓ పరమాత్మా, మాకు సద్బుద్ధి నొసంగి సంతోషమార్గమునం డి మమ్ము బలిష్ఠులగించి జ్ఞానమార్గమున నడుపుము. లోకములన్నిటను నీ నామము మేము వ్యాపింపజేయ లోకమునకు మార్గమును చూపుము నాకు శక్తిని ప్రసాదింపుము. నీయందు మాకు నిరంతరము నిలుచునటుల పూర్ణహృదయమును మానసమును నీకర్పించుటకు మేము శక్తిమంతులమగులాగున యనుగ్రహింపుము.

24వ ధర్మోపదేశము.

“ప్రేయశ్చ శ్రేయశ్చ మనుష్యమేతః స్తౌ సంపరీత్య వివినక్తి ధీరః । తయోశ్శ్రేయందదానస్యసాధు భవతిహీయతే ఽర్థాద్యఉప్రేయోవృణీతే”

“సౌఖ్యమును జ్ఞానమును మానవుని యెదుట నుండును; శాంతచిత్తులు బాగుగావిచారించి వానిభేదమును గనుచుందురు. జ్ఞానముయొక్క-సలహాను అంగీకరించినవారు పరిశుద్ధులగుదురు; సౌఖ్యము నాశించువారు జీవితోద్దేశ్యమును లేనివారగుదురు”

ఈశ్వరునియెడల మనస్సునను గౌరవము భక్తి పురికొల్పుటయు, ఆపరమాత్మతో మన ఆత్మకు అనుల్లంఘ్యమును బలమయిన బంధమును యేర్పరచుటయు ఇదియంతయు జ్ఞానమయియున్నది; మరియొకవిధంబున ఐహిక సుఖంబులయందును విషయ సౌఖ్యంబులయందును అధిక ఆసక్తి కలిగియుండుటయు ఈశ్వరుని మతమును విడచి ప్రాపంచిక భ్రమలయందు చిక్కుకొనుటయు ఇదియంతయు సుఖమైయున్నది ఆనందప్ర

దమైనజ్ఞానమును మననసించియుండిన అదినానల దేవుని గుర్తుకుగొని పోవును; మరియొకవిధము విషయాసక్తిచే సౌఖ్యంబు ననుభవింతుమని లోకప్రవాహంబు వెంట వెళ్లుదుము.

"అన్య శ్రేయాస్స్వదుర్ధైవ పరిమ స్త్రైపు చేననార్థపుసుమం సేతి॥

జ్ఞానము సుఖము మానవహృదయము నాకర్షించుటకునవానిని వేరుమార్గములకు తీసికొనివెళ్లును. జ్ఞానము సుంగులకు తెలియచునవలె పదుసైన మతనియమములందు అరంభమున యాత్రికులనుగా చేయుటవలనను దను అస్పృతంబునకు తెసికొనివెళ్లును. మరియొకవిధంబున సుఖంబును యోదుట అనేకశోధనలనంచుటవలన ఈశ్వరమార్గంబునకు విరోధమైనమనల నడిపించిముందు మున్న వృదుకుచమును కుశోసిండిన ప్రాపంచికాఖాతములో తోసివేయును. నకవిధంబునయింద్రియంబులతృప్తియు, ఐహికసౌఖ్యంబుల యనుభవంబును, అధికారంబును, డాంబికంబు మొక్కయు అమితఅనుభవంబు మొక్కయు సంతుష్టియుకలుగును; మరియొకవిధంబున మతానుచరణంబును, ఆత్మశాంతియు, పరిశుద్ధతయు, ఈశ్వరునకు, స్వాతంత్రియంబునుకలవు; యీమార్గంబులలో దేనియందునీవు యాత్రికుడవుగా నుండకోరెదవు? యెప్పుడునుపడువని మతాధారంబును నీవుయిచ్ఛయించిన, నీఆత్మనుబలపరిచి వున్నతదశకుతెచ్చుటకు నీవుకోరిన, నీవాత్మశాంతిని పొందుటకాశించిననీఆత్మయందు పరిబుద్ధుడైనయీశ్వరుని కౌగలించుకొననలయునని నీవువాంఛించిన, అప్పుడు నీవుజ్ఞానమార్గమున ప్రవేశింపుము; అది వదలకొలదిగానుండిన హృదయబంధములనుండి నిన్ను

విడిపించి యౌవనదర్శనము నీకు శాశ్వతసుఖమును ప్రసాదించునో ఆ సుందరుడయిన ఆనందస్వరూపుని జూచియున్న హస్తములయొద్దకు నిన్ను తీసికొని వెళ్లును. జ్ఞానమార్గమును మనమనుసరించిన మతమనెడి అమూల్యరత్నంబును పొందగలము, ఈశ్వరుని సుఖాకారమును చూడగలము, ఆయనతోడ మీదకూర్చునిదాని వలన కలుగు పరిశుద్ధమైన బ్రహ్మానందము నొందగలము జ్ఞానమార్గము మానవపథమైయున్నది; జ్ఞానమార్గము ఈశ్వర పథమైయున్నది; జ్ఞానమార్గము శాశ్వతకాలము మనమార్గమైయున్నది. కావున దానినవలంబించి సౌఖ్యమార్గమును దూరముగా విడుతుముగాక. తరుణవయస్కులగు సోదరులారా జాగ్రతగానుండుడు. యౌవనప్రారంభమునుండియు మీపనుల జాగ్రతగా ముందరికి వేయుడు. యీ కాలములో మీజ్ఞాననేత్రము తీక్ష్ణముగా నుండును. మీ దేహమును మానసమును బలముతోడను వుత్సాహముతోడను కూడుకొని యుండును. పచ్చనిగడ్డితో కప్పబడినట్టియు అంధకారముతో నిండినట్టియు కూపములో ఈ కాలములో పడకుండుటకు చూడుడు జ్ఞానము యేమి హెచ్చరిక నిచ్చుచున్నదో వినుడు; జ్ఞానముతో నిండి యీశ్వరమతమునకు అది నన్ను తీసికొని వెళ్ళెదనని చెప్పుచున్నది.

సౌఖ్యమునకును జ్ఞానమునకును మన హృదయములో గొప్ప పోరాటము జరుగుచున్నది. యీ రెంటికిని మధ్య మనము నిలచియున్నాము వకవైపు సౌఖ్యము మన పాదమును బంధముతో ఆకర్షించి ఐహికసముద్రములో ముంచుటకు కోరుచున్నది. మరియొక వయిపున జ్ఞానము మాతృప్రేమతో కూడినదయి మన హస్తమును పట్టుకొని అమృత

ప్రదేశమునకు నడపించుటకు యిచ్ఛయించుచున్నది. హృదయములో విషమును మరిగొని సుఖము మధురస్వరముతో నిట్లనుచున్నది, "శతాయుషః పుత్రః పౌత్రాం వృణీష్వబహూన్ బహూన్ పహస్తిహిరణ్యమస్వాన్" "శతాయుష్మంతులయిన పుత్రులును పౌత్రులును అశ్వములును గజములును రథములును కాంచనమును నీవు కలిగియుండువుగాక" నీవునా మార్గమునరమ్ము. మధురమయిన సువాసనగల మందమారుతము నీ దేహమును చల్లపరచును. అందరు పాడుచూ నవ్వుచూ హాస్యముసలుపుచూ సంతోషవార్తలు నీమందిరములోనికి కొనివచ్చును. మంచిసువాసనలు మీహృదయమును సంతోషపరచును. లోకమందలి సుందరవనితలు నిన్ను కనిపెట్టుకొని యుందురు. జనులందరును నీకు విధేయులగుదురు విశేష ప్రదేశములకు నీవు రాజుగానుందువు నీకీర్తి అంతటను వ్యాపించును. నీవు నన్ను గ్రహించిన నీవు సమస్తమునకును ప్రభువు అగుదువు. శాంతమనస్కులను పరిశుద్ధునయిన తరుణవయస్కుడుయీ ప్రమాదకరమయిన పలుకుల నాకర్షించి సముద్రమువలె గంభీరుడయి నిస్సందేహముగా యిట్లు జవాబుచెప్పను.

"సర్వేంద్రియాణాం జరయంతి తేజః" నేను నీసలహాను అనుసరించిన నాయింద్రియములన్నియు త్వరలో నశించిపోవును. మరణము నా ప్రక్కన దాగియున్నది. దానికి పట్టు చిక్కినంతనే అది నాప్రాణమును హరించును కావున నీగుర్రమును నీబండిని నీపాటను నీఆటను నీవేవుంచుకొమ్ము. నీవు ఇవ్వగలిగినదే నీతోడను నేను తృప్తిపొంద జాలను" "నావిత్తేన దర్పణమోమనుష్యః" మానవుడు ధనముతో తృప్తి పొంద

వలసినవాడు కాడు. వాడు నీశోధనవలన సులభముగ చలింపబడెడివాడు కాడు. నేను నాహృదయమును క్షణభంగురమయిన క్షుద్రపదార్థములయందు నిలుపజాలను. లోకము భూతకాలమునందు యేసౌఖ్యమును యిచ్చియుండలేదని నాఅనుభవములోనే నెరుగుదును అయితే అది నన్ను దుఃఖముతోడను ఆశతోడను చంచలము చేసెను. భవిష్యత్ కాలమందును యీలోకము శాంతిని సుఖమును యివ్వదని నిశ్చయముగా నేనరుగుదును. కావున శోధనను కలిగించెడు సేవకులవలన మోసపోయి లోకముయొక్క బంధకరమగు ఐహికభాగ్యమును పరిత్యజించుటకు నేనిచ్ఛగింపను. దేవునియందు నాప్రేమనుంచిన నేను యితరమయిన సమస్తమును ప్రేమింపగలనా? జీసుచేత నాహృదయమందలి ప్రేమయంతయు పూర్ణముగా నుపయోగింపబడి యేకాలమునందును క్షీణత్వమునొందదో అట్టి సుందరమయిన అమూల్యపదార్థము నీయొద్దనుండినదాని నాకిచ్చి నాఆశను శాంతిపొందింపుమనగా; అప్పుడు నాజీవితకాలమంతయు నేను నీకు దాసునిగానుండెదను. యింకుమీద సౌఖ్యము మౌనమువహించి వెడలిపోయెను. అంతట అపరిశుద్ధుడగు తరుణవయస్కుడు వంటరిగా విడువబడి అంధకారముతోడను, నిరాశతోడను ఆవరింపబడి నిరాశుడయ్యెను ఐహిక సుఖమునందలి సాధనలు కాని విడచిపోయెను. ఆయన వానిహృదయ వాంఛలు తృప్తిపొందలేదు. ఐహికాముష్మిక సౌఖ్యములకు దూరుడయి దుఃఖసముద్రములో మునిగి పోయెను. లోకము వానికి శ్మశానవాటికయయి కనపడెను. అట్టిజీవితకాలమెంత భయంకరమయినది. ఐహికసౌఖ్యములు వాని అకర్షణ నంత

యు పోగొట్టుకొనెను. అయితే మనము బ్రహ్మానందము అనుభవించు కాలము. ఈశ్వరునికొరకు బలమయిన యిచ్ఛ వుదయించినది. ఆయన ఆ హృదయపూర్ణమయిన యిచ్ఛను యెట్లుతృప్తిపరచవలయునో తెలియలేదు యిట్టికాలమందు దాహముతో బాధలేదు. లేడివలె మన హృదయమందు మనము చంచలమగుదుము. మనదేహమంతయు ప్రాపయ కాగ్నిలోనుండు చుండును. యీదుఃఖాగ్నినుండి మనల రక్షించుకొనుటకు ఆసక్తిగల హృదయముతో మనము విచారింతుము. అయితే యెవనినుండియు ఓదార్పునట్టియు వుత్సాహము గల్గించునట్టియు ప్రత్యుత్తరము మనము పొందము. అట్టి సందిగ్ధస్థితిలో పరిశుద్ధుడయిన తరుణవయస్కుడు విచారపడుచు దుఃఖించుచు నిరాధారుడయి ప్రాణమునకు సహాయుని వెదకుచుండగా శ్వేతవస్త్రధారియయి కరుణాసహితుడయిన జ్ఞానము వానియెదుట కనుపడి ఓదార్పుమాటలనుబలికెను

నీవు దుఃఖముతో లోతుగామునుగుచున్నావు నీవు దుఃఖముతో బాధపడుచున్నావు నీవు చంచలుడవయి అడవిలో దిరుగుచున్నావు. ప్రేమాస్వరూపుడయి నెవని అమృతమయిన ప్రేమవలన ప్రపంచమంతయు కాపాడబడుచున్నదో నీదుఃఖముయొక్క కన్నీటిని ప్రేమాబింధువులుగ నెనరుమార్పగలరో వాని సుఖాకారమును చూడుము ఆయన ప్రేమయందు మగ్నమగుటవలన నిన్ను నీవు శాంతిపరుచుకొనుము. ఆయనను ప్రేమించుటవలన ప్రేమయంతయు తృప్తినొందుచున్నది అది యెప్పటికిని చెడదు. ఆయనతో యొక్కసారి యేర్పరుచుకొనిన బంధము యెన్నటికిని అంతరింపదు, మాయనిద్రనుండి లేచిమేలుకొనుము. నాస

హాయము నంగీకరింపుము. ప్రేమతో నిండినట్టియు అంతేకాదు ప్రేమా స్వరూపుడయినట్టియు ఆయన అమృతహృదయముతో నిన్ను సంబంధింప చేసెను జ్ఞానముయొక్క జీవవంతములయిన ప్రియవాక్యములతో ఆ తరుణవయస్కుని మానసము కరగిపోయెను. ఆతురతపడుచున్న హృదయముతో వాడు దాని నిట్లడిగెను. నీవెవరు. నీవెచ్చటనుండి వచ్చుచుంటివి. భరింపశక్యముగాని యీ ఆశను శాంతిపరచుటకు నేనేమి చేయవలెను. నేనెచ్చటకు వెళ్ళవలెను? మొదటి ప్రేమాబంధమువలన నా కృశించుచున్న హృదయము అభివృద్ధి పరచబడును హృదయమందు సర్వదా వుండునట్టి ఆ ఘనుని నీ అల్పఆత్మను ఆశ్రయించియున్న ఆ అనంతుడయిన శాశ్వతపురుషుని చూచుమని జ్ఞానము దయగల స్వరముతో జవాబు చెప్పెను. ఆశగలిగిన హృదయముతోడను దీనమయిన మానసముతోడను ఆయనను చూచుటకు ప్రార్థింపుము ఆయన నిశ్చయముగా తన ఆనందతేజమును ప్రకాశింపజేసి నీయెదుటనుండెడి స్పష్టమయిన మతాచరణమును నీవు కనుగొనుటకు సహాయపడును. మనుష్యులు పూర్వకాలపు మహాత్ములు మంగలికత్తి అంచువలె పదునయిన మతాచరణము దాట నశక్యమని తెల్పియున్నారు, దేవుని ఆశ్రయమును నీయంతట నీవు చేరుము ఆ దాటనశక్యమయిన మార్గము సుగమమగును మతాచరణము ననుసరించుటకు నీవు కష్టసుఖములయందు ఆశలేనివాడవు అయివుండవలెను. మతము సుఖమునందును కష్టమునందును వృద్ధినొందవచ్చును మతము వృద్ధియందును క్షీణతయందును పెరుగవచ్చును. మతము కష్టములోనున్న వానిని కాపాడును; వృద్ధియందున్న సత్పురుషుని కాపాడుననియు మతమే. ఈ లోకము మన నియమితస్థానము కాదు; యిది సాధనయొక్కయు శోధన.

యొక్కయు ప్రదేశము. మతము కొరకు నష్టము బాధనొంది
అపాయములను కష్టములను పొంది స్వసుఖమును గమనిం
పకుండుట నైజమే; అంతేకాదు కొన్ని సందిగ్ధములలో కొ
న్నివేళల దేవుడట్లు యిచ్ఛయించెనేని మనము ప్రాణముసహా నిస్సంశయ
ముగా అర్పింపవలెను. సౌఖ్యభ్రమచే మతము ననుసరించుట అక్రమ
మును దవుర్భ్యమును అయియున్నది. నేను మీకు సుఖమును వాగ్దాన
ము చేయను. నేను మిమ్ములను సంతోషమువంటి భ్రమలచే బంధింప
ను. మతము సుఖమునందును వృద్ధినొందునను నిజము; అయితే సుఖ
ము ఎప్పటికిని మతమునకు ఫలము కాజాలదు. క్షణికమైన ఐహిక సు
ఖము ఈశ్వరేచ్ఛచే అవలంబించెడు మతమునకు ఫలముకాగలదా?
ఐహికధనముచే గొంతెగినదియు దేహము శ్రమించినదియు మోహ
ముచేనహితము పొందతగినదియు నైన అసుఖము మతమునకు ఫలము
కాగలదా? మతమునకు మతమే ప్రతిఫలము; ఆత్మశాంతియే మతము
నకు ప్రతిఫలము; ఈశ్వరుడే మతమునకు ప్రతిఫలము. కావున నీహృ
దయప్రేమను ప్రకాశింపజేయుము; నీ అల్పత్వమును విడచి నీహృదయ
ప్రభువును చూడుము. ఆయన ఆలోచనతో నిండియుండుము. నీకొరకు
దేనిని యుంచుకొనవద్దు; అయితే సమస్తమును ఆయన కర్పణచేయు
ము. ఆయనను చూచుటవలన నీవు ధన్యుడవగుదువు. ఆనందప్రదమైన
జ్ఞానముయొక్క యీ గంభీరమగు హితవాక్యము లాకర్ణించి తరుణవ
యస్కుడు సమస్తమునకును ముఖ్యాధారుడయిన యీశ్వరుని ఆశ్రయ
మును జొచ్చెను; వాడు తన హృదయమందు ఈశ్వరుని దర్శించుటవల

న ధన్యతనొందెను. లోకము దానికి నూతనమైనట్టియు అత్యానందకరమైనట్టియు ఆకారమును దాల్చెను; పూర్వము వ్యర్థముగా నున్నది పూర్ణమయ్యెను, అమృత స్వరూపుడయిన పరమేశ్వరునియందు తన ప్రాణమునుంచి మృత్యుహస్తములనుండి విడివడి వాడు శాశ్వతత్వమును పొందెను: జ్ఞానమునకు పథికులయి యింక నెవరయినను తమప్రాణంబుల యీశ్వరునియందు నిలిపి ప్రవర్తించినట్లయిన శాశ్వతత్వమును పొందుదురు.

25 వ ధర్మోపదేశము.

“అమృత స్యపరం సేతుం దగ్ధేంధనమివానలం”

“శాశ్వతత్వము నొందుటకు ఆయన వుత్కృష్టమయిన సేతువు; ఆయన మండెడు కట్టెనుండి వెలిగెడు అగ్నివంటివాడు”

శాశ్వతత్వమును పొందుటకు ఆయన వుత్కృష్టమయిన సేతువు; అయితే ఆయనను శాశ్వతత్వమునకు సేతువు అని పిలుచుటవలనమాత్రము ఈశ్వరతత్వమును పూర్ణముగ వివరింపజాలము. ఆయన శాశ్వతత్వమునకు స్థానము. ఆయన శాశ్వతత్వమే. యీ భక్తుల సమాగమమునుండి పరిశుద్ధమైన ఈశ్వర స్తోత్రములు పైకి పంపబడుచున్నట్లు యీ ప్రార్థనామందిరమునందంతటను అమృతధారలను కురిపించుచున్నాడు దినమంతయు పండ్రెండుగంటల కాలమును యిహలోకసుఖమనెడి విషమును గ్రోలుచున్నాము; దీనికి అవుషధముగ మన హృదయములోనికి

తుదకు ఆ శాశ్వతత్వ వుదకబిందువు నొక్కదానినయినను ప్రవేశింప చే తుముగాక. ఆయన యిచ్చట నిరంతరము శాశ్వతోదకముల వర్షించుచున్నాడు; మానహృదయ ప్రదేశమును విశాలము చేసి మనచేతనైనంతదానిని సంగ్రహింపవలయును గాక. భౌతిక వస్తువులవలె మనమిచ్చట పడముయగానుండిన కొలదికాలమయినను శాశ్వతోదకముల మన హృదయములోనికి గ్రహింపజాలకున్న స్తోత్రములవాక్యమునను పరిశుద్ధపురుషుల సహవాసములోను ఈశ్వరుని యిట్టిదివ్య ఆవిర్భావమునందునుండియు, మనమట్టును ప్రేమోదకముల నింతగా వర్షింపుచున్న ఆయనకు నొక్క ప్రేమబిందువునైనను తిరిగి చూపజాలకున్న శాశ్వతత్వమునకు అసుందరుడయినట్టియు అధముడయినట్టియు, అనింద్యుడయినట్టియు, నిష్కృష్టుడయినట్టియు. పరిశుద్ధుడయినట్టియు పరమేశ్వరుని పొందుటకు మానసిక చేయుచున్నాము? మనల నాయన ప్రేమతో కౌగలించుకొనవలయునని యున్నయెడల మనము తిరిగి ఆయనను ప్రేమతో కౌగలించుకొనవలయును ననుటకింకేమి మనకేమి అక్షేపణము కలదు; యీకార్యమునకే మనము పుట్టియున్నాము; కావున మన ప్రాణజీవమును వయస్సును ప్రేమాపూర్ణమైన హృదయముతో ఆయనహస్తములో నర్పించుటవలన మనజీవితముయొక్క పరమార్థమును సాధింతుముగాక యెవని కౌగలించుకొనుటకు సర్వదా మనమానసమింత ఆతురపడుచుండునో, ఒక క్షణమయినను యెవనిదర్శనము లేకపోవుటవలన మనదేహము కృశించి మన ఆత్మ భగ్నమొందునో ఆ పరమపురుషుడు ప్రేమాపూర్ణములయిన నేత్రములతో మనవంక చూచుచున్నాడనుట యెంత యదృష్టమో యొక్కసారి ఆలోచించుము. ఆయన మనవైపు చూచు

టమాత్రమే కాదు అయితే ఆయన సర్వదా మనల కౌగలించుకొనుచు సహావున్నాడు. మన ప్రేమ ఆయునవయిపు లేచినప్పుడు ఆయన ప్రేమా కౌగలిని మనమనుభవింతుము; యీమృత్యుప్రదేశమును విడచి దేవతావాసమునకు అంతకంతకు దూరముగా మనమునడచి వెళ్ళునప్పుడును దేవతల యొక్క లోకమునుండి మరియొక లోకమునకు వెళ్ళునప్పుడును ఆయనప్రేమ అంతకంత కెక్కువ ప్రత్యక్షమగును. ఆయన మనల తన కౌగలియందు అంతకంత కధికముగ బిగించును. మనముకూడ ఆయనను మన కౌగలియందంతకంతకు అధికముగా బంధింతుము. యీజీవనంతము యున ఆశను పోగొట్టుకొనిన జీవితము మనకింక వ్యర్థమయినదగును. ఓహోయూరూడు; ఆయన ప్రకాశమానమయిన ఆకారము యెట్లావిర్భవించుచున్నదో చూడుము. ఆయన జ్ఞానతేజస్సు అంతటను వ్యాపించుచున్నది. ఆయన తేజము బాహ్యాంతరములయందు కలదు. స్వయంభువయిన ఆ తేజము యెదుట మెరుపుతీగెయొక్క ప్రకాశము సహితము కనుపడదు సూర్యుని తేజము మరుగియుండును. ఆగంభీరమయిన తేజమునకు అంతము లేదు; ఆ గంభీరమయిన తేజమునకు హద్దు లేదు; అది నీడలేని వెలుగు; దానియుండి ఒక రేణువును పొంది సృష్టియంతయు ప్రకాశమానమయ్యెను. ఆయన "తత్రైంధనమివానలం" అయి వున్నాడు మండుచున్న కట్టెయుండివచ్చెడి అగ్నివలె ఆయన వెలుగుచున్నాడు. కట్టెయందు ప్రవేశించెడి అగ్నిలోపలను వెలుపలనువుండి జ్వాలలుబయలు దేరులాగున పరమాత్మయొక్క అగ్ని సృష్టియొక్క బాహ్యాంతరములయందు ప్రతిభాగమునందును ప్రతి రేణువునందును వెలుగుచున్నది; యీభూప్రదేశమునుండి అనంతమయిన ఆకసమున అపలేచి దేవతా ప్రదేశములనుమించి అనంత సృష్టినంతటనుండి ఆవిర్భవించుచున్నది. ఆయన తేజముగల ఆత్మను అంతటనుచూడుము. నీవాయనను కనుగొనుటకు

నిరాశజెందితివేని, నీకెచ్చటనయినను యేమి ఆశవున్నది. " యీ స్తలములో పరిశుద్ధపురుషుల మధ్యమున సూర్య తేజమువలె ప్రకాశించుచున్న ఆయన ఆవిర్భావమును నీలో కనుగొనకుండిన జీవితముతో నేమి ప్రయోజనము? జీవితము నింద్యము. భాగ్యము నింద్యము, గౌరవము, కీర్తి, అధికారము నింద్యము. ఓపరిశుద్ధులగు తిరుణానయుక్కలారా! ఆతురతగలహృదయములతో మీరెందరును ఆయననొక్కసారి కనుగొనుటకిచ్ఛయించెదరా? మీహృదయములు రాళ్ళంత కఠినముగా నుండినను యీశ్వరానుగ్రహమువలన పుష్పములయంత మృదువులయిన వగును; యిచ్చట నిన్నేదుష్టతలంపును కలవరపరచకుండును గాక. జ్ఞానమార్గమును నవలంబింపుము. దేవుడే రక్షకుడుగాను ఆ మార్గమును ననుసరింపుము. ఆయన ఆశ్రయమును జేకొనుము. ఓపరమాత్మా నీవు సహాయుడవు మాధనమవు; నీవు మాప్రియస్నేహితుడవు, నీవు మాతండ్రివి తల్లివి నీవు మా ఆత్మకు దారిచూపువాడవు నీవు మారక్షకుడవు నీవు మాఆశ్రయము నీవు మాప్రేమను నీవయిపు వ్యాపించునట్లుచేయుమా! మాయుద్దేశముల నన్నిటిని నీ ఆనందస్వరూపమును ననుసరించునట్లుచేయుమా నాశక్తులన్నిటిని నీవలన పొందితిమి దానిని నీసేవకయి వినియోగింతుముగాక మా కార్యము లేమార్గమును ననుసరించునో ఆపథమున నీదృష్టిని సర్వదా మేము కనుగొందుముగాక! ఓపరమాత్మా నీసన్మార్గమునకు మమ్ము త్రిప్పుమా; మాజ్ఞాననేత్రము మొకటి నీవు ఆవిర్భవింతువుగాక నిన్ను నేము ప్రార్థించుటకింకేమిగలదు?

"ఏకం యేవా ద్వితీయం బ్రహ్మ"

ఓం, రెండుగాక ఒక్కటయినది బ్రహ్మము.

సమాప్తము.